

క్షణ మాత్రంలో...
ఐటెక్స్
కాజల్ సుప్రీం
మీ కళ్ళ అందాన్ని ఇనుమడించే కాజల్ సుప్రీం. ఆధునిక వనితల కళ్ళను చక్కగా అలంకరించ డానికి, ఆరోగ్య సూత్రాలనను సరించి తయారుచేయబడిన కాజల్ సుప్రీం మీ చేతిలో సులభంగా ఇమిడేది.
అరవింద్ లాబొరేటరీస్ కళ్ళను సంరక్షించే శ్రేష్ఠ వస్తువుల తయారీలో దాదాపు 50 సంవత్సరా లకు పైగా అనుభవం వున్నవారు.
KAJAL SUPREME
గరిష్ఠ వెల (MRP)
రూ. 6.00
(స్థానిక పన్నులు అదనం)
అరవింద్ లాబొరేటరీస్ మద్రాసు 600 033.
Saraswata Niketanam
Acc. No.
Vetapalem
Imageads 2788 · Tel

# ఆంధ్ర సచిత్ర వారపత్రిక

విడి ప్రతి వెల రు. 4-00

సంపుటము 82 | స్థాపితం 1908 బొంబాయి : 1914 మద్రాసు | సంచిక 4

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

(1938-1972 సంపాదకులు : శివలెంక శంభుప్రసాద్)

ఆంధ్రపత్రిక ప్రెస్, గాంధీనగరం, విజయవాడ-3, ఫోన్లు : 75667, 61247, 61248


## వీక్లీ పోస్ట్

### సీరియల్సు

ఆంధ్రపత్రికలోని కథలూ, సీరియల్స్ చాలా బాగుంటున్నాయి

– రొక్కం కృష్ణారావు, ఖరగ్‌పూర్

### వినూత్నం

"ఆంధ్రసచిత్ర వారపత్రిక'ను వినూత్నత, విలక్షణత ఊపిరిగా తెలుగు వారపత్రికా రంగంలో విజయకేతన మెగరేసేలా రూపు దిద్దడంలో సంపాదకుల ప్రతిభ, కృషి సర్వదా ప్రశంసనీయం 'ఫొటో బిట్స్" ఉపయోగకర సమాచారా న్నందిస్తుంటే "సినీ బిట్స్" కాలక్షేపకరంగా యుంటున్నాయి "పాప బొజ్జలో బుల్లెట్' ఫొటో బిట్ చదివి ఎంతో ఆశ్చర్య చకితుడనయ్యాను. ఏదేమైనా తల్లీ బిడ్డా క్షేమంగా యున్నందులకు సంతోషపడ్డాను. లాంగ్‌లివ్ 'పాప'!

– జి అశోక్ వెంకటి, మెట్‌పల్లి

### ఆకర్షణ

25-8-89 సంచిక ఎంతో ఆకర్షణీయంగా ఉంది అభిమాన రచయిత విశ్వప్రసాద్‌గారి 'పంచశూలమ్' ఎంతో ఆసక్తిదాయకంగా సాగుతోంది. మీ ఎడిటోరియల్ చాలా వివరంగా అర్థమయ్యేలా ఉంది

– ధన్యవాదాలు అందుకోండి

టి యస్వీ పిళ్ళె (సికిందరాబాద్)

### భలే పెళ్ళి

సమాజంలో రావల్సిన మార్పు గురించి ప్రస్తుత పత్రికారంగంలో మీరు తీసుకుంటున్న నిర్ణయాలు...ఐమీన్ కథల ఎంపిక లోను మిగతా అన్ని విషయాలలోనూ పత్రికదే పైచేయి కావడం మాకెంతో ఆనందంగా వుంది. ప్రతివారం పత్రిక రావడమే తరువాయి...ఆద్యంతమూ చదవకపోతే మాకు వేరే పనిపై ధ్యాస కలిగితే ఒట్టు...! 'భలే పెళ్ళి' రమ్యంగా సాగింది.

మా (మీ) అభిమాన పత్రిక సాహితీ నందనోద్యాన వనంలో నిత్య నూతన పద్మంలా వికసించి 'వీరాజీ'ల్లాలని ఆశిస్తూ...

- మాధవ్ మరియు లావణ్య
హైదరాబాద్.

(72 వ పేజీ చూడండి)

# పదండి లోపలికి !




## ఈ వారం ప్రత్యేకం:-



## కథలు :-



## సీరియల్ నవలలు :-



## వ్యాసాలు, శీర్షికలు :-

64135

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

# ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఎడిటోరియల్ అడ్వయిజర్ : శివలెంక రాధాకృష్ణ   ఎడిటర్ : వీరాజీ   ముద్రాపకుడు, ప్రచురణకర్త: శివలెంక నాగేశ్వరరావు

విజయవాడ 15-9-1989   శక సం. 1911 భాద్రపద మాసం 24వ తేదీ

## ప్రజలే "పావులు"గా ఆడుతున్న ప్రమాదకరమైన ఆట!

"టగ్ ఆఫ్ వార్" ఆట ఆడుకున్నాయి దేశంలో వున్న రాజకీయ పార్టీలు! నువ్వా? నేనా! అంటూ అటూ యిటూ దమననీతిని, బల ప్రయోగాన్ని చేస్తూ- తమ తమ ప్రాబల్యం ప్రభుత్వం ఉన్న చోట యీ పార్టీలు 'ఆడు'కున్న ఆటలో యిరు బలాల మధ్య నలిగిపోయిందీ, సాగిపోయిందీ సామాన్య ప్రజానీకం- దేశ ఆర్థిక వ్యవస్థ! 'బంద్' సంస్కృతి భారత దేశానికి కొత్తకాదు కాని యిప్పుడది వింత ధోరణులకు ప్రతీక అయింది- రాజకీయ కక్షలకు కావేషాలకు పరోక్ష యుద్ధమార్గమైంది! దేశం మొత్తం మీద ఆగస్టు 30న కాంగ్రెస్ (ఐ) పార్టీ వ్యతిరేక ప్రతిపక్షాలు జరిపించిన 'బంద్'లో వెంటనే అందిన వార్తలనుబట్టి పన్నెండుమంది ప్రాణాలు కోల్పోయారు. ఒకలక్షమంది అరెస్టయ్యారు. కొన్ని కోట్ల రూపాయల ప్రజాధనం అనవసరంగా ఖర్చు అయింది చాలక ఆ ఒక్క పనిదినంనాడు ఏర్పడిన ప్రతిష్టంభన ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థకు ఒక 'సుత్తి దెబ్బ' తగిలింది. దాని 'బొప్పి' 'నొప్పి' సమాజం మీద పడుతుందే తప్ప- ఉత్త పడరుబోతులు- పరస్పర నిందాలోలురు; బంద్‌లను, కేళీ వినోదంగా నిర్వహించిన లేదా 'బంద్' వైఫల్యాన్ని ప్రతిష్ఠగా తీసుకుని దాన్నొక ప్రహసనాత్మక రీతిలో అడ్డగించిన- కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వ సారథులకు- యే మాత్రం నొప్పి లేదు! వరదలు, గాలి వానలు, అగ్ని ప్రమాదాలు భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలలాగే- రాజకీయ కుటిల నీతి సృష్టించే యీ 'జాడ్యం' కూడా యిప్పుడు ప్రజల ప్రాణ మానధనాలను హరించుతున్నదన్న మాట!- ఆగస్టు 30న జరిగిన 'భారత్ బంద్'- అస్సాం, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలలో సంపూర్ణంగా జయప్రదం (ఛీ! యీ మాటకిది సరియైన ప్రయోగం కాదు) అయింది- అలాగే కాంగ్రెస్ పాలనలో వున్న రాష్ట్రాలలో పాక్షికంగా జరిగింది అన్న వార్తలే చాలు- ఈ 'బంద్'లో అధికార శక్తియుక్తులన్నీ ప్రయోగింపబడ్డాయన్న నగ్న సత్యాన్ని యీ వార్తలు ఎలుగెత్తి చాటుతున్నాయి!- బొంబాయిలోను ఢిల్లీలోను కేంద్ర కార్యాలయాలు 29నాటి రాత్రి విడిది గృహాలుగా, వినోదమందిరాలుగా, ఖానా పీనా గానా బజానాలుగా మారిపోయాయని- వీడియో సినిమాలు చూస్తూ చతుర్ముఖ పారాయణాలు చేస్తూ రాత్రి జాగారం చేస్తూ మర్నాడు ఉద్యోగ విధులకు హాజరైనట్లు- సంతకాలు చేసి- కేంద్ర సిబ్బంది పలుచోట్ల కాలక్షేపం చేశారని వార్తలు అందినప్పుడు- 'బంద్' ఫలితంగా తమ జీవనోపాధిని- అత్యవసర పనులను- పోగొట్టుకున్న ప్రయివేటు సంస్థలు, విద్యా సంస్థలు, 'రిక్షా'డించి డొక్క పోసుకునే, బడుగు వర్గాలు యెంతగా ప్రభుత్వోద్యోగి వర్గాలను తిట్టుకుని వుంటాయో ఆలోచించండి!

ఈ 'బంద్' ఆటను మించిన మరొక హింసాత్మక చెలగాటం ఆంధ్రప్రదేశ్‌లో అదే సమయంలో నక్సలైట్‌లకు ప్రభుత్వ వర్గాలకు మధ్య కొనసాగుతూ వుండటంతో- నిర్వేదం కలుగుతున్నది!

కోర్కెల సాధనకు కార్మికులు సమ్మెలు ధర్నాలు చేస్తారు. సిద్ధాంత ప్రచార ప్రాచుర్యాలకు సదరు వ్యవస్థలు కొన్ని వింత విపరీత చర్యలకు పూనుకోవచ్చును. లక్ష్య సిద్ధి కోసం నక్సలైట్‌ల వంటివారు-యింకా మావో కాలం నాటి తుపాకీ "గొట్టంలో నుంచి విప్లవం" అన్న సిద్ధాతం మీద ఆధారపడి కొన్ని ఆగడాలు హింసాత్మక చర్యలు వర్గ పోరాటంలో భాగంగా చేస్తున్నారు, అనుకున్నా వీటికి కూడా ఒక హద్దు- ఒక పరిమితి వున్నది. ప్రభుత్వానికి నక్సలైట్‌లకు మధ్య జరిగే పోరాటంలో-యిటీవల జరిగిన "పిల్లికి చెలగాటం ఎలకకి ప్రాణ సంకటం" బాపతు దుర్ఘటనలు జరగటం ఎవరి ప్రతిష్ఠను పెంచకపోగా-"ప్రజల"లో వెగటును భయాన్ని కలిగిస్తున్నాయి! నక్సలైట్‌లు "ఒక సిద్ధాంతం కోసం పోరాడుతున్నారంటూ"- కొన్ని రోజులూ వారితో చర్చలు చేస్తామంటూ మరి కొన్ని రోజులూ కాలక్షేపం చేసి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వారికి "ఆస్తి పాస్తులు" యిస్తామంటూ "ప్రలోభాలు" పెట్టి లొంగదీద్దామనుకోడంతో- కొందరు "నక్సల్ బరీవాదులు" లొంగిపోయారేమోగాని- "నక్సలిజం"మీద యీ "ప్రలోభాల" ప్రభావం అంతగా లేదనే "మల్లారరావు" హత్య మొదలుగా-స్థూపాల నిర్మాణానంతర పోలీసు కానిస్టేబుళ్ల అపహరణ కాండ వరకూ జరిగిన "దుష్టకాండ" సాక్ష్యం పలుకుతున్నది. "కానిస్టేబుళ్ళ" విషయంలో ప్రభుత్వం "బంద్" ఏర్పాట్లలో మునిగిపోయిన కారణంగానేమో, కొంత ఉదాసీనంగా వున్నదన్న భావన పోలీసు బలగాలలో కలిగింది! వీరి విడుదలను "కోరుతూ" పౌర హక్కుల సంఘ కార్యకర్త శ్రీ బాలగోపాల్‌ను 'ప్రజా బంధువు'లెవరో అపహరించి-కానిస్టేబుల్స్ విడుదలకి "'ప్రతి ప్రభువు"గా పెట్టుకోడంతో యీ "కిడ్నాప్‌ల పర్వం" అవాంఛనీయమైన మలుపు తిరిగిందనే చెప్పాలి. ఐతే ఆగస్టు 30 నాడు కానిస్టేబుల్స్ వారి కుటుంబాలను చేరుకున్న ఆనందదాయకమైన వార్తతోపాటు-"ప్రజా బంధువులు" అనే కొత్త "పులిమీద పుట్ర" లెవరో శ్రీ బాలగోపాల్‌ను కూడా వదిలివేశారన్న వార్త కూడా బుద్ధిజీవులనందరినీ సంతోష పెట్టింది.!


ఈ మాదిరి సంఘటనలు- మనదేశం లాంటి అతి ప్రాచీన-సంస్కృతి-అతి ఆధునిక ప్రజాస్వామ్య సంప్రదాయం వున్న దేశంలో పునరావృతం కాకూడదు- ప్రజలనే "పావులుగా" పెట్టుకొని యీ 'చదరంగం' ఆట ఆడేవారందరికీ వారెంతటి 'శక్తి" యుక్తి పరులయినా, ప్రజల బలం, సంపూర్ణ ప్రజల శక్తి ముందు మాత్రం వెల్లువలో దుంగలై పోగలరని గ్రహించమని కోరుతున్నాము. ఈ హింసా సంస్కృతికి ఇబ్బంది బంద్‌లకు కిడ్నాప్‌లకి హత్యలకి ప్రతి హత్యలకి అంతం కాగల ఒక మహోత్తమ మానవతా వాదానికి వూతం యివ్వమని కాంగ్రెస్, కాంగ్రెసేతర, నక్సలైట్ "ప్రజా బంధు" వర్గాలవారందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము. ఎందుకంటే -హెచ్చరిక చేసే అవకాశాన్ని త్వరలోనే "హోటర్‌లు" తీసుకుంటున్నారు కనుక వారికే ఆ విధిని వదిలిపెడ్తున్నాము!

31-8-89

# సౌరమండలం అంచులదాకా!

మనిషి "కన్ను" గ్రహాంతరసీమలమీద పురాణకాలం నుంచి వున్నది  కాని యీ శతాబ్దంలోనే మన అంతరిక్షయాన రంగంలో అనూహ్యమైన ప్రగతిని మనిషి సాధించాడు. చంద్రమండలంమీద పాదముద్రలు వేసిన మనిషికి అంతటితో ఆగాలనిలేదు - "వాతావరణం" ఎక్కడెక్కడ వున్నదా? అన్న తీరని ఆరని పిపాసతో అగ్రదేశాలు రెండూ, అంగారక గ్రహంమీద చాలాకాలంగా "కన్ను" వేశాయి! అమెరికా 12 సంవత్సరాలక్రితం సౌరమండలంలోని యితర గ్రహాలమీద "గూఢచారి" పనిచేయటంకోసం ప్రయోగించిన వోయెజర్ - 2 వ్యోమనౌక - రోదసీలో తన ఒంటరి తుంటరి ప్రయోగాన్ని నిరాఘాటంగా కొనసాగించి సూర్యునిచుట్టూ మన భూమిలాగే భూమికన్నా దూరంగా వున్న కక్ష్యలలో తిరుగుతూవున్న భూదేవి "అప్పలను" చెల్లెళ్లనూ వోయెజర్ - 2 పల్కరించుకొంటూ, ఆగస్టు 24న తన చివరి మజిలీ అయిన "నెప్ట్యూన్" గ్రహాన్ని చేరుకొని - దానికి దాని ఉపగ్రహాలకు ఫొటోలు తీసి - భూమ్మీదకి పంపించేసిఅనంత విశ్వమార్గంలోకి మహాప్రస్థానం చేసింది! "వోయెజర్" అంతరిక్షంలో వేగులవాడి పని చేసింది దాన్నింత విజయవంతంగా తయారుచేసి పంపిన అమెరికన్ రోదసీ శాస్త్రజ్ఞులందర్నీ ప్రపంచమానులంతా అభినందిస్తున్నారు ! - "లేదురా మన వంటి భూమి యింకెందు" అంటూ కవులు గానంచేసినా, శాస్త్రవేత్తమాత్రం సమీప రోదసిలో - (కనీసం కొన్ని వందల కాంతి సంవత్సరాల దూరంలో) 500 దాకా మన గ్రహం లాంటి వాసయోగ్యమైన గ్రహాలున్నాయని శాస్త్రవేత్తలు "ఆశాగానాలు" చేస్తున్నారు - అయితే మన "నవగ్రహ కూటమిలో వున్న (చంద్రుడు యిందులో లెక్కకు రాడు - చంద్రుడు, భూమికి ఉప గ్రహం) శనిగారు మొదలు ప్లానెట్ ఎక్స్‌దాకా మనవాళ్లు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. సూర్యుడికి దూరంగా వెళ్లిన కొద్దీ చల్లని గ్రహాలుంటాయి. అంగారకుని గురించి తెలిసినంత యిప్పుడు 'జూపిటర్, శాటర్న్ నెప్ట్యూన్‌ల గురించి కూడా వోయెజర్ - తీసి పంపిన రేడియో ఫొటోల ద్వారా మనం తెల్సుకోవచ్చును. ఆగస్టు 24 రోదసీ శకంలో ఒక ముఖ్యమైన మరపురాని రోజు.'

దూర గగన తలంలో వోయేజర్



నీలిగ్రహం నెప్ట్యూన్, నీలి రంగుల నీడల వెనుక ఏముందోచూడటానికి 1977లో బయలుదేరింది. వోయెజర్ - 2. త్రోవలో ఒక చిన్న ఉల్క ఢీకొన్నా సర్వనాశనమైపోయే యీ అంతరిక్ష శకటం - భూమితో నిరంతర సంబంధం పెట్టుకుంటూ 12 సంవత్సరాలు విశ్వాంతరాళ యాత్రను కొనసాగించింది. నెప్ట్యూన్ మన భూమి కన్నా కనీసం 17 రెట్లు బరువు. దీని వ్యాసం మాత్రం 53 వేల కిలోమీటర్లు. అక్కడ ఒక సంవత్సరం అంటే మనకి 165 సం.లన్న మాట. కాని అక్కడ ఒక దినం అంటే మాత్రం చాలా చిన్నది మన లెక్కలలో, 15 గంటల 48 నిమిషాలయ్యేసరికి నెప్ట్యూన్ ఆత్మప్రదక్షిణం పూర్తి చేసుకుంటుంది - చాలా చల్లగా - 350 డిగ్రీల చల్లగా వుంటుంది. ఈ గ్రహానికి 4,905 కిలోమీటర్ల యెత్తు నుంచి నీలి ముసుగు వేసుకున్నట్లున్న - గ్రహ ఉపరితలం చిత్రాలను - వోయెజర్ - 2 ప్రసారం చేసింది. నెప్ట్యూన్‌కి ఉన్న చందమామ పేరు ట్రైటాన్. ఈ ట్రైటాన్ సమాచారం కూడా యీ వ్యోమనౌక కెమెరాలు భూమ్మీదకి ప్రసారం చేశాయి. నెప్ట్యూన్ గ్రహ గురుత్వాకర్షణ శక్తి పరిధిలోకి పడంగానే - వోయెజర్ వేగం ఎక్కువైంది. అప్పుడది గంటకి 93 వేల కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తున్నది. అయితే మనకి వోయెజర్ అంత దూరం నుంచి పంపించే రేడియో తరంగాలు చేరడానికి 4 గంటల 6 నిమిషాలు పట్టింది - అంటే కాంతివేగంతో అక్కణ్నుంచి రావటానికి 4 గంటల పైచిలుకు పడుతుంది అన్నమాట.

వోయెజర్ తన మహాప్రస్థానంలో నెప్ట్యూన్ గ్రహానికి వున్న మరో రెండు బుల్లి చందమామల ఉనికిని కూడా కనిపెట్టింది. ఇందులో ఒకటి 96 కిలోమీటర్ల వ్యాసం గలది. మరొకటి 48 కిలోమీటర్ల వ్యాసం గలది - వీటికి ప్రస్తుతానికి 1989 ఎన్. 5, 1989 ఎన్. 6, అని పేర్లు పెట్టారు - దీంతో నెప్ట్యూన్ గ్రహానికి 8 చందమామలున్నాయని తేలింది - దీనికి కూడా

శని గ్రహానికివున్న లాంటి 'కడియం' ఒకటి వున్నది. ఈ రోదసి విశ్వధూళి ధూన రాల వలయం ఆ గ్రహం చుట్టూతా వుండి తిరుగుతున్నదని వోయెజర్ కనిపెట్టింది - మొత్తం వోయెజర్ భూమ్మీదనుంచి బయ లుదేరినది మొదలు - నెప్ట్యూన్ గ్రహం అంతరిక్షంలోకి చేరుకొనేదాకా 7.12 బిలి యన్ కిలోమీటర్ల రోదసి మహాయాత్ర చేసిందన్న మాట - ఇది యింతవరకు "విశ్వ రికార్డు" మన సౌర మండలంలోని గ్రహాల గురించి మనకి అవగాహన యితోధి కంగా పెంచిన యీ వోయెజర్ - 2 నిర్మా తలకు మానవాళి ఋణపడి వుంటుంది !

## తాజాకాలమ్‌లో తాజాకలం

తెలుగు భాషకి ఉత్తమ సత్కారంగా తెలుగు కవి దేశ సాహితికి చేస్తున్న సేవలకి మరో సారి జ్ఞానపీఠ్ అవార్డు లభించటం అది మన "సినారె"ని అలంకరించడం శ్లేషగ్గా వుంది. ఉత్తమ కవి, ఉన్నత విద్యావంతుడు వైస్ ఛాన్సలర్ యిలా చాలా చాలా అయిన డా.

### మన సినారేకి 'జ్ఞాన్‌పీఠ్' అవార్డ్



సి. నారాయణరెడ్డికి 1989సం.పు జ్ఞానపీఠ్ అవార్డు [1.5లక్షల రూపాయలు- దుశ్శా లువతో సత్కారం] వచ్చింది అంటే తెలుగు వారందరికీ ఆనందమే మరి. ఏకవీర రచ యిత, కవి సామ్రాట్ గారొక్కరే యిది అందు కున్న ఏకవీరుడు- కాని దశాబ్దం తరువాత ఏకవీరకి వెండి తెర రూపమిచ్చిన మరో మహా రచయితను యిది వెతుక్కుంటూ వచ్చి వరించింది! చాలా ప్లెజంట్ న్యూస్ యిది. వెరీ హ్యాపీ న్యూస్ యిది! ఉత్సాహం, ఉరవడి, ప్రతిభా యింకా ఉరవళ్లు పరవళ్లుగా వున్న డా. సి.నా.రె. ద్వారా సాహితీ సరస్వ తికి అదనపు సేవలందేటందుకు వీలుగా యిది రావడం మరింత బాగుంది! [హి యీజ్ ది యంగెస్ట్ అమాంగ్ మెన్] నాకు డా. సినారెని తొలి అఖిల భారత రచయితల సభల (1960)నుంచి ముఖతః తెలుసు. అది వరకు నేను హైస్కూలు బాయ్‌గానే స్రవంతికి చేరికొచ్చినవన్నీ రాసేస్తూ వుండే వాణ్నిగనుక సినారెని ఎడిటర్‌గా 'యంగ్ పొయెట్'గా కూడా తెలిసిన అప్పటి కుర్రవాణ్ని నేను. 'హలో యంగ్‌మాన్' అని నన్ను ఆయన అంటే 1960లో నేను ఆయన్ని హలో డియో గాలూ మీరూ యంగే- అంటూ మురిసి పోయాన్నేను. ఇవాళ కూడా మన సినారె యింకా "యంగే"- లెట్ హిమ్ బి దట్ యంగ్ అండ్ డిజర్వ్ హాయెవర్ హైగెట్స్! ఈ సంచిక అయిపోయాక అందిన యీ గ్రేట్ న్యూస్‌కిపొట్టుకోసం సంచిక హోల్డ్ చేయడం చేత యిలా వదిలేశానుగాని లేకపోతే ఏమేమో ఆనందంలో రాసేద్దును!

> ## విజ్ఞప్తి
>
> అనివార్య కారణాల వల్ల యీ సంచిక కూడా మీకు ఆలస్యంగా అందుతున్నది- మన్నించమని పాఠ కులకు విజ్ఞప్తి.
>
> -ఆంధ్రసచిత్ర వారపత్రిక

ఆంధ్రా యూనివర్శిటీ ప్రాంగణం ముందు సముద్రం- శతకోటి వాల్కలు చాచి బుసలు కొట్టే సహస్రఫణి కాల సర్పంలా -కెరటాలమీద కెరటాలు క్రక్కుతూ ఘూర్ణిల్లుతూ వుంటుంది! అక్కడి మిట్టప ల్లాలు- హెచ్చుతగ్గుల జీవన సరళిని అడుగ డుగునా తలపింపచేస్తూ వుంటాయి! మరొక "యూనివర్శిటీ" అటువంటి లొకేషన్‌లో వున్నది లేదనే (మంచికి చెడ్డకి కూడా) అక్కడే యువ్వనం వచ్చి- తొలి మీసకట్టు మొలిచి- అదే రాతి కట్టడాలమధ్య నలిగి పోయిన పాత విద్యార్థులు అనుకుంటూం టారు. అదే "ప్రాంగణంమీద తొలి రచన," నా తొలి రచనా కూడా అయిన "తొలి మలుపు" నవలని రాసి- అంత టితో దాన్ని మరిచిపోవాలనుకున్నా - నాకు యివాళ సుమారు 30 సంవత్సరాలనాటి, కోకిలమ్మ కుహూరావాలు, గడ్డిబంతిపూల ముసిముసి నవ్వులు- కాలానికి ప్రతినిధిగా నిలబడ్డ "బ్రహ్మ"లాగా విక్రమదేవ వర్మ గారి (మా) కాలేజీ నెత్తిమీద నెలకొ

### దురదృష్టం!

నివున్న నాలుగు ముఖాల గడియారం- యివి ఎక్కడో గుండెల్లోపల్లోపలి అతి మెత్తని చోట సూదిమొన పెట్టి గుచ్చి నట్లు జ్ఞాపకానికి వస్తున్నాయి!-60 ఏళ్ళ పండుగ చేసుకోవాల్సిన ఆంధ్ర విశ్వవిద్యా లయం ప్రపంచ ప్రఖ్యాతి కెందరికో "సర స్వతీ మాత"-విఖ్యాతి కెందరినో తన సేవ లలో తరింపజేసిన శక్తిమాత-అలాగే దివం గ్రంథసీదలా, కుటిల రాజకీయాలకు కులత త్వాలకు కూడా అక్కడ చోటు వుంటూ నేవుండొ - మూడేళ్ళ క్రితం జరగవలసిన 60 సంవత్సరాలవేడుకలు మొన్న ఆగస్టు 26న అనుకున్నారు-రాష్ట్రపతికూడా వచ్చి సిద్ధంగా మారుస్నారు-కానివాయిదాపడ్డాయి ఇది చాలా దురదృష్టం! ఆక్స్‌ఫర్డ్ యూని వర్శిటీ ఆఫ్ యిండియా అనిపించుకున్న యీ విశ్వవిద్యాలయం బెజవాడలో 1926- ఆగస్ట్ 30న పుట్టింది కాని కృష్ణా తీరంలో వుండలేక 1930లో సముద్రతీరం గుట్టల మీదికి వెళ్ళిపోయింది. ఇవాళ 5400 మంది రకరకాల విద్యార్థులు- సముద్రం సాక్షిగా అక్కడ రకరకాల చదువులలో సత మతమవుతున్నారు! అధ్యాపకులు వెయ్యి మంది వున్నారు. సిబ్బంది సరేసరి-వీ రందరూ కలిసి యీ వేడుకలు కన్నులపం డువుగా చేసుకోవాల్సిందిపోయి- "వేడుకల" దిబ్బల దగ్గరే తగాదాలు లేచి ఉత్సవాలు నిలిచిపోయాయని వార్తాపత్రికలు-ఓ వారగా వేశాయి. ఇటీస్ రాదర్ బ్యాడ్, రాదర్ సాడ్!

31-8-89

# మాటకారుల పేజీ

## మూడక్షరాల మాట

**దురద**

ఆంధ్రసచిత్ర వార పత్రిక కొని చదువు తాను

బి విశ్వనాథరావు (హైదరాబాద్)

**రోగము**

మేము ఈ వీక్లీని ప్రతివారము కొనుచు న్నాము

భమిడి రమాదేవి (ముంగండ)

**ఆడది**

ఈ పత్రికని నేను కొనే చదువుతున్నాను

మోటమర్రి తారకనాథ్ గుప్త (బెండమూర్లంక)

**బానిస**

"వీక్లీ"ని మేము కొంటాము...మా ప్రక్కింటి వారు మా వద్ద గైకొంటారు.

మహ్మద్ రఫీ (కాశీబుగ్గ)

**దురాశ**

గొట్టాపు దుర్గారావు (గోపాలపురం)

**దప్పిక**

నేను వీక్లీని కొని చదువుతాను.

టి.దినేష్ (గుర్జారు)

**అప్పులు**

మేము వీక్లీని 'కొని' చదువుతాము.

కాళ్లగోవిందరావు (ఆముదాలవలస)

ఎ.శ్రీరామమూర్తి (విశాఖపట్నం)

**కట్నము**

పత్రిక తప్పకుండా కొనే చదువుతాను. క్లాసు పుస్తకాలు కాక మొట్టమొదటగా చదివింది పత్రికనే. 15 సంవత్సరాల నాడు మీరు ప్రచు రించిన పత్రిక ముఖ చిత్రాలు, సీరియల్స్, కొన్ని శీర్షికలు ఇప్పటికీ నా వద్ద భద్రంగా వున్నాయి. అప్పటినుండి ఇప్పటికి విడవకుండా చదివేది, నాకు తోడుగా వుండేది, నా ప్రియ నేస్తం ఆంధ్రసచిత్ర వార పత్రికే.

పి సుధీర (రఘుదేవపురం)

**మృత్యువు**

వీక్లీని లెండింగ్ లైబ్రరీలో అద్దెకు తీసు కొని చదువుతాను.

మడగల గోవిందరావు (విజయనగరం)

**తమ్ములు**

"వీక్లీ"ని మేము సంపాదించడం "డబ్బుతో కొని"

వృత్సర్పిత (నందికొట్కూరు.)

**పెండ్లాము**

వీక్లీ కొంటాను

కంకిపాటి ప్రభాకరరావు (చీరాల)

**క్షామము**

నేను మీ పత్రికను "కొనే" చదువుతాను

నేతి లక్ష్మీప్రసాద్ (మద్రాసు)

**వరద**

వీక్లీని కొని సంపాదించెదను.

శ్రీపాద సాయిబాబా (రాజమండ్రి)

ఆంధ్రసచిత్ర వార పత్రికలో సీరియల్స్ వెరీ వెల్. కథలు హైలైట్. ప్రతి శీర్షిక సూపర్, మార్కెట్‌లోకి రాగానే కొని చదువుతాను.

శ్రీ శాస్త్రి (వాగల్లు)

**దరిద్రం**

వీక్లీ మొన్న వారం కొన్నాను-తరువాత ప్రక్కింటి గైకొన్నాను. ఇప్పుడు మళ్లీ కొను క్కుంటున్నాను.

కె.శృతి (కంభంపాడు)

**అరువు**

మేము "వీక్లీ" డబ్బు పెట్టే కొని మాత్రమే చదువుతాము.

ఎస్.శ్రీనివాసరావు (పాదిరి)

**చీకటి**

వీక్లీ నేను కొన్నాను. ప్రతివారం కొంటాను.

కుమపాటి రవిశంకర్ (కర్నూలు)

**రాక్షసి**

ఆంధ్ర సచిత్ర వారపత్రికను మా నాన్న గారు ఆఫీసు లైబ్రరీ నుంచి తెస్తారు. చదు వుతాను. పత్రికంటే ఇష్టం. అందంగా అన్ని శీర్షికలతో మిగతా వీక్లీలకన్నా బాగుంటుంది.

-పోలోజు వినోద్‌కుమార్, (బోడుప్పల్)

**చుట్టాలు**

ఆంధ్ర సచిత్ర వారపత్రిక- సుమారు నలభై యేళ్ళనుండి 'కొనే' చదువుతున్నాను- ప్రస్తుతం ద్రౌపది సీరియల్ కోసం.

-కె.వి. రమణ మూర్తి (ఖమ్మం)

**శోభనం**

నేను ఆంధ్ర సచిత్ర వారపత్రికను మా అత్తగారింటికి వెళ్ళి చదువుతాను. వారానికో క్రొత్త శీర్షికతో మొదలయ్యే (మా) మన పత్రిక అంటే నాకు చాలా ఇష్టం.

-కావూరి రామకృష్ణ (చెరుకుపల్లి)

**కలలు**

నేను "ఆంధ్ర సచిత్ర వారపత్రిక"ను "తాజా కాలమ్" శీర్షిక కోసం కొని చదువు తున్నాను.

-శేషు కొత్తపల్లి (ఖమ్మం)

**బిల్లులు**

నేను ఈ పత్రికను టిట్ ఫర్ టాట్ కోసం 'కొని' చదువుతాను.

-శీలం ,నరసింగరావు (ఆలమండ సంత)

**వలపు**

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ఈమధ్య వస్తున్న సీరియల్ "ద్రౌపది", "గళ్ళ నుడికట్టు" శీర్షికలకోసం, పత్రికను కొని చదువుతాను

-బి. రాఘవరెడ్డి, (సిద్దవరం)

**పొగడ్త**

ప్రతివారం కొని చదువుతాను. చదవడం (మూడడం)లో ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీ- టిట్ ఫర్ టాట్, ఫోటో వ్యాఖ్య పోటీ, యువతా కవితా, తాజా కాలమ్, సీరియల్ కథలు.

-ఓ. ఆర్కే.రావ్ (మద్రాసు)

**కాటుక**

ఆంధ్ర సచిత్ర వారపత్రిక నేను కొని సీరి యల్స్, ప్రశ్నావళి కోసం చదువుతాను.

-బి.వి.రమణమూర్తి (రాయగడ)

**నిర్వేదం**

ఆంధ్ర సచిత్ర వారపత్రిక నేను మార్కె ట్‌లోకి రాగానే కొని చదువుతాను.

-మేడపాటి కృష్ణారెడ్డి (పెనుగొండ)

**వేసవి**

నేను ఆంధ్రసచిత్ర వార పత్రికను మా జిల్లా గ్రంథాలయంలో సంపాదకీయం, టిట్ ఫర్ టాట్, తాజాకాలమ్ శీర్షికలను ఎక్కువ మక్కువతో చదువుతాను.

-యనమండ్ర శ్రీనివాసభాస్కరరావు,(కొత్తపేట)

**సమస్య**

బాడుగకు తీసుకొని టిట్ ఫర్ టాట్, ప్రశ్నావళి, యువతా కవితా కోసం చదువుతుం టాను.

-టి. రాంప్రసాద్ (ప్రొద్దుటూరు)

**కౌగిలి**

ఆంధ్రసచిత్ర వారపత్రికను ఏజెంటు ద్వారా కొని' చదువుతున్నాము.

-కె.బి. కృష్ణ, (పలాస)

-ఎ రామమూర్తి, (పెద్దపల్లి)

**ఆకలి**

ఆంధ్ర సచిత్ర వార పత్రికలో సంపాద కీయం, ప్రశ్నావళి, చదువుతుంటాము. ప్రతి వారం గ్రంథాలయంలో చూస్తాము.

-ఇద్రి శ్రీహరిబాబు, (పాకాల)

# అర్ధ రాత్రి!

ఇది అర్ధ రాత్రి
ఆకాశం నిద్దుర పోయింది
భూమి నిద్దుర పోయింది
దారి నిద్దుర పోయింది
గమ్యం నిద్దుర పోయింది। "ఇది"

మమత నిద్దుర పోయింది
మమకారం నిద్దుర పోయింది
అనురాగం నిద్దుర పోయింది
అనుబంధం నిద్దుర పోయింది। "ఇది"

సంతోషం నిద్దుర పోయింది
సమాజం నిద్దుర పోయింది
అడిగేవారు లేరని
న్యాయం నిద్దుర పోయింది! "ఇది"

కాని! అరాచకం చేసే
మనస్సు నిద్దుర పోలేదు
అబలలపై జరిగే అన్యాయం
నిద్దుర పోలేదు!
ఉన్నవాడి ఇంట్లో కుక్క
నిద్దుర పోలేదు
లేని వాడి ఇంట్లో "పిల్ల"
నిద్దుర పోలేదు
వీటికి నిద్దుర వచ్చినప్పుడు
సమాజంలో అర్ధ రాత్రి లేదు
ప్రతి నిమిషం ప్రాతః కాలమే!

—పోడమిడి చంద్రశేఖర్
(పంచాయత్ శాఖామాత్యులు)



# మంచి ముసుగు

## ఇంగువ కరుణ

**పాండురంగం ఓ మోస్తరు [illegible] రచయితల స్థాయిలోకి ఈ మధ్యనే చేరాడు. అతని కథలు చదివే ఎందరో పాఠకులలో నేనూ ఒకతెను [illegible] ఈ మధ్య అతను వ్రాసిన "బాధ్యత" కథ చదివిన తరువాత అతని పట్ల, అతని రచనావిధానం [illegible] పెరిగింది నాకు.**

నా అభిమాన రచయితను ప్రత్యక్షంగా చూడాలని నేను కోరుకోకపోయినా, పరిస్థితులు కలిసి వచ్చి అతన్ని చూడటం, పరిచయం కలగడం కాకతాళీయంగా జరిగిపోయింది ప్రభ వలన.

ప్రభ నా చిన్ననాటి స్నేహితురాలు. తిరుపతిలో ప్రభుత్వ మహిళా కళాశాలలో కామర్స్ లెక్చరర్‌గా పని చేస్తున్న ప్రభకు హైద్రాబాద్‌కు ట్రాన్స్‌ఫర్ అయ్యి వచ్చింది. వచ్చిన నాలుగు రోజులకే మాయింటికి వచ్చింది. పది సంవత్సరాల కబుర్లన్నీ ఎప్పటికప్పుడు ఉత్తరాలలో రాస్తునే వున్నా, చాలా యేళ్ల తర్వాత కలుసుకోవడం చేత విశేషాలన్నీ విపులంగా ఏకరువు పెట్టింది.

ఇరవై తొమ్మిదేళ్ల వయసు శరదలా ఫ్రొంటిపైకొచ్చినా మనసులో,మాటల్లో చిలిపిదనం తగ్గలేదు ప్రభకి. "యింకా పెళ్లెందుకు చేసుకోలేదోయ్? నాకోసమే ఆగావా?!" అని అడిగింది నన్ను. అప్పటికి ఏదో సమాధానం చెప్పి తప్పించుకున్నానుగానీ, ప్రభ నన్ను వదలడంలేదు. నిజానికి నాకూ ప్రభంటే ప్రాణమే.

ప్రభ, వాళ్ళమ్మ శాంతాదేవి యిద్దరే వాళ్ళ కుటుంబం. ప్రభ తండ్రి ఆమె చిన్నతనంలోనే లారీ యాక్సిడెంటులో చనిపోయారు. అప్పట్నించి శాంతాదేవి గారే కూతుర్ని కొడుకులా పెంచి, పెద్ద చదువులు చెప్పించారు.

ప్రభా వాళ్లు హైద్రాబాద్‌కి వచ్చి అప్పుడే రెండునెలలు గడిచిపోయాయి. ఆమె పోరుపడలేక మా అమ్మా, నాన్న, చెల్లాయి, ప్రభతో పాటు వెళ్ళి వాళ్ళ యిల్లు చూచి వచ్చారు. ఆదర్శనగర్ ఒకయింట్లో మేడ మీద రెండు గదులున్న పోర్షన్ అద్దెకు పుచ్చుకున్నారట.

ఒక రోజు తప్పని సరియై నేను కూడా ప్రభతోపాటు ఆమె యింటికి వెళ్ళాను. అదిగో అక్కడే...అదే యింట్లో.....క్రింది వాటాలో వుంటున్నారు నా అభిమాన రచయిత పాండురంగ్రం. నిర్మొహమాటంగా నిర్మలంగా మాట్లాడే మా ప్రభకు పాండురంగం ఫ్యామిలీ బాగా సన్నిహితులయ్యారు. కాసేపు శాంతాదేవి గారితో మాట్లాడాక నన్ను క్రింది వాటాలోనికి తీసుకెళ్లింది ప్రభ.

రచయిత పాండురంగం మంచిమాటకారి. అందగాడు కాకపోయినా చూపులకు ఆకర్షణీయంగానే వుంటాడు. తన భార్యని, యిద్దరు పిల్లల్నీ పిలిచి పరిచయం చేసాడు. "మీరేం చేస్తుంటారు?" అని నన్నడిగాడు.

"యం.ఏ. సైకాలజీపూర్తి చేసాక ప్రపంచాన్ని చదువుతున్నాను" అన్నాను.

"చతురులే!.....ఉద్యోగ ప్రయత్నం గట్రా?!" అబ్బే నా ప్రయత్నలోపం లేదండీ... నాకు ఉద్యోగం యిచ్చే మహానుభావులే యింకా కన్పించక, నిరుద్యోగిలా అందరికీ నేను కనిపి

స్తున్నాను" అన్నాను. నా మాటల్లోని భావాన్ని గ్రహించిన పాండురంగం టాపిక్ మార్చేసాడు నన్ను బాధపెట్టడం యిష్టం లేక. ఆ తర్వాత మరి కొంత సేపు సాహిత్యం ...కథలు...వగైరాల గురించి సాగింది మా సంభాషణ.

పాండురంగం వద్ద సెలవు తీసుకుని, ప్రభతో కూడా చెప్పేసి యింటికి వెళ్లిపోయాను.

ఆరోజు మొదలుకొని వీలు కుదిరినప్పుడల్లా పాండురంగం గారి యింటికి వెళ్ళి ఆయనతో కాసేపు సాహితీ చర్చ జరిపేవాడిని. పాండురంగం ఎంతో ఓపికగా నా సందేహాలను చక్కటి రీతిలో నివృత్తి చేస్తుండేవాడు. మా పరిచయం స్నేహంగా మారే సమయం ఆసన్నమయ్యే తరుణంలో.... నేను పాండురంగాన్ని ఎక్కువగా గమనించడం జరిగేది. గతంలో నా స్నేహితుల వలన నా మనసుకి తగిలిన గాయాలు మరిచిపోలేదు నేను. అందుకే క్రొత్త వ్యక్తుల పరిచయాల్ని త్వరగా స్నేహంగా పెంపొందించుకోవడం లేదు. కాని పాండురంగం ప్రవర్తన, సెత్ సంభాషణలు నన్ను ముగ్ధుణ్ణి చేసాయి. అంతేగాక మేము కలుసుకున్న ప్రతిసారీ మా చర్చలు సమాజాన్ని పట్టి పీడించే సమస్యల మీద, దురాచారాలు, అబలలు, నిస్సహాయులు, పసిపిల్లలు యిలా....ఎన్నో విషయాల గురించి కొనసాగేవి. అలా చర్చిస్తున్నప్పుడు ఆయా విషయాలకు సంబంధించి అతని వ్యక్తిగత అభిప్రాయాలను నేను తెలుసుకోవడం జరిగేది. అతని ఉన్నతమైన మనస్తత్వం నన్ను ఆశ్చర్యపరచింది. ఆదర్శాలు, నీతులు, రాతల వరకే చూసే మనుషులలో ఆచరణలో పెట్టి, అమలు జరిపే మనిషిలా కన్పించాడు పాండురంగం.

ప్రభకి చాలా సంతోషంగా వుంటోంది. పాండురంగంతో మాట్లాడే నిమిత్తం తరచుగా నేను ఆదర్శనగర్‌కి వచ్చి, ఆమె దర్శనం కూడా చేసుకుంటున్నందుకు. మాతృదేవోభవా! అని ముందుగా అన్నారు పెద్దలు. స్త్రీకి ఎంతటి గౌరవాన్ని ఆపాదించనిదే అలా అన్నారు?.......స్త్రీని గౌరవించే వ్యక్తులలో తానూ ఒకడినని, అందుకే తన కథలలో కంటి ముందూ ఏ స్త్రీని అగౌరవపరచడం గానీ, కించపరచడంగానీ జరగదని...ఒకసారి మాటల సందర్భంలో పాండురంగం తన మనసులోని మాట అంటూ చెప్పాడు.

ప్రభతో నా పెళ్లి ఖాయపరిచారు మా యిరుపక్షాల పెద్దలు. నాకు ఉద్యోగం రాకుండా పెళ్లాం సంపాదనపై ఆధారపడి బ్రతికేవాడిలా నలుగుర్లో ముద్రవేయించుకునేందుకు ఎంతమాత్రం యిష్టం లేక, పెళ్లి కొంతకాలం వాయిదా వేయమన్నాను. కానీ పాండురంగంతో జరిగే చర్చలలో స్త్రీ ఔన్నత్యాన్ని గ్రహించిన నేను నాలోని యిగోని అణచివేసుకుని ప్రభని కేవలం స్త్రీగా కాక, పరిపూర్ణ వ్యక్తిత్వం గల కాబోయే సహధర్మచారిణిగా తెలుసుకోగలిగాను. నా ఉద్యోగానికీ, పెళ్లికి లంకె పెట్టక, మా వివాహానికి గ్రీన్ సిగ్నల్ యిచ్చాను.

మా నాన్న గారు లగ్న పత్రిక రాయించి శుభలేఖలు అచ్చువేయించేసారు. నా అభిమాన రచయిత, కొత్త స్నేహితుడు అయిన పాండురంగంకి శుభలేఖ యివ్వడానికి బయలుదేరి వెళ్లాను. సాయంకాలం ఏడు గంటల సమయమది. బిర్లా మందిరం టైటమైకు లోంచి అన్నమాచార్య కీర్తనలు శ్రావ్యంగా వినిపిస్తున్నాయి. ఎంతో ఉత్సాహంగా ఆదర్శ నగర్‌లో ఆటోదిగి నాలుగడుగులు నడిచాను. గేటు తెరచి లోనికి వెళ్లి క్రింది వాటా తలుపు బయట ఉన్న కాలింగ్ బెల్ నొక్కాను. పాండురంగం కూతురు నీరజ వచ్చి తలుపు తీసింది.

"నాన్నగారు యింట్లో ఉన్నారా పాపా?"

"ఉన్నారంకుల్ కూర్చోండి! నాన్న గారూ!..."అంటూ తండ్రిని పిలవడానికి లోపలికి వెళ్లింది పదేళ్ల నీరజ.

"హల్లో ప్రసాద్! యిదేనా రావడం? పెళ్లి కుదిరాక మా యింటికి బొత్తిగ రావడం మానేశావ్. వస్తే మాతో పాటు ప్రభ గార్ని కూడా చూడవచ్చు కదా!" అంటూ హాస్యధోరణిలో పలకరించాడు పాండురంగం.

'ప్రసాద్' నా పేరేలెండి. నా ప్రక్కనే సోఫాలో కూర్చుని నేనిచ్చిన శుభలేఖ చదువుకున్నాడు పాండురంగం.

రుక్మిణి కాఫీ కప్పులతో వచ్చి, మా యిద్దరికీ చెరో కప్పు యిచ్చింది. 'రుక్కూ! మన ప్రసాద్ శుభలేఖ ఇచ్చాడు..." అని తన చేతిలోని శుభలేఖను భార్య రుక్మిణికి అందించాడు పాండురంగం.

"చాలా సంతోషం తమ్ముడు గారూ! మీ పెళ్లికి మే మందరం తప్పకుండా వస్తాం"- అంది సంతోషంగా. 'నా కోరికా అదేనండీ! మీకు ఎన్ని పనులు వున్నా మా పెళ్లికి మీ కుటుంబం అంతా తప్పకుండా రావాలి' అంటూ ఉత్సాహంగా ఆహ్వానించాను. మరి కాసేపు కూర్చుని కాఫీ త్రాగిన తరువాత పాండురంగం వద్ద సెలవు తీసుకుని మేడమీదికి వెళ్లాను.

మరో నాలుగు రోజులకి నాకూ, ప్రభకి పెళ్లి. పెళ్లి కూతురు కాస్త సిగ్గుపడి నా యెదుట పడలేదు. శాంతాదేవి అత్తతో నాలుగు మాటలు మాట్లాడేసి వెళ్లిపోడానికి లేస్తూ "అత్తా! ఒక్కసారి ప్రభని చూడొచ్చా?" అని అడిగాను బిడియపడ్తూనే.

'పిలుస్తావుండు బాబూ!' అని అత్త లోపలికి వెళ్లి ప్రభని నా దగ్గరకు పంపించింది. ప్రభ గడపకి లోపలి వైపు నిలబడి కాలిమునివేళ్లతో నేలని రాస్తూ, 'పిలిచారట...' అంది పలకరింపుగా!

"ప్రభా! తలెత్తి నన్ను చూడవూ!" అన్నాను చిలిపిగా. నాట్ నౌ డార్లింగ్!

# విద్యార్థులలో అశాంతి ఎందుకు?

## విద్యావ్యవస్థలో అవకతవకలు

ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థికి తన లక్ష్యానికి తగిన విద్యావకాశాలు లభించకపోవటం అశాంతికి ప్రధాన కారణంగా పేర్కొనవచ్చు. ఎంట్రెన్సుల పేరుతో ప్రశ్నాపత్రాలను అక్రమంగా ఆర్జించి ఆయా కోచింగ్ సెంటర్లు అధిక మొత్తాలను డబ్బున్న విద్యార్థుల దగ్గరి నుండి వసూలు చేసి పరీక్షల్లో వారికి తోడ్పడటంతో కష్టపడి చదివిన విద్యార్థికి ఆత్మస్థైర్యం నశించి అశాంతిచోటు



చేసుకొంటోంది. ఇలాంటి అవకతవకలను అరికట్టి విద్యావ్యవస్థను సరిదిద్దిన నాడే విద్యార్థుల్లో అశాంతి రూపుమాసిపోగలదు.

-ఎ.శ్రీధరాచార్యజోషి
(అయిజ)

## సీటు రాకపోవటం....

ప్రభుత్వ కళాశాలల్లో తాము కోరుకున్న కోర్సుల్లో సీటు లభించకపోవటం విద్యార్థులలో అశాంతికి ఒక కారణంగా చెప్పచ్చు. అందుకై ప్రభుత్వం విద్యార్థులు కోరుకున్న కోర్సులలో అవకాశాలు కల్పించినట్లయితే యువతరం విజ్ఞానవంతులు కాగలరు.

ఈనాడు స్వార్థ రాజకీయ నాయకులు తమ స్వప్రయోజనాలకోసం విద్యార్థులను వినియోగించుకుంటూ వారిలో అశాంతికి కారణమవుతున్నారు. విద్యార్థులపై రాజకీయాల ప్రభావం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసి వుంది. వీటన్నిటికి దూరంగా వుంటూ యువతరం కలసి కట్టుగా వుంటే విజ్ఞానాభి వృద్ధి సాధ్యమై అశాంతి దూరం కాగలదు.


-ప్రతాప వెంకట సుబ్బారాయుడు
(హైదరాబాద్)

## లంచం అవినీతి

జోడుగుర్రాల మీద స్వారీ చేయడం ఎంత కష్టమో ...లంచం-అవినీతి పెరిగిపోయిన ఈ రోజుల్లో విద్యార్థులు డొనేషన్లు కట్టడం కూడా అంత కష్టమే! విద్యార్థులు ఎంత కష్టపడిచదివినా ఆ చదువుకు తగినంతగా ప్రభుత్వం నుంచి గుర్తింపు రాకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రమైన అశాంతికి లోనవుతున్నారనటంలో సందేహం లేదు.

-సిహెచ్. నాగేశ్వరరావు
(సికింద్రాబాద్)

## ముఠారాజకీయాలు



ఈనాటి విద్యారంగంలో చోటుచేసుకున్న కులతత్వాలు, ముఠారాజకీయాలు విద్యార్థుల్లో అశాంతికి ఒక కారణంకాగా, క్వశ్చన్ పేపర్ అవుట్ అయిందన్న మిషతో పరీక్షల్ని రద్దుచేసి తెలివైన విద్యార్థుల జీవితాల్తో చెలగాటమాడటం మరో కారణంగా చెప్పుకోవచ్చు.

చదువు మనిషిని ముందుకు నడిపించాలేగాని ఆ చదువు విద్యార్థులపాలిట శాపంగా పరిణమించి వారి భవిష్యత్తును నాశనంచేయకూడదు.

విద్యావ్యవస్థ పటిష్టవంతమైననాడే విద్యార్థుల్లో అశాంతి దూరమవుతుంది.

-టి.యస్. కృష్ణమోహన్ (అనకాపల్లి)

## మంచిముసుగు

అంది వచ్చేస్తూ పోయిగా. "పాండురంగం గారికి శుభలేఖ యివ్వడానికి వచ్చాను. అలాగే రాణిగారిని ఓసారి చూచి వెళ్దామని యిలా వస్తే...." నా మాటని మధ్యలోనే అడ్డుకుని, "దా ంక్యూ వెరీమచ్!" అనేసి, నావైపు ఓ చిలిపి చూపు విసిరేసి, లోపలికి వెళ్లిపోయింది ప్రభ. ఈ నాల్రోజులూ యిక మాట్లాడుకునే అవకాశం లేదని తెలుసుకుని... అత్తకి చెప్పి, యింటికి బయులుదేరాను.

మేడమెట్లు మెల్లగా దిగుతున్న నాకు పాండురంగం, అతని భార్య రుక్మిణి మాటలు వినిపించాయి.

'ఏమండీ! మీరు తప్పకుండా నాతో రావాల్సి.'

"రానని ఎన్నిసార్లు చెప్పాలి నీకు? ఆ ....."

"అది కాదండీ! చిల్డ్రన్స్ పేరెంట్సు... ముఖ్యంగా ఫాదర్ వచ్చి సంతకం చేయాలిట... అందుకు మీరు..."

'రామా....రామా...రామా. అయినా పిల్లాడితల్లివి నువ్వున్నావుగా! ఆ సంతకమేదో నువ్వే చేసేయ్!'

"అలా ఒప్పుకోరుట.... పిల్లాడి తండ్రి సంతకం చేయాలన్నారు. పైగా ఆరోజు అందరు పిల్లల తల్లిదండ్రులూ వస్తారు ప్లీజ్! నా మాట విని ఈ ఒక్కసారి పిల్లాడి స్కూలుకి రండీ..." ఆమె గొంతులో అభ్యర్థన దీనంగా భర్తని యాచిస్తోంది.

"పళ్లు రాలగొడతా! అట్టేవాగక పిల్లాడితో స్కూలుకి నువ్వే వెళ్లు. పరీక్షరాయించి, ఆ సంతకమేదో నువ్వే పెట్టేసెయ్. వెధవ...వాడి యూ.కె.జి. ఎంట్రన్స్ పరీక్షకు నేను రావడం అసంభవం. నా ఫ్రెండ్సు అంతా కలిసి అదే రోజున పిక్నిక్ వెళ్లాలని నెలరోజుల క్రితం నిర్ణయించుకోవడమైంది. ఇప్పుడా వెధవ కోసం నా ఫ్రెండ్సుతో నేను పిక్నిక్ ప్రోగ్రాం మానుకోవాలా?"

"అది కాదండీ...! మనకు ఉన్నది ఒకే ఒక మగపిల్లాడు. ఇప్పుడా స్కూల్లో చేర్పిస్తే, మళ్లీ పది సంవత్సరాల వరకు స్కూలు మార్చే ప్రసక్తి వుండదు.... అదీ గాక..."

"నోర్ముయ్! నాకు రావడానికి కుదర్దని ఒకసారి చెప్తే అర్థం చేసుకోవేం?!" పాండురంగం మూర్ఖపువాదన. భార్య, బిడ్డలకు అతను యిచ్చే విలువ ఎలా వుంటుందో విన్న నేను, మరి వినిభరించే మంచితనం...సహనం లేక ముందుకు సాగిపోయాను. అతని ఆదర్శాల అడుగున, కథనంలా మిగిలిపోయిన అతని కుటుంబసభ్యుల దీనమొహాలు అముద్రిత కథల్లా కదలాడసాగాయి నా కనుల ముందు. ●

# మీరు నమ్మే ఫారెక్స్ ఇప్పుడు రుచిలో సర్వోత్తమం!

నాలుగు నెలలు నిండిన తర్వాత, మీ పాపాయికి
క్రొత్త రుచికరమైన ఫారెక్స్‌ను పరిచయం చేయండి.
ఒక చిన్న చెంచాడు ఫారెక్స్‌ను 3-4 చిన్న చెంచాల
వెచ్చటి నీటితో కలిపి ఇవ్వడం ప్రారంభించండి.
ఫారెక్స్ మరింత రుచికరమైనది.
మునుపటికంటే మరింత ఎక్కువ పుష్టికరమైనది.




- ఎక్కువ రుచికరం
- ఎక్కువ పుష్టికరం

**ఫారెక్స్®-పెరుగుదల కోసం రుచికరమైన విధానం.**

GX/65/244 TEL

# సీరియల్ పంచశూలమ్
## విశ్వప్రసాద్

**89** (గత సంచిక తరువాయి)

సాయంకాలం ఆరు గంటలు కావస్తోంది.

ఐ. జి. ఆఫీసు ఆవరణలో పెద్ద వేదిక ఏర్పాటు చేశారు. అందమైన షామియానాతో అలంకరించారు. వేదిక ముందు వందలాది కుర్చీలు వేశారు. రంగు రంగుల దీపాలు వెలిగించారు. డిపార్టుమెంటు వారంతా హడావిడిగా తిరుగుతున్నారు.

అందరికంటే బిజీగా ఉన్నాడు అబ్దుల్లా.

అతన్ని కనిపెట్టుకుని తిరుగుతోన్నాడు . ఐ.

> ఇంతవరకూ సాగిన కథ -22 : పంచశూలమ్ పంపిన యువకుడు ఇన్స్పెక్టర్ 'షా' గా చెలామణీ అవుతూ జోషీ కేసు దర్యాప్తు చేస్తుంటాడు. గురూజీ కూతురు మీనాక్షి, జయరాజ్ కొడుకు మోహన్‌లు మరణిస్తారు. ఎం. ఎల్. ఎ. దీపాదేవిని - ఊర్వశి కాల్చి చంపుతుంది. జయరాజ్ భార్య పరిమళను మదన్ కాల్చిచంపి ఆమె శవాన్ని యింటి ముందు వ్రేలాడదీస్తాడు. కన్న తల్లి విశాలాక్షిని సుభాష్ క్రూరంగా చంపి పంచశూలమ్‌ని హతమార్చానని టైగర్ వేషంలో జయరాజ్- గురూజీలను నమ్మించి విశాలాక్షి శవపేటికను అందజేస్తాడు. అది చూసి వారు నిర్ఘాంత పోతారు. 24 గంటల్లో జయరాజ్, గురూజీలను హతమారుస్తానని జోషీ దగ్గర నుంచి బెదిరింపు లేఖలు అందుతాయి.

డి. యిన్స్పెక్టర్ అలీషా వేషంలో ఉన్న సుభాష్.

ఆఫీసు ముందు పెద్ద బోర్డు మీద - 'మహా వ్యక్తి పంచశూలానికి ఘన సన్మానం- పురజనులంతా ఆహ్వానితులే'- అని ఉంది.

రాజకీయ వేత్తలు, రాజ్యాంగ ప్రతినిధులు, పత్రికా విలేకరులు, పురప్రముఖులు- ఒక్కొక్కరే వస్తున్నారు. వేదిక ముందు ఉన్న కుర్చీల్లో కూర్చుంటున్నారు.

ఊర్వశి, సోఫియాలు టూరర్ కారులో వచ్చారు. ముందు వరుసలో కూర్చున్నారు.

మోటర్ సైకిల్ మీద వచ్చాడు మదన్. చివరిలో నిలుచున్నాడు.

జయరాజ్, గురూజీలు వచ్చి, మధ్య వరుసలో కూర్చున్నారు.

ఇంతలో డిపార్ట్‌మెంటల్ కారులోంచి ఐ. జి. మహేంద్ర, సి. బి. ఐ. డైరెక్టర్ ఆదిత్య దిగారు.

షా వేషంలో ఉన్న సుభాష్ కారు దగ్గర కెళ్ళి డోరు తెరిచాడు. అటెన్షన్‌లో నిలబడి సెల్యూట్ చేశాడు.

"హౌ ఆర్ యు మై [illegible]

ఆదిత

"ఫైన్ సార్!"

"ఎనీ న్యూస్?" చిన్నగా అడిగాడు ఆదిత్య.

"నా అస్సైన్‌మెంటు పూర్తి కావస్తోంది." రహస్యంగా చెప్పాడు సుభాష్.

"ఐ విష్ యిట్......"

అదే సమయంలో హోమ్ మినిస్టర్ కారు వచ్చింది. మహేంద్ర, ఆదిత్యలు మినిస్టర్‌ని రిసీవ్ చేసుకున్నారు.

చివరిలో స్పోర్ట్సు కారు వచ్చి ఆగింది. ఎర్రటి పైప్ పీలుస్తూ, కారులోంచి దిగాడు పంచశూలమ్. మామూలుగా వేసుకునే కోటుపైన 'వేస్ట్ కోట్' తొడుక్కున్నాడు.

ఎదు రెళ్ళాడు మహేంద్ర. అతన్ని ఆహ్వానించాడు. ఆదిత్యకు, హోం మినిస్టర్‌కు పరిచయం చేశాడు.

అందరూ కలిసి వేదిక మీదకు వచ్చారు.

హోం మినిస్టర్ని, ఆదిత్యను, పంచశూలాన్ని - పేరు పేరున ఆహ్వానించి, వారిని పూల మాలలతో అలంకరించాడు మహేంద్ర. అతను యిచ్చిన గోల్డ్ మెడల్ని పంచశూలమ్ కోటుకు పిన్ చేశాడు హోం మినిస్టర్.

ముగ్గుర్నీ వరుసగా కుర్చీల్లో కూర్చోబెట్టి, మైక్ ముందుకు వచ్చాడు మహేంద్ర.

వేదిక పక్కనే ఉన్న అబ్దుల్లా - ఒక్క అడుగులో మైక్ దగ్గరకు వచ్చాడు. మహేంద్రకు వీలుగా ఉండేట్లు మైక్ సవరించాడు.

"ఆనరబుల్ హోం మినిస్టర్, లేడీస్ అండ్ జంటిల్ మెన్! నేరాల్ని అరికట్టి, న్యాయాన్ని సంరక్షించడమే పోలీసు డిపార్టుమెంటు వారి ముఖ్యోద్దేశం. దీనికి మా సర్వ శక్తులూ ఉపయోగించి ప్రయత్నిస్తున్నాము. మా ఆశయ సిద్ధికి ప్రజల సహకారం కూడా కావాలి.

ఉదాహరణకు :- 25 సంవత్సరాల క్రితం జోషీ అనే ఓ వ్యక్తి - మద్రాసులో భారత్ బ్యాంక్ దోచుకుని కోటి రూపాయలు దొంగిలించినట్లు, గూర్ఖాను హత్య చేసినట్లు కేసు నమోదు అయింది. కోర్టు వారు అతనికి శిక్ష విధించారు. కాని, మర్నాడే జైల్లోంచి పారిపోయాడు అతను. అతను ఎక్కడ ఉన్నాడో, ఎలా ఉన్నాడో యింత వరకు ఎవరికీ తెలీదు.

కాని, మొన్నటి రోజున అతను హైద్రాబాదు వచ్చాడు. పంచామృతం హోటల్లో బస చేసి, ఐదుకోట్ల రూపాయలు విడిచి పెట్టి వెళ్ళి పోయాడు.

ఆ డబ్బు శ్రీ పంచశూలమ్ గారు తీసుకు వచ్చి, నాకు అప్పగించారు.

హి ఈజ్ ఎ గ్రేట్ మేన్.

ఆయన ఎంత గొప్ప వ్యక్తో, ఎంత నీతి, నిజాయితీ గలవారో మీరు వూహించుకోవచ్చు. ఆయనలాగే ప్రతి ఒక్కరూ పోలీసు డిపార్టుమెంటుకు సహకరించ వలసిందిగా కోరుతున్నాను.

తమ అమూల్యమైన అభిప్రాయం తెలియజేయమని శ్రీ పంచశూలమ్ గార్ని కోరుతున్నాను...." అని, మహేంద్ర తన ఉపన్యాసాన్ని ముగించాడు.

కుర్చీలోంచి లేచాడు పంచశూలమ్. ఓ కాగితం చేతో పట్టుకుని మైక్ దగ్గరకు వచ్చాడు.



జనం మధ్యలో కూర్చున్న జయరాజ్, గురూజీలు కుతూహలంగా కుర్చీల ముందుకు జరిగారు.

అంతలోనే అబ్దుల్లా వచ్చి – పంచశూలానికి వీలుగా మైక్‌ని సవరించాడు.

"మంత్రి వర్యులకు, మహాశయులకు, పురప్రముఖులకు, రాజకీయ వేత్తలకు, రక్షణాధికారులకు నమస్సులు....."

ఉపన్యాసాన్ని ప్రారంభించాడు పంచశూలమ్. ప్రెస్ రిపోర్టర్లు చక- చకా రాసుకుంటున్నారు. కెమెరాలు క్లిక్ మంటున్నాయి.

"నేరం నిప్పులాంటిది. ఎప్పుడో తప్పకుండా కాలుతుంది. శరీరాన్ని బూడిద చేసేస్తుంది. కాని, నేరం చేస్తున్న ఏ వ్యక్తికీ ఈ విషయం తెలియదు.

ఎందుకంటే:–

కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాల వల్లనే మానవులు నేరాలు చేస్తారు. దాని వలన – తాత్కాలికంగా కొంత లాభాన్ని పొందుతారు. కాని, తాము చేసిన అపరాధం ఏదో రోజున తాచు పాములా కాటేస్తుందని, నిప్పులా నిలువునా దహించి వేస్తుందని అప్పట్లో వాళ్ళు వూహించరు.

# అంతరిక్షంలో వ్యోమగాములకు సూట్లు

యూరప్ అంతరిక్ష సంస్థ క్రొత్త రకం 'స్పేస్ సూట్'లను వ్యోమగాముల రక్షణ కోసం రూపొందిస్తున్నదట. వీటి రూపకల్పన కార్యక్రమాన్ని 30 కంపెనీలకు అప్పగించింది. అంతరిక్ష నౌకనుంచి బయటకు వచ్చిన వ్యోమగాములకు యివి రక్షణ కల్పిస్తాయట.

సోవియట్ అమెరికా దేశాల వ్యోమగాములుపయోగించే స్పేస్ సూట్ల కంటే కూడా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందింపబడుతున్న ఈ 'స్పేస్ సూట్లు' హెర్మిస్, కొలంబస్ బృందాలు అంతరిక్ష యాత్ర చేపట్టే సమయానికి (అంటే 1990 ఆఖరు నాటికి) సిద్ధం కాగలవట.

ఈ స్పేస్ సూట్లు మానవుడికి, యంత్రానికి సరిపడే విధంగా చూసే బాధ్యత ఫ్రెంచి కంపెనీది కాగా, డేటా ప్రాసెసింగ్, కమ్యూనికేషన్ వ్యవస్థలను ఇటలీ కంపెనీ 'లాబెన్' పర్యవేక్షిస్తుంది.

ఈ స్పేస్ సూట్ల మన్నిక, పరీక్షకు సంబంధించిన పరికరాలను అందజేసే బాధ్యత స్పానిష్ కంపెనీ 'కాసా'ది.

వీటి మొదటి దశ అభివృద్ధికి 1989, 90 సంవత్సరాలకు గాను 210 లక్షల మార్కులను (జర్మన్ కరెన్సీ) యిప్పటికే కేటాయించారట కూడా.

---

చూపించే జ్ఞానం వారికి ఉండదు...."

ఇంతలో, దగ్గు తెర వచ్చింది పంచశూలానికి. స్టేజి పక్కకెళ్ళి, కొంత సేపు దగ్గి, గొంతు సవరించుకున్నాడు. తిరిగి ఉపన్యాసం పొడిగించాడు.

"నిరపరాధి అగ్ని పర్వతం లాంటి వాడు. ప్రళయం వంటి వాడు. ఏదో రోజున అగ్ని పర్వతంలా బద్దలవుతాడు. ప్రళయంలా విజృంభిస్తాడు.

25 సంవత్సరాల క్రితం తను చెయ్యని నేరానికి అపఖ్యాతి పాలయ్యాడు జోషీ. నెలల తరబడి పోలీసు కస్టడీలో ఉన్నాడు. ఒకరోజు జైలు శిక్షకూడా అనుభవించాడు. కాని, తను చెయ్యని నేరానికి శిక్ష అనుభవించడానికి అతని మనసు అంగీకరించ లేదు. వెంటనే, జైల్లోంచి పారిపోయాడు...."

మళ్ళీ దగ్గు తెర ముంచు కొచ్చింది. వేదిక చివర కెళ్ళి దగ్గ సాగాడు. ఓ కానిస్టేబుల్ మంచి నీళ్ళు తెచ్చి యిచ్చాడు. కొద్దిగా నీళ్ళు తాగాడు. అయినా దగ్గు ఆగలేదు. నోట్లోంచి రక్తపు చుక్కలు పడనారంభించాయి.

పరిస్థితిని అర్థం జేసుకున్నాడు మహేంద్ర. అతని దగ్గరకు వచ్చాడు. "తర్వాత ఉపన్యసించ వచ్చు. కాస్సేపు మీరు రెస్ట్ తీసుకోండి." అన్నాడు.

"సభికుల్ని నిరాశపరచడం భావ్యం కాదు. నా ఉపన్యాసాన్ని ఈ కాగితం మీద రాశాను. కాని, నా రైటింగ్ మీకు అర్థంకాదు. ఆడియన్స్‌లో నా మిత్రుడు జయరాజ్ ఉన్నాడు. అతన్ని స్టేజి మీదకు పిలిచి చదవ మనండి." అంటూ, చేతిలోని కాగితాన్ని మహేంద్రకిచ్చాడు పంచశూలమ్.

ఆ కాగితాన్ని తీసుకుని, మైక్ ముందుకు వచ్చాడు మహేంద్ర. "మిస్టర్ జయరాజ్! వెంటనే వేదిక మీదకు రావలసిందిగా కోరుతున్నాం" అన్నాడు.

ఆ పిలుపు వినే సరికి అపాద[illegible]కం కంపించి పోయ[illegible]

మళ్ళీ అవే మాటలు [illegible] అనౌన్స్ చ[illegible]

జయరాజ్ పక్కన కూర్చున్న యిద్దరు ముగ్గురు పరిచయస్తులు అతని వంక చూశారు.

వాళ్ళ దృష్టిని తప్పించుకో లేక పోయాడు. కుర్చీలోంచి లేచాడు. తడబడుతున్న అడుగులతో వేదిక మీదకు వెళ్ళాడు జయరాజ్.

"పంచశూలమ్ గారి ఆరోగ్యం బాగా లేదు. ఆయన ఉపన్యాసాన్ని మీరు చదవండి." అంటూ కాగితం అతని కిచ్చాడు మహేంద్ర.

నిలువెల్లా ఒణికి పోయాడు జయరాజ్. అతని చేతిలోని కాగితం 'డెత్ వారంట్'లా ఉంది. మృత్యు మందిరానికి సింహద్వారంలా కనిపించింది మైక్. భయపడుతూ, దీనంగా అబ్దుల్లా వంక చూశాడు.

మైక్ సవరించాలని ముందు కెళ్ళబోయాడు అబ్దుల్లా.

"ఆయన ఎత్తుకు సరిగ్గా ఉంది మైక్. దానిని కదపవద్దు. దగ్గరకు వెళ్ళొద్దు." అన్నాడు– పక్కనే ఉన్న సుభాష్.

అడుగు ముందుకు వెయ్యలేకపోయాడు అబ్దుల్లా.

అప్పటికే వేదిక మీద నుండి కిందికి దిగి, తన కారు వైపుకు బయలుదేరాడు పంచశూలమ్.

"మిస్టర్ జయరాజ్! చదవండి" హెచ్చరించాడు మహేంద్ర.

గత్యంతరం లేక పేపర్ వంక చూశాడు జయరాజ్. మినీ బాంబుల్లా కనిపించాయి అక్షరాలు. హైడ్రోజన్ బాంబులా అగుపించింది మైక్. వాటిని చూస్తుంటే స్పృహ తప్పిపోతున్నట్లయింది. పంచేంద్రియాలు నిద్రపోయాయి. కాని, సిక్స్త్ సెన్స్ పని చేస్తున్నది. పూనకం వచ్చినట్లు చదవనారంభించాడు.

"తనకు ద్రోహం చేసిన వాళ్ళెవరో జోషీకి తెలుసు. వాళ్ళంతా హాయిగా ఉన్నారు. కాని, అతను 25 సంవత్సరాలు అజ్ఞాతవాసం చేశాడు. తన కొడుకులు పెద్దవాళ్ళు కాగానే- ప్రతీకార జ్వాలలతో కార్యరంగంలోకి దుమికాడు.

ఢిల్లీ నుండి బయలుదేరిన సి. ఐ. డి. యిన్‌స్పెక్టర్ ఆలీషా- అర్ధాంతరంగా మరణించడానికి కారకుడు జోషీ.

మీనాక్షి కళ్ళు పొడిచేయమని ప్రేరేపించినవాడు జోషీ.

మోహన్ తల నరకబడటానికి బాధ్యుడు అతనే.

పరిమళ, విశాలాక్షి హత్యలకు కూడా అతనే కారకుడు.

ఇన్ని హత్యలకు బాధ్యుడైన జోషీ ఈనాడు మీ అందరి సమక్షంలో సన్మానం పొందాడు. కాని, అతనికి కావలసింది సన్మానం కాదు- అపరాధుల శవాలు...."

'ఢన్...'

మైక్‌లోంచి టైమ్‌బాంబ్ పేలింది.

జయరాజ్ తల తునాతునకలైపోయింది.

ఫొటో గ్రాఫర్లు కెమెరాలు క్లిక్‌మనిపించారు.

పత్రికా విలేఖరుల కలాలు పరుగులుతీశాయి

ప్రేక్షకులు హడలిపోయారు.

పోలీసువారు ఆశ్చర్యపోయారు.

ఐ. జి. ఆఫీసు ఆవరణలో- పబ్లిక్ మీటింగ్‌లో బాంబు పేలడమా?

హోం మినిస్టర్ సమక్షంలో- స్టేజి మీద ఓ మనిషి తునాతునకలు కావడమా??

నేరాలు అరికట్టవలసిన ఆఫీసులోనే నేరం జరగడమా???

దారుణం! మహా దారుణం!! ఘోరం! మహా ఘోరం!!

కనీ వినీ ఎరుగని దుర్ఘటన ప్రముఖుల కళ్ళ ముందే జరిగిపోయింది.

అంతా ఆశ్చర్య పోయారు! అదిరిపోయారు!! అయోమయ పరిస్థితిలో చాలాసేపు స్తంభించి పోయారు!!!

కాని, ఆదిత్య మహా మేధావి.

జయరాజ్ ఉపన్యాసం చదువుతున్నప్పుడే ఆలీషా వేషంలో ఉన్న సుభాష్ కోసం అటూ- యిటూ చూశాడు ఆదిత్య.

కాని, సుభాష్ జాడ తెలియలేదు!

తన సూదంటురాయి వంటి నేత్రాలతో పరిసరాలను పరిశీలించాడు.

పంచశూలమ్ స్పోర్ట్స్ కారు లేదు!!!

చుట్టూ కలయజూశాడు ఆదిత్య.

మదన్ మాయమైపోయాడు! ఊర్వశి, సోఫియాలు అదృశ్యమయిపోయారు!! గురూజీ, అబ్దుల్లాలు ఎగిరిపోయారు!!! తను అనుమానించిన వాళ్ళంతా పారిపోయారు!!!

"హర్రీ అప్.... క్విక్... అట్టాక్.... హంతకుల్ని వెంబడించండి.... క్విక్... హర్రీ అప్...." బిగ్గరగా అన్నాడు ఆదిత్య.

## 90

అంధకారం.

ఎటు చూసినా గాఢాంధకారం. అడుగు ముందు ఏమున్నదో కనిపించడంలేదు.

నిశ్శబ్దం.

భయంకరమైన నిశ్శబ్దం. లోకమంతా నిద్రపోతున్నంత నిశ్శబ్దంగా ఉంది.

కాళ్ళ మీద నుండి పురుగులో, పాములో కదిలి పోతున్నాయి. ఒళ్ళు గగుర్పొడుస్తోంది. గుండెలు దడ దడ లాడుతోన్నాయి. అయినా, సహిస్తూ, భరిస్తూ కొండ పక్క నిలుచున్నారు– ఊర్వశి, సోఫియాలు.

ఇంతలో –

దూరంలో మోటర్ సైకిల్ వస్తున్నట్లు హెడ్‌లైట్ కనిపించింది. కాని, అది కంటిన్యూగా వెలగడం లేదు.

క్షణం వెలిగి, పది క్షణాలు ఆగిపోతోంది. ఎక్కువగా చీకట్లోనే ముందుకు దూసుకు వస్తోంది ఆ మోటర్ సైకిల్.

"అది అబ్దుల్లా సైకిలే" అంది ఊర్వశి.

"అబ్దుల్లా అయితే నిర్భయంగా లైటు వేసుకు రావచ్చుగా!" అంది సోఫియా.

"నేరస్తులు వెలుతుర్ని చూడలేరు. ఎప్పుడూ చీకటినే ఆశ్రయించుకుని ఉంటారు. ఎన్నెన్నో నేరాలు చేసిన అపరాధి అబ్దుల్లా. పైగా మైక్‌లో టైమ్ బాంబ్ పెట్టాడు. అతని గురించి ఐ. జికి బాగా తెలుసు. అందుకే భయపడి, పారిపోయి వస్తున్నాడు– అతను అబ్దుల్లాయే."

"ఆ రాళ్ళ వరకు రానియ్. అతనో, కాదో తెలిసిపోతుంది."

రోడ్డుకు అడ్డంగా, చిందర వందరగా రాళ్ళు వేసి ఉంచారు ఊర్వశి, సోఫియాలు. వాటిని తప్పించుకుని ముందుకు రాలేదు మోటర్ సైకిల్. పద్మవ్యూహంలా ఉన్న ఆ రాళ్ళను దాటి రావాలంటే, వేగాన్ని తగ్గించాలి. సైకిల్‌ని నడిపించుకుంటూ రావాలి. లేదా, ఏక్సిడెంట్‌కు గురి అవుతుంది మోటర్ సైకిల్.

అప్పటికే ఆ మోటర్ సైకిల్ చాలా ముందుకు వచ్చింది. హెడ్‌లైట్ కాంతిలో– రోడ్డుకు అడ్డంగా ఉన్న రాళ్ళను చూసే ఉంటాడు దానిని నడుపుతున్న వ్యక్తి అయినా, వేగాన్ని తగ్గించ లేదు.

తన అనుమానాన్ని దృఢ పరచుకుంది ఊర్వశి. "సిస్టర్! ఆ మోటర్ సైకిల్ మీద వస్తున్న వాడు అబ్దుల్లాయే. సందేహం లేదు" అని, హేండ్ బ్యాగ్‌లోంచి రివాల్వర్ తీసింది.

అంత వరకూ ఆలోచిస్తూ నిలుచుంది సోఫియా. మోటర్ సైకిల్ నడకను బాగా గమనించింది. దాని మీద ఉన్నది సుభాష్, మదన్‌లు కారని నిశ్చయించుకుంది. "సిస్టర్! అతను అబ్దుల్లాయే!" తన నిశ్చయాన్ని కూడా చెప్పింది

రాళ్ళ దగ్గరకు వచ్చింది మోటర్ సైకిల్ షడన్ బ్రేక్ వేశాడు దానిని నడుపుతున్న వ్యక్తి మరుక్షణంలో నే ఏక్సిలేటర్ని రైజ్ చేసి, బ్రేక్ విడిచి పెట్టాడు

బంతిలా ఎగిరి అవతలి వైపుకు దుమికింది మోటర్ సైకిల్. వెంటనే ట్రిగ్గర్ నొక్కిందీ ఊర్వశి రివాల్వర్ పేలింది.

'ఢాం' అంటూ టైర్ బరస్టయింది! రంగుల రాట్నంలా సుడులు తిరిగి పోయింది సైకిల్!!!

బేలన్స్ తప్పి, రోడ్డు పక్క పుంతలో పడ్డాడు– నడుపుతున్న వ్యక్తి!!! టార్చి లైటు ముందుకు వేసింది సోఫియా. అబ్దుల్లాను స్పష్టంగా చూసింది.

'ధన్....' అవతలి నుండి రివాల్వర్ గర్జించింది

రాతి పక్కకు తప్పుకున్నారు– ఊర్వశి, సోఫియాలు.

"వాడు మహా క్రూరుడు ప్రాణాలతో ఉండ నివ్వకూడదు." అంది ఊర్వశి

"తీసెయ్ ప్రాణాలు." అంగీకరించింది సోఫియా

అంతలో నే మళ్ళీ రివాల్వర్ పేల్చాడు అబ్దుల్లా

రాతి కొండకు తగిలింది గుండు చిన్న రాయి పగిలి పైకెగిరింది. ఊర్వశి చెయ్యి పట్టుకుని పక్కకు తీసుకెళ్ళి పోయింది సోఫియా.

ఇంతలో –

ఎవరో ముందుకు పరగెత్తుతూన్నట్టు శబ్దం వినిపించింది

టార్చి వేసింది సోఫియా

పరుగెత్తుతున్న అబ్దుల్లా కాలికి గురి చూసి రివాల్వర్ కాల్చింది ఊర్వశి

బోర్లా పడ్డాడు అబ్దుల్లా అతని చేతిలోని రివాల్వర్ దూరంగా తూలింది

కాని, అతను ఆగలేదు కొద్దిగా ముందుకు పాకాడు ఒంటి కాలి మీద నిలుచున్నాడు గెంతుతూ పరుగెత్త సాగాడు

మళ్ళీ టార్చ్ వెలిగించింది సోఫియా

అతని రెండో కాలికి గురి చూసి రివాల్వర్ పేల్చింది ఊర్వశి గుండు అతని మోకాలు వెనక తగిలింది

"హే ఖుదా!" చిన్నగా అరిచాడు తనను తాను నిలదొక్కుకో లేకపోయాడు మళ్ళీ బోర్లా పడ్డాడు అబ్దుల్లా

కాని, టార్చి కాంతిలో తళతళ మెరుస్తున్న తన రివాల్వర్ కనిపించింది– నాలుగు మీటర్ల దూరంలో అతని కళ్ళు మిల–మిల మెరిశాయి

అతనిలోని రాక్షసుడు రెచ్చిపోయాడు కాళ్ళు బాధిస్తున్నా, రక్తం కారుతున్నా ప్రాణాలు పోతున్నా లెక్క చెయ్యకుండా– రోడ్డు మీద దేకుతూ ముందుకు సాగనారంభించాడు అబ్దుల్లా

టార్చి వెలుగుతూనే ఉంది

రోడ్డు మీద ఉన్న రివాల్వర్ చూసింది ఊర్వశి అబ్దుల్లాలోని రాక్షసుణ్ని పూహించుకుంది మెరుపులా ముందుకు పరుగెత్తింది

పాకుతూ రివాల్వర్‌ని సమీపించాడు అబ్దుల్లా దాన్ని అందుకోవాలని ఆశగా చెయ్యి ముందుకు చాపాడు

అదే సమయంలో అక్కడికి వచ్చింది ఊర్వశి. ఫుట్‌బాల్‌ని తన్నినట్టు కాలితో తన్నింది రివాల్వర్‌ని

ఎగిరి రోడ్డు పక్క పుంతలో పడింది రివాల్వర్

ఉక్రోషంతో, ఉన్మాదంతో రాక్షసునిలా హుంకరించాడు అబ్దుల్లా చటుక్కున ముందుకు పాకి ఆమె రెండో కాలు పట్టుకున్నాడు

పక్కకు తప్పుకోబోతున్న ఊర్వశి దభాలున కింద పడిపోయింది

బలంగా తన వైపు లాక్కున్నాడు అతను

ఉండ చుట్టుకుని అతని తల దగ్గరకు వచ్చింది ఆమె

"రాక్షసీ! నా మీదే ఎదురు తిరుగుతావా?" కోపంతో అరిచాడు

"నా విరోధుల్లో నువ్వే ప్రాణాలతో ఉన్నావ్ ఎమెల్యే దీపాదేవిని ఏరోడ్రోమ్‌లో కాల్చేశాను నీ లాకప్‌లో ఉన్న భీమరాజును- విషం సూది గుచ్చి చంపేశాను ఇహ, నువ్వొక్కడివే ఉన్నావ్ నిన్ను ముక్కలు ముక్కలు చేసి కాకులకు, గద్దలకు ఎగరేస్తాను" అంది ఒగురుస్తూ

"సువర్‌కీ బచ్చీ! నన్నే చంపుతావా?"

"నిన్ను చంపి నేను బతికుంటే, నీ భార్యా పిల్లల్ని కూడా చంపుతానురా బద్మాష్! "

అంతలో నే ఆమె గొంతు పట్టుకున్నాడు అతను

అరవబోయి, తల అతని వైపు తిప్పింది ఆమె మహాకాళిలా తయారయింది శక్తినంతా కూడగట్టుకుంది చటుక్కున అతని మణికట్టు మీద కరిచింది.

కెవ్వున అరిచాడు అబ్దుల్లా ఆమెను విడిచిపెట్టేశాడు బాధతో గిలగిల తన్నుకోనారంభించాడు

"థూ!"

నోట్లోకి వచ్చిన- అతని మణికట్టు మీది చర్మాన్ని అతని ముఖం మీదే ఊసింది ఊర్వశి

రక్తంతో ఆమె నోరంతా ఎర్రగా అయిపోయింది

అంత బాధలో నూ ఆమెను పట్టుకోవాలని, రెండో చెయ్యి ముందుకు చాపాడు అతను

మరుక్షణంలో నే-

మొల్లోంచి కత్తి తీసింది ఆమె రోడ్డు మీద పాకుతున్న అతని చేతి మీద బలంగా పొడిచింది

చేతిలోంచి క్రిందకు దిగి- రెండంగుళాలు, భూమిలోకి చొచ్చుకు పోయింది కత్తి

దిశలు దద్దరిల్లేటట్టు మరోమారు బిగ్గరగా అరవబోయాడు అబ్దుల్లా చటుక్కున- హేండ్ బ్యాగ్‌తో అతని నోరు నొక్కింది ఊర్వశి బాధతో, ఆవేదనతో, వూపిరి ఆడక ఉక్కిరిబిక్కిరైపోయాడు అతను

ఇంతలో పరుగెత్తుకుంటూ అక్కడికి వచ్చింది సోఫియా "మైగాడ్! నువ్వు ఆడదానివేనా? ఏమిటీ బ్రూటల్ యాక్ట్?" అంది

కొన్ని క్షణాలపాటు ఒగురుస్తూ నిలుచుంది ఊర్వశి ఐదారుసార్లు దీర్ఘంగా శ్వాస తీసుకుంది తనను తాను తమాయించుకుంది "ఎక్స్యూజ్మి సిస్టర్, ఇంతకంటే క్రూరంగా వ్యవహరిస్తాడు ఈ బ్రూట్ ఇతని దగ్గరే నేర్చుకున్నాను యిలాంటి బ్రూటల్ యాక్ట్స్ కూటికి గతిలేక పడుపు వృత్తి చేసే ఆడవాళ్ళను చిత్రహింసలు పెట్టాడు కసాయివాడిలా స్తనాలు కోశాడు తొడల మీద వాతలు పెట్టాడు"

"హారిబుల్ " ఊర్వశి చెబుతున్న మాటలు వినలేకపోయింది సోఫియా

"అంతేకాదు- ఆడ మగ భేదం లేకుండా, పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఒక్కర్ని బట్టలు విప్పించి, కొరడాతో కొట్టాడు మర్మావయవాల మీద ఆసిడ్స్ పోశాడు ఒకరి మలినాన్ని మరొకరి చేత తినిపించాడు సిస్టర్! ఇతను చేసిన ఘోరాలూ, దౌర్జన్యాలూ చెబితే వాంతి వస్తుంది ఇతన్ని ముక్కలు ముక్కలుగా ఖైమా చెయ్యాలి ఇలాంటి కసాయి వాడి మీద జాలిపడకూడదు, సిస్టర్!"

"దట్సాల్ రైట్ సగం చచ్చాడు ఆ బాధ అనుభవిస్తూ, కాస్సేపటికి పూర్తిగా చస్తాడు లేదా, అంకుల్ చంపుతారు కత్తి బైటకు తియ్- యితన్ని కారులో వేద్దాం" అంది సోఫియా

కాని, ఊర్వశి కసి తీరలేదు కత్తి బైటకు తీసింది శక్తి కొద్దీ రెండో చేతి మీద పొడిచింది

దిశలు దద్దరిల్లిపోయేటట్టు చావు కేక వేశాడు అబ్దుల్లా

(ఇంకా ఉంది)

## చైల్డ్ కేర్



పిల్లల ఆరోగ్యం గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు, వారిపట్ల తల్లిదండ్రులు చూపవలసిన శ్రద్ధ ఎలాంటిదో తెలియజెప్పే విజ్ఞానాత్మక సీరియల్‌ను దూరదర్శన్ వారు అందజేస్తున్నారు

గతంలో రెండు పంజాబీ అవార్డు చిత్రాలకు దర్శకత్వం వహించిన చిత్రార్థ ఈ సీరియల్‌కు దర్శకత్వం వహించారట. 13 భాగాల ఈ సీరియల్‌లో పిల్లలకు యివ్వవలసిన పౌష్టికాహారం గురించి, వారి అభివృద్ధిపట్ల తీసుకోవలసిన చర్యల గురించి చాలా సుదీర్ఘంగా పరిశోధించిన మీదట 'చైల్డ్ కేర్' అన్న ఈ సీరియల్‌ను నిర్మించారట. అనేకమంది తల్లిదండ్రులు యిటువంటి విజ్ఞానదాయకమైన సీరియల్స్‌ను అందించాలని పదే పదే చేసిన విజ్ఞప్తులు యిప్పుడు కార్యరూపం దాల్చాయి.

**జి. రామారావు, హైదరాబాదు.**

ప్రశ్న: ఎన్‌క్వయిరీ కమిషన్‌కు, కోర్టుకు తేడా వున్నదా? తెలియపర్చవలెను.

జవాబు: ఎన్‌క్వయిరీ కమిషన్‌కు, కోర్టుకు తేడా వున్నది. కోర్టు విచారణచేసి తీర్పు చెప్తుంది. ఎన్‌క్వయిరీ కమిషన్ తీర్పు చెప్పలేదు ఎన్‌క్వయిరీ కమిషన్‌ను ప్రభుత్వం నియమిస్తుంది. కమిషన్ రిపోర్టు పంపిస్తుంది. కమిషన్ యొక్క సిఫారసులు ప్రభుత్వం ఆమోదించ నక్కరలేదు. ఈ విషయం మీద 1988లో సుప్రీంకోర్టు తీర్పు చెప్పారు.

ఆ తీర్పు వివరాలు ఇవి:

మహారాష్ట్ర ప్రభుత్వం 1986 ఫిబ్రవరి 21వ తేదీన కమిషన్ ఆఫ్ ఎన్‌క్వయిరీగా బొంబాయి హైకోర్టు జడ్జి అయిన జస్టిస్ లెంటిన్‌ను నియమిస్తూ నోటిఫికేషన్ జారీచేశారు. కలుషితమైన గ్లిసెరాల్ ఇచ్చుట వలన బొంబాయిలోని జమ్‌షడిభాయ్ హాస్పిటల్‌లో జనవరి 22 నుండి ఫిబ్రవరి 7 తేదీలమధ్య 14 మంది పేషంట్లు మృతిచెందుట వలన విచారణ చెయ్యడానికి ఏకసభ్య కమిషన్‌ను ప్రభుత్వం నియమించారు. లెంటిన్ కమిషన్ యొక్క రిపోర్టును ప్రభుత్వం 1988 మార్చి 30 తేదీన విధానసభకు సమర్పించారు. కాని కమిషన్ అంటే కోర్టు అవునా కాదా అని వివాదం చెలరేగింది. 1987 జూన్ 23 తేదీన కమిషన్ యొక్క కార్యదర్శికి మాజీ ఆరోగ్యమంత్రి డాక్టర్ బలిరామ్‌మీద అబద్ధపు సాక్ష్యం చెప్పినందుకు కేసుపెట్టవలెనని కమిషన్ ఆదేశాలు జారీచేశారు. డాక్టర్ బలిరామ్‌నకు కూడా నోటీసు పంపించారు. కమిషన్ కార్యదర్శి జూలై 17 తేదీన ఛీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో భారతీయ శిక్షాస్మృతిలోని 193, 228 సెక్షన్ల క్రింద కేసు పెట్టారు. కాని అదే రోజున డాక్టర్ బలిరామ్ కూడా భారత రాజ్యాంగములోని 226 అధికరణ క్రింద కమిషన్‌కు అధికారంలేదని పేర్కొంటూ రిట్ పిటిషన్ పెట్టుకున్నాడు. జూలై 20 తేదీన మేజిస్ట్రేట్ వారెంట్ జారీచేశాడు.



# ప్రశ్నలు జవాబులు



అడ్వొకేట్

**బి. భాస్కరరావు**

ఎం. ఎ., ఎల్. ఎల్. బి.

హైకోర్టు డివిజన్‌బెంచ్ కూడా రిట్ పిటిషన్ కొట్టివేసింది. దీనిమీద డాక్టర్ బలిరామ్ సుప్రీంకోర్టుకు అప్పీలు పెట్టుకున్నాడు. సుప్రీంకోర్టు తీర్పు చెప్తూ కోర్టు అంటే ఖచ్చితమైన తీర్పు చెప్పగలిగిన సామర్థ్యం కలిగి వుండాలి అన్నారు. అంతేగాని న్యాయపరమైన పద్ధతి అనుసరిస్తూ, ప్రమాణం చెయ్యించడానికి అధికారం వున్నంత మాత్రాన అది కోర్టు కాజాలదు అని వివరించారు. కనుక క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లోని 195 సెక్షన్‌ప్రకారం కమిషన్ ఆఫ్ ఎన్‌క్వయిరీ కోర్టుకాదు. కాబట్టి ఎన్‌క్వయిరీ కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రొసెక్యూషన్ చెయ్యడానికి వీలులేదు. అని సుప్రీంకోర్టు తీర్పు చెప్పారు. ప్రభుత్వానికి సమాచారం అందివ్వడానికి ఎన్‌క్వయిరీ కమిషన్‌ను నియమిస్తారు కమిషన్ రిపోర్టు ఆధారంగా తదుపరి చర్య తీసుకుంటారు. కనుక కమిషన్ వాస్తవాలను కనుగొను సంఘముగాని పార్టీల యొక్క హక్కుల మీద తీర్పు ఇవ్వడానికి కమిషన్ నియమింపబడలేదు. కమిషన్ యొక్క సిఫారసులు ప్రభుత్వం ఆమోదించ నక్కరలేదు. చర్య కూడా తీసుకొనవలసిన అవసరం లేదు. న్యాయపరమైన పద్ధతి *అనుసరిస్తూ ప్రమాణం చెయ్యించడానికి అధికారం వున్నప్పటికీ కమిషన్ కోర్టుకాదు అంటూ సుప్రీంకోర్టు 1988లో తీర్పుచెప్పారు.

సత్యానందకుమార్...

ప్రశ్న : మా నాన్నగారు రిటైర్ అయ్యారు. మా నాన్నగారికి మరొకామెతో అక్రమ సంబంధం వలన ఓ పాప పుట్టింది. మళ్లీ ఇప్పుడు ఆమె గర్భవతి. ఈసారి మగ పిల్లాడు పుడితే ఆమెకు మా యింటిలో వాటా అడిగే హక్కు వుంటుందా?

జవాబు : మీరు కూపన్ నింపి పంపలేదు. మీ అడ్రస్ రాయలేదు. మీ పూర్తి అడ్రస్‌తో ప్రశ్న పంపండి. రిటైరైన మీ తండ్రి మొదటి భార్య (మీ తల్లి) బ్రతికి వున్నదా? మీ తండ్రికి రెండవ భార్యతో వివాహము అయినదో లేదో కూడా నిర్ధారణ చేసుకొని రాయండి. కవరులో సమాధానం పంపడం జరుగదు. కూపన్ నింపి పత్రికకు పంపండి. దానిసమాధానంపత్రికలోప్రచురింపబడుతుంది.

(సొంత కవర్‌లు పంపవద్దని పాఠకులకు మనవి-ఎడిటర్)

కూపన్

ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రశ్న పంపినవారి పేరు........................................

పూర్తి చిరునామా..................................................

.......................... పిన్ కోడ్..................................

# ధనం న మూలమ్



## ఎమ్.వి.వి. సత్యనారాయణ

**చీ**మ చిటుక్కుమంటే వినిపించే నిశ్శబ్దం. మందుల వాసన. తెల్లటి యూనిఫాంస్‌లో నర్సులూ, వార్డ్‌బాయ్‌లూ వేస్తున్న మెత్తటి అడుగుల చప్పుడూ, ఎక్కడో శస్త్రచికిత్సా పరికరాల గలగల చప్పుడూ – ఇవన్నీ చీమ చిటుక్కుమంటే అయ్యే చప్పుడుకంటె కొద్దోగొప్పో తక్కువే –

డా. గంగాధర్ నవ్వుకున్నాడు. ఆ నవ్వులో సంతోషంలేదు. ఆర్తి వుంది. ఆపరేషన్ థియేటర్‌లో ప్రవేశించే అర్హత తనకులేదు. ఆపరేషన్ చేయబోయేది తన అక్కయ్యకే! బంధువులున్న థియేటర్లోకి వుద్యోగులను రానివ్వరు. ఆసుపత్రి నియమాల్లో అదీ ఒకటి!

అయినా అక్కయ్యకు 'ఓవరీ'మీద ఆపరేషన్ చేస్తుంటేమాత్రం తాను ఎలా వెళ్ళగలడు? తనకు తల్లి ఎంత బాగా గుర్తుందో అక్కయ్య కూడా అదే హృదయంమీద అంతే స్పందనతో గుర్తుండిపోయే ప్రాణి!

ఎలిమెంటరీ స్కూల్లో చదువుకునేటప్పటి నుండీ బయటి ప్రపంచంలో తనను అక్కయ్యే తల్లిలాగా కాపాడుకుంటూ వచ్చేది.

అలాంటి అక్కయ్య ఇప్పుడే కొన్నే కొన్ని క్షణాలక్రితం స్ట్రెచ్చర్‌మీద పడుకుని ఆపరేషన్ థియేటర్‌లోకి సాగిపోయింది. ఆకుపచ్చరంగు వస్త్రంచాటున అక్కయ్య శరీరం వడిలిపోయిన తోటకూర కాడలాగావుంది. అయినప్పటికీ మొహంలో కళ.

అక్కయ్య మొహాన ఎప్పుడూ అర్ధరూపాయి బిళ్ళ

అంత ఎర్రటి బొట్టు!

ఆపరేషన్ థియేటర్ గుమ్మంవరకూ స్ట్రెచ్చర్‌తో బాటు అడుగులువేశాడు డా. గంగాధర్. ఆకుపచ్చరంగు వస్త్రం చాటునుండి అక్కయ్య తనచేతిని చాపింది.

తన రెండు చేతులతో అక్కయ్య చేతిని అందుకున్నాడు డా. గంగాధర్.

"భయపడుతున్నావా గంగా?" అంది అక్కయ్య.

డా. గంగాధర్ మెడిసిన్ చదివేటప్పుడూ, హౌస్‌సర్జన్ చేసేటప్పుడూ ఎందరో రోగులను చూశాడు. లెక్కపెట్టడానికి సాధ్యంకానన్ని రోగాలను చూశాడు. మనిషి ఎంత సౌఖ్యంగా బ్రతకగలడో మరెంత నరకం అనుభవించగలడో కూడా బేరీజు వేసుకున్నాడు.

అవన్నీ ఒక ఎత్తు! అక్కయ్యకు జరిగే ఆపరేషన్ మరోయెత్తు! పిరికితనం అంటే ఏమిటో తొలిసారిగా డా గంగాధర్‌కి అనుభవంలోకి వస్తోంది.

నిజమే! అక్కయ్య చెప్పినట్లు తాను నిజంగానే భయపడుతున్నాడు.

మాటరాక కనురెప్పలు టపటలాడించి మొహం ప్రక్కకు తిప్పుకున్నాడు.

చేతోతో మృదువుగా వ్రేళ్ళు లాగింది అక్కయ్య.

"ఒరేయ్ భయపడక! ఒక ఏడాది తర్వాత నీ చేతుల్లో బంగారు మేనల్లుడిని వుంచుతాను! వాడిని కూడా నువ్వే డాక్టర్‌ను చెయ్యాలిరా!"

"చేస్తానక్కయ్యా! తప్పకుండా డాక్టర్‌ను తయారుచేస్తానక్కయ్యా! నీ చేతుల్లోంచి ఎదిగి ఎదిగి ఈ బక్కవాడు ఒక డాక్టరయినట్లే నీ కడుపులో పడిన నలుసును కూడా ఒక ఎం.డి.ని చేస్తానక్కయ్యా! ఆఁ! చేస్తాను!"

మనసుకూ వాచకానికీ లంగరందలేదు. అయినా అతడి మనసులో చెలరేగుతూన్న ప్రకంపనను అర్థం చేసుకుంది అక్కయ్య. ఆమె మొహంలోకి కొత్తకళ జతకలసింది. ఎర్రటి బొట్టుమీద ఆ కొత్తకళ మిలమిలలాడింది.

మనసూ మనసూ మాట్లాడుకుంటూంటే నోటికి పనితగ్గిపోతుంది.

ఛీఫ్ అతడి భుజంతట్టేవరకూ యింకా స్ట్రెచ్చర్ అక్కడేవున్నట్టు భ్రమపడ్డాడు డా. గంగాధర్. థియేటర్‌లోకి వెళ్ళిపోయింది స్ట్రెచ్చర్. ఛీఫ్ మరోసారి అతడి భుజంతట్టి స్ట్రెచ్చర్ వెళ్ళిన వైపు అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయాడు.

పిల్లలు పుట్టడానికి అంతంలో వీర్యకణం సంయోగపడటం ఒక్కటే కారణమైతే, పిల్లలు పుట్టకపోవడానికి సవాలక్ష కారణాలుంటాయి. వాటిలో ఒక్క కారణమే అక్కయ్యపాలిట పెద్ద దోషమైకూర్చుంది.

డా. గంగాధర్ గోడకి చేరగిలపడి తలవాల్చాడు.

నడవాలో గుండ్రటి ... దానికి చేరగిలపడి నిలబడ్డాడు బావగారు. ఆపరేషన్‌కి సిద్ధపడబోతూన్న అతడి ప్రాణానికి వెచ్చటం కోసాల్లో వాళ్ళిద్దరూ హృదయానికి బాగా దగ్గరకు వచ్చినవాళ్ళు.

డా. గంగాధర్ అతనివైపు నడిచాడు.

బావగారి చేతిని ఆప్యాయంగా అందుకున్నాడు డా. గంగాధర్.

అక్కయ్య తనను అంత ప్రేమగా చూసుకోవడానికి బావగారి సహకారం కూడా పూర్తిగావుంది. అసలే డా. గంగాధర్ తల్లీ తండ్రి మధ్యతరగతి మనుషులు. డా. గంగాధర్ యింటికి పెద్దవాడు. అతడికంటె పెద్దది శశికళ. మగవాళ్ళలో డా. గంగాధర్ పెద్దవాడు. డా. గంగాధర్ తరువాత ఇద్దరు మగవాళ్ళు.

అక్కయ్య పెళ్ళీ, తమ్ముళ్ళ చదువు సంధ్యలూ డా. గంగాధర్‌మీదనే పడిపోయాయి. తన చదువు సంధ్యలు చక్కబెట్టుకుంటూనే ఇంటి వ్యవహారాలను చక్కబెట్టుకుంటూ వచ్చాడు డా గంగాధర్.

తనకు అందుబాటులో వున్నవ్యక్తితో శశికళ పెళ్ళి జరిపించాడు.

హౌస్‌సర్జన్ పూర్తయాక ఒక సివిల్ అసిస్టెంట్ సర్జన్ వద్ద డాక్టర్‌గా చేరాడు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ చాల మంచివాడు చక్కటి ప్రాక్టీసున్నవాడూనూ. డా. గంగాధర్‌కి బాగానే డబ్బు ముట్టచెప్పేవాడు.

తమ్ముళ్ళ చదువులు గట్టెక్కి వాళ్ళిద్దరూ గవర్నమెంట్ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు

"తమ్ముడూ! పెళ్ళిచేసుకోరా!" అంది శశికళ ఒకనాడు.

సంక్రాంతిపండుగకు అక్కనూ బావనూ యింటికి తీసుకువచ్చాడు డా. గంగాధర్.

డా. గంగాధర్ చాలసేపటివరకూ మాట్లాడలేదు

"ఆదాయం చాలదనేనా నీ బెంగ?" అంది అక్కయ్య తిరిగి.

"ఎందుకు చాలదక్కయ్యా! మనమేమైనా బంగారం మింగుతామా? నా వుద్దేశ్యంలో యిప్పుడప్పుడే పెళ్ళిచేసుకోవాలనిలేదు" అన్నాడు డా. గంగాధర్.

"గంగా! నీ నెత్తిమీది బాధ్యతలు తప్పుకున్నాయి కదా. ఇకనైనా నువ్వొక యింటివాడివైతే చూచి సంతోషించాలనుందిరా!"

"నాకింకా చదువుకోవాలనుందక్కయ్యా "

"చదువా! ఇంకా ఏం చదువుతావు?"

"పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయాలనుంది "

"ఎందుకు? ఈ చదువు చాలదనా?"

డా. గంగాధర్ నవ్వి వూరుకున్నాడు విద్య దాహం అలాంటిది. కొంత మందికి సులువుగా దాహం తీరుతుంది. సులువుగా దాహం తీరనివారి కోవలోకి

## పెద్దల చమత్కారాలు

### "మాసం మాసం"


ఏమిటోయ్- ఆ పత్రిక ఏ నాడూ సరిగా రాదు- అని అడిగాడు ఒకతను తన మిత్రుణ్ణి

పోన్లేద్దూ ఆడవాళ్ళ మాస పత్రిక కదా! ప్రతి నెలా ఖచ్చితంగా ఒకే తేదీకి ఎలా వస్తుంది? అన్నాడు.

### జాంగ్రీలు

అనాథ శరణాలయంలో కొందరు పిల్లలు పెరిగి పెద్ద వాళ్ళయ్యారు. స్వయం ఉపాధి వృత్తుల్లో శిక్షణ ఇచ్చాక వాళ్ళందర్నీ బయటకు పంపిస్తూ శరణాలయం అధికారి- ఇన్నాళ్ళూ నాలుగు గోడల మధ్యా వున్నారు ఇప్పుడు బయటి ప్రపంచంలోకి వెళ్తున్నారు జాగ్రత్తగా వుండండి వయసులో వున్నారు డబ్బు ఆశచూపి చాలా మంది మీ బ్రతుకులతో ఆడుకుంటారు పెళ్ళి చేసుకుంటామని మోసగిస్తారు- అని హెచ్చరించాడు.

అమ్మాయిలందరూ ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు.



ఒక అమ్మాయి ధైర్యం చేసి అడిగింది- డబ్బు ఆశ చూపే వాళ్ళు కూడా వుంటారాసార్ అని.

అవును అని చెప్పాడు ఆ అధికారి.

కాని మా వార్డెన్ మమ్మల్ని బెడ్‌రూమ్‌లోకి తీసుకెళ్ళాక రెండు జాంగ్రీలు మాత్రమే ఇచ్చేవారు- అంది ఆ అమ్మాయి.

శరణాలయం అధికారి నోరెత్తితే ఒట్టు.

### రంగు

ఒక అమ్మాయికి రాగి రంగు జుట్టు గల అబ్బాయి పుట్టాడు.

ఈ అబ్బాయి తండ్రి జుట్టు రంగు ఎరుపా? అని అడిగింది నర్స్

ఏమో ఎలా చెప్తాం. చీకట్లో చూశానంది ఆ అమ్మాయి

ప్రయాగ

## క్రీడారంగం క్విజ్

(1) మార్టినా, క్రిస్ ఎవర్ట్‌లను ఒకే టోర్నమెంట్‌లో వరుసగా ఓడించడం అంత సులభం కాదు. దీనిని ముగ్గురు సాధించగలిగారు. ఎవరెవరు?

(2) ఒక టెస్ట్ మ్యాచ్ ఆడుతూ, అదే టెస్ట్‌లో అంపైరింగ్ చేసిన క్రికెటర్ ఎవరు?

(3) 'బ్రిటిష్ ఎంపైర్ గేమ్స్'ని ప్రస్తుతం ఏ పేరుతో పిలుస్తున్నారు?

(4) "రన్నింగ్ ఇన్‌టు హండ్రెడ్స్" అనే పుస్తకం రచించిన ప్రముఖ బ్యాట్స్‌మాన్ ఎవరు?

(5) 'వర్టికల్ మరథాన్' అంటే ఏమిటి?

(6) 'హిక్కియాష్' అనే నిక్‌నేమ్ ఎవరికుంది?

(7) మహమ్మద్ అజారుద్దీన్‌కు ఉన్న రెండు వరల్డ్ రికార్డ్స్ ఏమిటి?

(8) బోర్గ్, విలాండర్, ఇవాన్‌లెండిల్ ఈ ముగ్గురు టెన్నిస్ క్రీడాకారులకు ఉన్న పోలిక ఏమిటి?

(9) ఈ సంవత్సరం వింబుల్డన్‌లో రెండు టైటిల్స్ సాధించిన దెవరు?

(10) వింబుల్డన్‌లో అత్యధిక మ్యాచ్‌లు గెలుచుకొన్న మహిళ ఎవరు?

(జవాబులు ఈ సంచికలోనే) —వీరజైకిరణ్

వేరాడు డా గంగాధర్

డిప్లొమాలకు అప్లయ్ చేశాడు న్కిన్ డిబెస బోరొచ్చింది ఆ రంగం డాక్టర్ గంగాధర్‌కి యిష్టం లేదు అయినప్పటికీ టెస్ట్ రాసి మెరిట్‌లో కొట్టుకు వచ్చిన సీట్లలో తనకంటూ కేటాయించిన సీటది అది వదులుకుంటే ఎలా!

డిప్లొమా చేయడం ప్రారంభించాడు

ఆయనకి కావలసింది సర్జికల్ సైడ్ డిప్లొమా

కేటాయించబడింది మెడికల్ సైడ్ డిప్లొమా. డిప్లొమా చేస్తున్నాడన్న మాటే కాని కావలసినంత అసంతృప్తి చోటు చేసుకుంది మెదడులో.మరో వైపు ఏదో చేస్తున్న సంతృప్తి! ఆ మాటకి వస్తే మెడిసిన్ ఎంట్రన్స్ పరీక్ష లప్పటి నుండీ విద్యాదాహం తీర్చుకోవడంతో అసంతృప్తి ప్రారంభమయింది

ఎంట్రన్స్ పరీక్షలు రాసేటప్పుడు కోచింగ్ ఫీజులు కట్టుకోవడం ప్రయాణం ఖర్చులు తట్టుకోవడం– ఇవన్నీ కష్టం కాలేదు. యాప్టిట్యూడ్ టెస్టులో తన ప్రక్కగా పడిన అమ్మాయి తనను డిస్టర్బ్ చేయకుండా వుండి వుంటే మరింత మంచి రాంక్ వచ్చేది

డబ్బు ఖర్చయితే అయింది కాని మంచి రాంక్ వచ్చింది కాదు

కేవలం అయిదే అయిదు మార్కుల్లో తనకో ముదనష్టపు రాంక్ సమాధానపడి పోయింది. లేకపోతే-తనవల్ల మంచి రాంక్ తెచ్చుకోగలిగిన ఆదే పరీక్ష హాలు అమ్మాయి తనకంటే సులువుగా ముందు సీటు సంపాదించుకుంది

డా గంగాధర్ శాయశక్తులా తిరిగితేనే కాని మెడిసిన్ సీటు లభించింది కాదు. అప్పటికి క్లాస్ పని ప్రారంభమై పోయింది ఆ అమ్మాయి నోట్సు సాయం చేస్తేనే కాని తనసాటి మెడికోస్‌ను అందుకోలేక పోయాడు డా గంగాధర్

రాగింగ్‌లో సీనియర్స్ అతడిని నోట్స్ విషయంలో ఏడిపించారు కూడా! అసంతృప్తితోనే మొదటి సంవత్సరం గడిచిపోయింది మొదటి సంవత్సరం మార్కులు బాగానే తెచ్చుకున్నా రెండో సంవత్సరం మెడికల్ కాలేజీ మారిపోవలసి వచ్చింది.

ఉద్యోగరీత్యా తండ్రి మరో వూరు బదిలీ అయాడు

మెడికల్ కాలేజీ మార్చమని పట్టుబట్టాడు తండ్రి పోనీ ఆయనకి మెడికల్ కాలేజీ వున్న వూరు బదిలీ అయిందా అంటే అదీలేదు. గంగాధర్ ఎక్కడైనా హాస్టల్‌లో వుండి భోజనం చేయవలసిన వాడే.

అయినా సరే మెడికల్ కాలేజ్ మారిపోక తప్పలేదు గంగాధర్‌కి.

డబ్బు వుండి కూడా తీర్చలేని అసంతృప్తి మరొకటి తటస్థించింది గంగాధర్‌కి. ట్రాన్స్‌ఫరయి వెళ్ళిపోతుంటే మెయిల్ వద్దకు పరుగెత్తుకుంటూ వచ్చింది పరీక్షహాలమ్మాయి ఆమె కళ్ళలో తడి!

"మీరు వెళ్ళిపోవడం నాకిష్టం లేదు!" అందా అమ్మాయి.

"ఏం? ఎందుకిష్టం లేదు!" అడిగాడు గంగాధర్.

కంపార్ట్‌మెంట్ కిటికీ చువ్వలు పట్టుకున్న ఆమె చేతివ్రేళ్ళు వణికాయి ఆమె మొహం నిండా చిరు చెమటలు కమ్మాయి ఆమె పెదిమలల్లాడాయి. నిండా ఇరవై సంవత్సరాలు లేని ఆ అమ్మాయికి తన మీద అంత అభిమానం పుట్టుకు రావడానికి కారణం ఏమిటి?

అదేమిటో గంగాధర్‌కి అర్థమయేటప్పటికి మెయిలు కదిలింది.

"నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను!" అందామె కంగారుగా.

మెయిలు మరింత కంగారుగా పరుగు ప్రారంభించింది. గంగాధర్‌కి ముచ్చెమటలు పోశాయి. తనను ఒక ఆడపిల్ల ప్రేమించింది. తనను కూడా ఒక ఆడపిల్ల ప్రేమిస్తోంది.ప్రేమా దోమా తెలియనిదల్లా తనకు మాత్రమే!

ఆమె బాగా డబ్బున్నవాళ్ల పిల్ల అయినా ఆమెతో సరిసమానంగా డబ్బులేని తనను ప్రేమిస్తోంది. డబ్బుతో కొనలేనిది ప్రేమ ఒక్కటే. ఆమెను తాను కూడా ప్రేమిస్తున్నట్టు చెప్పి వుండవలసింది. ఏం చెబుతాడు?

మెయిలు ప్లాట్‌ఫాం దాటింది. ఆమె మెయిలు వెంట పరుగెత్తుకుంటూ రావడానికి ఇది సినిమా కాదు. వాస్తవ జీవితం! ఆమెతో తరువాతి జీవితంలో టెలిఫోన్‌లో మాట్లాడాడు. ఆమె మెడిసిన్ యింకా పూర్తి కాక ముందే పెళ్ళి కూడా చేసుకుంది. డా. గంగాధర్ జీవితంలో ఆమెతో మెయిలు వద్ద మాట్లాడలేక పోవడం అతడికి తరువాతి జీవితంలో తీరని అసంతృప్తులలో ముఖ్యమైనదిగా మిగిలిపోగలదని వూహించలేక పోయాడు

కొత్త మెడికల్ కాలేజీలో చదువు సాగుతోందన్న మాటే కాని తమ్ముళ్ల చదువులు ఎలా వున్నాయో వాళ్ళు కూడా తనకు లాగానే బాగా చదువుకుని బాగుపడతారో లేదనే అసంతృప్తి వేధిస్తూ వచ్చింది. సెలవుల్లో యింటికి వచ్చినప్పుడు అక్కయ్య దగ్గర మనసువిప్పి చెప్పుకునేవాడు

"అన్నింటికీ పరిష్కారం కాలమే చూపిస్తుంది. త్వరగా భవిష్యత్తులోకి ఎదిగి పోవాలనీ, తాను వూహించిందే జరిగితీరాలని కోరుకోవడం మన తొందరపాటు తప్ప వేరే ఏమీ కాదు నీ డ్యూటీ నువ్వు చెయ్! అంతే జరగబోయే దాని గురించి చింతించి ప్రయోజనం ఏమిటి" అంది అక్కయ్య

అక్కయ్యకు పెళ్ళి సంబంధాలు వస్తున్నాయి. సంబంధం యింకా ఏడాదికి నిశ్చయమవుతుందనగా నాన్నగారు రిటైరయిపోయారు. ఒక్క అమ్మాయికయినా పెళ్ళి చేయలేక పోయాననే దిగులు ఆయనను బాగా కుంగదీసింది

ఆడపిల్లలకు సాంప్రదాయంగా పెళ్ళి చేయాలంటే డబ్బుతోనే పని అని గంగాధర్‌కి నిర్ద్వంద్వంగా అర్థమై పోయింది చిన్న పార్ట్‌టైం ఉద్యోగం చూచుకుంటేనే కాని ఆర్థికంగా తండ్రికి సహాయపడలేనని అర్థం చేసుకున్నాడు

దానితో ఫోర్త్ ఇయర్‌లో అనేక మంది మెడికోలకంటె వెనక పడ్డాడు ఎంత మెరిట్‌తో పాసవాలనుకున్నాడో అంత వెనకబడి పోవలసి వచ్చింది

కొత్త కోణంలో పాత అసంతృప్తి తిరిగి విజృంభించింది.

అక్కయ్య దగ్గర తమ్ముడు ఏదో సందర్భంలో బయట పడ్డాడు.

"ఎందుకురా, మానెయ్! నువ్వు పార్ట్‌టైం జాబ్ చేసి మెడిసిన్ చెడగొట్టు కుంటావా! అసలు నీకు ఇలాంటి సలహాలు ఎవర్రా యిచ్చేది?" తిట్టింది అక్కయ్య.

డా. గంగాధర్ తన వూహల్లోంచి బయట పడ్డాడు.

ఆపరేషన్ థియేటర్ లోంచి నర్స్ బయటపడింది స్ప్రింగ్ తలుపు ఆమె వెనుకగా బలంగా మూసుకుంది నర్స్ చెమటలు కక్కుతూ బయటికి పరుగెత్తింది. డా. గంగాధర్ కంగారు పడ్డాడు. నర్స్ అతడిని దాటి వెళ్ళిపోతోంది

అక్కయ్యకు ఆపరేషన్ విజయవంత మవుతుందా! నర్స్ ఎందుకంత కంగారుగా పరుగులు తీసింది ఆమెను ఆపి అడగటమా మానడమా? ఆపి అడిగితే ఆమె విధి నిర్వహణలో తాను అటంకం కలిగించి నట్టవుతుందేమో!

డా. గంగాధర్‌కి అసంతృప్తిగా వుంది తాను అంతో యింతో నైపుణ్యం వున్న వైద్యుడే!పామరుడిలాగా థియేటర్ బయట నిలబడిపోయి కంగారుపడటంలో అర్థం లేదు. థియేటర్ లో పలికి బయల్దేర బోయాడు.

నర్స్ తిరిగి ఆయనను రాచుకుంటూ సెలైన్ బాటిల్స్‌తో థియేటర్‌లో ప్రవేశించింది డా. గంగాధర్‌ను క్షమించమన్నట్టు చూచి తలుపు మూసేసింది

నర్స్ చూచిన చూపుతో డా గంగాదర్ యిక ముందుకు అడుగు వేయలేక పోయాడు ఉన్నచో టనే నిలబడి పోయ్యాడు

పెళ్ళయి అయిదేళ్ళయినా అక్కయ్యకు పిల్లలు పుట్టలేదు

ప్రయత్న లోపానికి డబ్బు ఒక సమస్య కానే కాలేదు. ఎంతో డబ్బు ఖర్చయింది అయినా ఫలితం లేకపోయింది ఓవరీలో అండోత్పత్తి జరగడం లేదని వైద్య పరీక్షలో తేలింది మానవ శరీరంలో వినాళ గ్రంథులకు అతి ముఖ్యమైన స్థానం వుంది గుండె కంటె, కాలేయం కంటె, మూత్ర పిండాల కంటె వినాళ గ్రంథులు స్రవించే హార్మోన్లకు జీవ రసాయన ప్రక్రియలో ఒక ప్రముఖ స్థానమే వుంది.

అక్కయ్యకు ఓవరీమీది వినాళ గ్రంథిని చురుకు పరచాలి చురుకు పరచాలంటే ఓవరీమీది వినాళ గ్రంథినీ, అవసరమైతే ఓవరీని శస్త్ర చికిత్సకు గురి చేయవలసి వస్తుంది శరీరంలో, ప్రతిఘటనకు సిద్ధపడేముందు వినాళ గ్రంథిలోంచి హార్మోన్ బయటకు స్రవించి అందుకు తగిన శక్తిని సమీకరిస్తుంది

అక్కయ్యను ఆపరేషన్ చేయించుకోవడానికి ఎవరూ సిద్ధపరచ నక్కర లేకపోయింది అక్కయ్యే సిద్ధపడింది

"పిల్లలు లేని బతుకు ఏం బతుకురా గంగా!" అనేది

డా గంగాధర్‌లో మరో అసంతృప్తి జ్వాల రగిలింది ఎంతో కష్టపడి అక్కయ్యకు పెళ్ళి జరిపించారు పిల్లలు పుట్టని బతుకు వ్యర్థమైన బతుకుగా అక్కయ్య భావిస్తోంది ఛీ! ఛీ! ఎంత దారుణమైన పరిస్థితి!

అక్కయ్యను అసంతృప్తి కెరటం తాకిడి నుండి మరలించడానికి డా గంగాధర్ చేయని ప్రయత్నం లేదు

ప్రాక్టీస్ మీద డబ్బు వచ్చి పడ్తోంది. ఎం. బి. బి ఎస్ గట్టెక్కిపోయినా ఎం. డి. అయినా మంచి రాంక్ సంపాదించుకోవా లనుకున్నా డాయన ఎం డి. ఎంట్రన్స్ చదువుతూండగానే అక్కయ్య వ్యవహారం ఆయన భుజాల మీద పడింది.

ప్రయత్నాల మధ్యనే అసంతృప్తిగా ఎంట్రన్స్ పరీక్ష చదువు కొనసాగింది. ఎంట్రన్స్ పరీక్ష రాసేరోజునే వైద్య పరిశోధన నిర్ధారణ జరిగింది.

చాలా తక్కువ మంది స్త్రీలలో మాత్రమే అంద

విసర్జన జరగదు.

శశికళ కూడా అరుదైన పేషెంట్ అయి కూర్చుంది. అరుదైన సమస్యకు అరుదైన పరిష్కారం సాధించడం కష్టమైన ప్రక్రియే అవును.

ఎంట్రన్స్ పరీక్ష రాస్తున్నాడన్న మాటేకాని మనసు మనసులో లేదు. బిట్స్‌కి టిక్స్ పెడ్తుంటే కూడా పూర్తి మనసు పెట్టలేక పోయాడు. సరయిన సమాధానాలు తెలిసి కూడా అవధానం కేంద్రీకరించలేక రెండు బిట్స్‌కి తప్పు చుక్కలు పెట్టాడు. వాటిని మార్చి అసలు సమాధానాలకు టిక్స్ పెట్టాలంటే మైనస్ మార్కులకు తలొగ్గాలి.

తన భవిష్యత్తేమిటో అప్పుడే అర్థమై పోయింది. డా. గంగాధర్‌కి.

తాను తప్పు చేసిన రెండు బిట్స్ ఎంత బుద్ధిహీనుడు కూడా తప్పు చేయడు. తనకు ఖచ్చితంగా తక్కువ రాంక్ వస్తుంది.

జీవితంలో అసంతృప్తి జ్వాల యింకా తనను విడిచిపెట్టలేదు.

ఉద్యోగం చేసే డాక్టర్లకు కోటా ప్రకారం ఆరు పాయింట్ ఏడు శాతం ఎం. డి. సీట్లు కేటాయించారు. తనతో బాటు రాసిన వృత్తి వైద్యులు చాలా మందే వున్నారు. వారికి తనకంటె సీట్లు వచ్చే అవకాశాలు హెచ్చుగా వున్నాయి. ఉంటాయి కూడా!

పరీక్ష రాసి అసంతృప్తిగా యింటికి తిరిగి వచ్చాడు.

ఎంత డబ్బువుండి ఎన్ని అవకాశాలు సంపాదించుకుని ఎంత కష్టపడి చదివితే మాత్రం ఏముంది? తనకు ఎం. డి. సీటు రాదుగాక రాదు.

ఛీఫ్ సర్జన్ తన అక్కయ్యకు రాసిన డయాగ్నసిస్ రిపోర్ట్ చదివాడు డా. గంగాధర్. అరుదైన పరిష్కారమే అయినా అది తన చేతుల్లోంచి తప్పించుకు పోయిన పరిష్కారం కానేకాదు.

డబ్బు వెదజల్లి మందులు కొని అక్కయ్యకు పరీక్షల ఏర్పాటు చేయించాడు. బావగారు కూడా యథాశక్తి తోడ్పడ్డాడు.

అక్కయ్య మీద పరీక్షలు ఇంకా ఒక కొలిక్కి రాలేదు కాని ఎంట్రన్స్ పరీక్షా ఫలితాలు వచ్చేశాయి. డా. గంగాధర్ ఊహించినంత పనీ అయింది. తనకంటె రెండే మార్కులు ఎక్కువ వచ్చిన వాడికి చివరి సీటు అంటే ఆరో సీటు దాఖలు పడిపోయింది. రెండు తప్పు బిట్లు రెండు మార్కులను కబళించడమే కాకుండా ఏకంగా ఎం. డి. సీటుకే ఎసరు పెట్టాయి.

అసంతృప్తి కూపంలో మునిగి పోయాడు డా. గంగాధర్.

తాను ఎంత ప్రయత్నిస్తే ఏముంది! అవకాశం అందినట్టే అంది చేజారిపోతుంటే ఒక మానవ ప్రయత్నానికి విలువేముంది? ఇప్పుడేం చేయాలి?

అక్కయ్య మీద పరీక్షలు జరిపిన ఛీఫ్ సర్జన్ ఆయన బాధను గమనించాడు. ఎం. డి. సీట్లు ఆరు కాదు, ఏడు అవుతాయని తెలియ చెప్పారు. ఆరూ పాయింట్ ఏడు శాతం అంటే ఏడు సీట్లుగా పరిగణించుకోవలసి వుంది.

ఆయన మాట నిజమే!

పాయింట్ ఏడు శాతం చొప్పున ఎం. డి. సీట్ తనవరకూ రావాలి. ఏడో సీట్ కేటాయించడం అంటూ జరిగితే తనకు తప్ప వేరెవరికీ కేటాయించడానికి లేదు– అని ఉదహరిస్తూ యూనివర్శిటీకి ఉత్తరం రాసుకున్నాడు డా. గంగాధర్.

యూనివర్శిటీ తన సహజ స్వభావంతో ఆయన ఉత్తరాన్ని ఖాతరు చేయలేదు. శిష్యులూ, అభిమానులూ కోరిక మీద హైకోర్టులో కేసు వేశారు. హైకోర్టులో వాయిదాకి వచ్చినప్పుడల్లా కావలసినంత డబ్బు ఖర్చవుతూ వచ్చింది.

కోర్ట్ కేసంటే జలగలతో నే వ్యవహారం అంతానూ!

అయినప్పటికీ డా. గంగాధర్ అసంతృప్తి ఫీలవ లేదు. తన జాతకమే అంతేనేమో! తనకు జాతకంమీద నమ్మకం వుందో లేదో కూడా ఆయనకి స్పష్టమైన నిర్ధారణ లేదు. జాతకమంటే జీవితంగా అన్వయించుకోవాలేమో కూడా తెలియదు.

ఏ ప్రతిఫలం కూడా తనకు యింతవరకూ శ్రమపడకుండా అంద లేదు. మామూలుగా లభించేది కూడా సాగరమథనం చేసి సాధించ వలసి వచ్చింది. తన ఎం. డి. సీటు కూడా ఇంతే! ఇప్పుడు ఇంకానయం! గతంలో ప్రయత్నం చేసుకోవాలంటే ఇప్పుడున్నంత ఆర్థిక సదుపాయం కూడా వుండేది కాదు!

డా. గంగాధర్ మరో టెన్షకి గురయ్యాడు.

రేపే మెడికల్ కాలేజీలో చేరడానికి చివరిరోజు. హైకోర్టులో కేసు తీర్పు రేపే రానుంది. తీర్పు ఎప్పటికప్పుడు రోజారోజుకూ వాయిదా పడుతూ వచ్చింది. హైకోర్టు తీర్పు చూచుకోవాలి. తీర్పు తనకు అనుకూలంగానే వస్తుందని చెప్పాడు లాయర్.

తీర్పు పాఠం అందేవరకూ ఆగకుండా యూనివర్శిటీకీ, మెడికల్ కాలేజీకీ టెలిగ్రాం సందేశం యివ్వాలి. హైకోర్టునుండే యిప్పించాలి.

ఆ మర్నాతే ఆయన జీవితంలో మరపురానిరోజుగా మిగిలిపోతుందని డా. గంగాధర్ ఆ క్షణంలో వూహించలేకపోయాడు. ఆపరేషన్ థియేటర్ తలుపు తెరచుకోవడంతో డా. గంగాధర్ ఆలోచనలు తెగిపోయాయి.

ఛీఫ్‌సర్జనూ ఆయన అనుచరులూ ఇంద్రులూ యివతలికవచ్చారు. వారి మొహాల్లో ఏమిటి...

## మంగుళూరు విద్యార్థి మహత్తర శక్తి

మనిషి జ్ఞాపక శక్తిపైన అమెరికాలోని కాన్సస్ యూనివర్శిటీలో 157,000 డాలర్ల వ్యయంతో జరుగుతున్న ఒక విశిష్ట పరిశోధనకు ఒక భారతీయ విద్యార్థి పరిశోధనాంశమయ్యాడు!

మంగుళూరులోని ఒక ప్రముఖ శస్త్ర చికిత్సా నిపుణుని కుమారుడైన 32 ఏళ్ల రాజన్ మహదేవన్ కాన్సస్ యూనివర్శిటీలో మనస్తత్వ శాస్త్రాన్ని అభ్యసిస్తున్నాడు.

"గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్" సంపాదకులు పై(π)విలువపైన జ్ఞాపకశక్తిని వివరించమని సూచించడంతో రాజన్ 1980 నుంచి దానిపైన దృష్టి కేంద్రీకరించి 1981 జులైలో అతడు మంగుళూరులో క్రిక్కిరిసిన ప్రేక్షకులసమక్షంలో పై విలువను 31,811 వ అంకె వరకు చెప్పగలిగాడు. 3 గంటల 49 నిమిషాలపాటు జరిపిన యీ అద్భుత గణాంక విన్యాసం అతడికి గిన్నీస్ బుక్‌లో స్థానం సంపాదించి పెట్టింది. అయితే 1987 లో ఒక జపనీస్ వ్యక్తి 40,000 వ అంకె వరకు వల్లించడం ద్వారా ఇతడి రికార్డును అధిగమించాడు. అయినప్పటికీ "నేను నా స్థానాన్ని తిరిగి గెలుచుకోవాలనే కృత నిశ్చయంతో వున్నాను. సురక్షితమైన స్థానాన్ని పొందాలంటే లక్ష అంకెల వరకైనా చెప్పగలగాలి" అని రాజన్ మహదేవన్ అన్నారు.

ప్రపంచంలో సజీవులైవున్న సుమారు అరడజను మంది 'హైపర్ మ్నెమోనిక్స్' (అసాధారణ జ్ఞాపక శక్తి కలవారు)లో రాజన్ ఒకరు. కొన్ని విషయాలు మిగతా విషయాలకంటె ఎక్కువగా ఎందువల్ల స్మృతిపథంలో నిలిచిపోతాయనేది అంచనా వేయడానికి ఇపుడు రాజన్‌పై జరుగుతున్న పరిశోధనలో ప్రయత్నం జరుగుతున్నది. తాను అంకెలను నిజ జీవన పరిస్థితులతో అనుసంధానించడం ద్వారా వాటిని గుర్తుపెట్టుకోగలుగుతున్నట్లు రాజన్ తెలియచేశారు. ఇతనిపై పరిశోధనలు మానవ జ్ఞాపకశక్తి గురించి లోతైన అవగాహనను కలిగించటమే కాక, సైకాలజిస్టులకు, న్యూరో బయాలజిస్టులకు, మానవ మేధా శక్తిని తయారు చేయాలని ప్రయత్నించే ఇంజనీర్లకు ఎంతగానో ఉపయోగపడతాయని భావిస్తున్నారు.

# పరుగో... పరుగు

మేము మా మామిడి తోట క్రొత్తగా వేసిన రోజుల్లో నేను మొక్కలకు కాపలాగా ప్రతీరోజు వెళ్ళేవాడిని. ఎప్పటిలాగే ఆరోజు బయల్దేరి వెడుతూ నా స్నేహితుడు 'చలం'ని తోడుగా తీసుకుని వెళ్ళాను ఇంతలో.

ఎక్కడినుంచి వచ్చాయో కానీ ఇరవయి ముప్ఫయిదాకా వున్న కోతుల మంద ఒకటి వచ్చింది అందులో కొన్ని పిల్లలు తల్లుల పొట్టలకు కరచుకొని చూడ ముచ్చటగా వున్నాయి "అరే చలం కోతుల మంద తోటలోకి వచ్చిందిరా వెళ్ళగొడదాం రా" అంటూ మంద దగ్గరకు వెళ్ళాం

వాటికి "మొలత్రాడు" చూపితే పారిపోతాయి అని ఎవరో అనుకుంటుంటే విన్నాను అదేవిధంగా నా నడుముకు వున్న త్రాడుని విప్పి వీరోచితంగా వాటికేసి చూపుతూ ఆ త్రాడును కీ చైన్‌ని త్రిప్పినట్లు త్రిప్పుతున్నాను. కానీ అవి బెదరలేదు సరికదా అవి మమ్మల్ని చుట్టు ముట్టినాయి. మాలో భయం మొదలైంది. కాళ్ళు వణుకుతున్నాయి కొంచెం ధైర్యం తెచ్చుకొని ఇస్సు. ఇస్సు అంటూ దారి వెతుక్కొని కాళ్ళకు బుద్ధి చెప్పాం. క్రింద పడుతూ లేస్తూ పరుగెత్తుకుంటూ వెనక్కి చూస్తే ఏముంది? అవి మా వెంటే వస్తున్నాయి. పెద్దగా 'రక్షించండి రక్షించండి' అంటూ పరిగెత్తుతుంటే అటుగా వెళుతున్నవారు కర్రలతో ఆ కోతులను అదిలించేసరికి వెళ్ళిపోయాయి.

ఆ తర్వాత మా కాళ్ళ వైపు చూస్కుంటే ఏముంది .."మోకాలి చిప్పలు" నెత్తురు మయమై వున్నాయి. ఆ సంగతి గుర్తొచ్చినప్పుడల్లా పట్టరాని నవ్వొస్తుంది.

–యర్రం భాస్కరరావు

## నవ్వు ఆరోగ్యం

# పాదుకలు

ఒక పర్యాయం 'పాదుకా పట్టాభిషేకం' వీధినాటకం వేయడానికి మా యువకుల మిత్రమండలి నిర్ణయించుకున్నాం! సుమారు మూడు నెలలు పద్యాలు, సంభాషణలు తర్ఫీదు పొందాం! ఆ నాటకానికి దర్శకత్వం వహించింది కూడా నేనే! రాముని పాత్ర కూడా నేనే! చందా సొమ్ముతో గాక, పాదుకలు (చెక్కవి) స్వయంగా నా స్వంతసొమ్ముతో ఒక మంచి వడ్రంగిమేస్త్రీ చేత చేయించుకున్నాను కొత్తలో ఆ చెక్క పాదుకలతో నడవటం మహా ఇబ్బందిగా వుండేది! సంభాషణలు చెపుతూ ఎక్కడ జారిపడతానోనని, మహా భయంగా కూడా వుండేది!

నాటకం వేసేరోజు రానేవచ్చేసింది ఆ రోజు రంగస్థలం సిద్ధమయింది. ముఖానికి రంగువేసుకోవడం పూర్తయింది. ఇంక పాదుకలు వేసుకోవాలి. పాదుకల కోసం వెదికాను! ఆశ్చర్యం! నా 'పాదుకలు' కనిపించలేదు! నాతో పాటు సీత – భరతుడు – లక్ష్మణుడు తెగవెదికారు మిగతా పాత్రధారులుకూడా పాదుకలకోసం వెదికి తెగవిసుగుచెందారు, బయటనున్న ప్రేక్షకులకు కూడా ఆ సంగతి తెలిసిపోయింది! ఈలలు – చప్పట్లు – గోల మొదలయింది! ఏమిచేయాలో అర్థంకాలేదు ఒక సాధువుగారు తన చెక్కపాదుకలు తెచ్చి "రామయ్యా! చింతించకు! నా పాదుకలతో నాటకం నడిపించు" అన్నారు సరేనని సాధువుగారి పాదుకలు వేసుకున్నాను. నాటకం మొదలయింది అలవాటు లేని ఆ పాదుకల వల్ల నడుస్తూనే ఒకసారి జర్రున జారిపడ్డాను!!అంతే. .. .!!



– జోగిమహంతి సుధాకరరావు

చూపుల్లో ఆందోళన డా గంగాధర్ మనసు కీడును శంకిస్తోంది చీఫ్‌సర్జన్‌వైపు గాభరాగా అడుగులు వేశాడు.

"ఫరవాలేదనుకుంటాను గంగాధర్. ఇలాంటి కేసున్ను ఎక్కడా చూడలేదు! జనరల్ ఎనస్తీషియా పడదా మీ సిస్టర్‌కి" అడిగాడు చీఫ్‌సర్జన్

"స్పైనల్ యిచ్చారా సర్!" అడిగాడు డా గంగాధర్

"లేదు జనరల్ ఎనస్తీషియాలోనే వుంచాం. మధ్యలో పేషెంట్ కదిలింది. అయినా ఫరవాలేదనుకుంటాను. షీ విల్‌బి ఆల్‌రైట్ బై టుమారో...."

"అసలేమయింది సర్?"

"చెప్పలేను గంగాధర్. ఆమె స్పృహలోకివస్తే ఆడవాళ్ళలో అందం ఎందుకు విడుదలకావడంలేదో రహస్యం విడిపోవచ్చు ననుకుంటాను."

చీఫ్ సర్జన్ అతడి భుజంతట్టి యిక మాట్లాడవలసిందేమీలేదన్నట్టు వెళ్ళిపోయాడు ఆయన అసిస్టెంట్స్‌లో ఏ ఒక్క డాక్టర్ కూడా మాట్లాడలేదు అక్కయ్యను ఇంటెన్సివ్‌కేర్ యూనిట్‌లో వుంచినట్టుమాత్రం డా గంగాధర్ అర్థంచేసుకున్నాడు ఆ రాత్రంతా డా గంగాధర్, ఆయన బావగారూ ఆస్పత్రిలో నే వుండిపోయారు

గంటగంటకూ పేషెంట్ పరిస్థితి గురించి తెలుసుకుంటూవస్తూనేవున్నాడు కాని డా. గంగాధర్‌కి ఏమీ అంతుపట్టలేదు

తెల్లవారితేగాని అక్కయ్య జీవనరహస్యం బయటపడదు

తెల్లవారితేగాని కోర్టు కేసు తెగదు. తాను ఎలాగయినా సరే డాక్టరాఫ్ మెడిసిన్ చదవాలి అక్కయ్య లాంటి ఎంతో మంది రోగుల రోగాలమీద పరిపూర్ణమైన అవగాహన సంపాదించుకోవాలి.

అక్కయ్యను తాను తిరిగి మామూలు మనిషిలాగా చూడగలడా?

అక్కయ్య కోరికమేరకు తాను ఎం డి చదవగలడా?

తెల్లవారింది.

డా. గంగాధర్ బతుకులో తీరని అసంతృప్తి పెనుతుఫానే అయింది. అతి అరుదైన వైద్యచికిత్సపొంది కూడా అక్కయ్య జీవితం తెల్లవారిపోయింది

డా. గంగాధర్ చాలసేపటివరకూ మనిషి కాలేకపోయాడు భారంగా టెలిఫోన్‌వద్ద కూర్చున్నాడు అక్కయ్య లేకపోయినా అక్కయ్య ఆశయాన్ని తాను నెరవేర్చితీరాలి హైకోర్టు నుంచి తీర్పు రావాలి.

ఈ రోజే అడ్మిషన్స్‌కి చివరిరోజు టెలిఫోన్ మోగింది.

హైకోర్టు నుండి లాయర్ మాట్లాడుతున్నాడు.

అసంతృప్తి కెరటాల తాకిడి కలిగినా డా. గంగాధర్ ఆశాజీవి ఆశ ఒక్కటే మనిషిని కర్తవ్యోన్ముఖుడ్ని చేస్తుంది. డబ్బుకాదు! డబ్బు మీద కాంక్ష కాదు. డాక్టర్ గంగాధర్ ఎం. డి అయితీరుతాడు. ఇప్పటినుండయినా కావచ్చు. ఒక ఏడాది తర్వాతనుండైనా కావచ్చు. కృషితో నాస్తి దుర్భిక్షమ్!

# ప్రశ్నావళి

**-కె. రామలక్ష్మి**

**కె. సన్నీ, అనకాపల్లి**

రామాయణ భారతాలు టి.వి.లో ప్రదర్శించకముందు వాటికి ఇప్పుడున్నంత క్రేజ్ వుందా?

* ఇంతకంటే ఎక్కువ వుండబట్టే టి.వి.లో అంత కుతూహలం.

**బి. సింహాచలం, పల్లిసారధి**

విద్యార్థి ఉద్యమాలపై మీ అభిప్రాయం?

* అవి తాటాకు మంటలు కాకుండా సాగితే దేశానికి ఆశాజనకం అని నా నమ్మకం. కాని, వీరిని పావులు చేసి వారివారి ముద్రలు వేసి వదిలే రాజకీయ వేత్తలనెలా కంట్రోల్ చేయడం.

**టి. రాంప్రసాద్, ప్రొద్దుటూరు**

మీ కిష్టమైన రచయిత్రి ఎవరు?

* నేను అందర్నీ చదువుతాను-

నేడు వస్తున్న సినిమాలు

* ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టే కద వుండాలి!

నేటి రాజ్యాంగ వ్యవస్థపై మీ అభిప్రాయం?

* చివరికి ప్రజలకు- తగిన వ్యవస్థ ఏర్పడుతుందని అంటారు. మన అదృష్టం- ఐదేళ్లకొకసారి ఎన్నికలు రావడం- యిష్టమైతే- 'పాతుకు' పోకుండా నాయకులని మార్చ కల్గడం. కాని- అదీ జరగదు- ఓటర్ల జ్ఞాపక శక్తిని ఎన్నికలు ప్రచారాలు, ఓటు రేటు తగ్గించేస్తూ వుంటాయి.

మీరు తీరిక సమయాల్లో ఏం చేస్తూ వుంటారు?

* స్నేహితులని పల్కరిస్తా. ఎగ్జిబిషన్స్ వుంటే చూస్తా. నాకు సన్నిహిత సంబంధం వున్న సంస్థలకి వెళ్లి- పని చేస్తా. రాయాలని వున్నప్పుడు రాస్తా. వారూ వీరూ అనే తేడా లేకుండా కబుర్ల కాలక్షేపం చేస్తా కూడా. ఇంత చేశాక కూడా తీరిక వుండి పోతూ వుంటుంది. అలాంటప్పుడు మంచి సినిమా వేసుకు చూస్తా... యింతకంటే ఏ ఉద్యోగమేనా చేస్తే నయం అంటూంటారు నా పిల్లలు!

**గొట్టాపు దుర్గారావు, గోపాలపురం**

నా జీవితంలో తట్టుకున్న కొలదీ అన్ని విధాలా కష్టాలు ఎక్కువ అవుతున్నాయి. నివారణోపాయం చెప్పగలరా?

* స్వీయ కష్టాలెప్పుడూ ఎక్కువగా అంచనా వేసుకోవడం- మానవ నైజం. కష్టాల నధిగమిస్తూ పోవడం, సాధించడానికి ధ్యేయాలను- నిర్ణయించుకోవడం-చాలా ముఖ్యం. వీటిని గురించి ఆలోచిస్తూ వుండి పోతే- జీవితం చేయి జారిపోయే ప్రమాదం వుంది. రోజు గడపగలంగాని ఒక్క రోజుని కూడా వెనక్కి తిప్పి తీసుకురాలేం. మరిచిపోకండి- కెరటానికీ కెరటానికీ మధ్య స్నానం చేసే ప్రయత్నమే- మధ్యతరగతిది.

**పసుపులేటి శ్రీనివాసులు, అనంతపురం**

ప్రశ్నావళిలో ఉత్తమ ప్రశ్నకి బహుమతి ఇస్తే బాగుంటుందేమో?

* ఎవరికి?! అయినా- ప్రశ్నలు పంపే వారంతా - నాకు సమానమే. అంచేత అలాంటి ఎన్నికలు నాకిష్టం లేదు.

ఆంధ్రపత్రికపై నిష్పక్షపాతంగా మీ అభిప్రాయాలు చెప్పండి?

* నేనిన్నేళ్లుగా యిదే పత్రికలో యిదే శీర్షిక రాయడం చూడడంలేదా? నాకు నచ్చని పని నేను చేయను. నాకు నచ్చని చోట నేను నిలవను.

అక్కినేని నాగార్జునపై మీ అభిప్రాయం?

* నేనింకా అతని పిక్చర్ ఒక్కటీ చూడలేదే!?

మీరు ఆస్తికులా? నాస్తికులా?

* మేలు కలయిక అని ఎందుకనుకోరు?

స్వార్థం లేనిదెక్కడ?

* లేదు. వుండదు కూడా.

**వి. ఆర్. దేవి, సికింద్రాబాదు**

మీరెందుకింత చిన్న జవాబు రాస్తారు?

* రాయడం సులభం. మాటలు చిన్నవే అయినా వాటి ప్రతిధ్వనులు- అనంతంగా తోచవా మీకు? తిట్టుకుంటూ కూడా అందుకే చదువుతారీ శీర్షిక.

**పాలోజు ధనలక్ష్మి, హైదరాబాదు**

బ్రహ్మర్షి విశ్వామిత్రపై మీ అభిప్రాయం?

* ఎందుకు? కామక్రోధాదులను జయించడానికి- తానిబ్బంది పడి, అందర్నీ యిబ్బంది పెట్టి- చివరికి సాధించిన రాజుల కథ- సినిమాకథే. అంచేత పెద్ద విశ్లేషణ దేనికో.

నాలుగిళ్లు వెలిస్తే చాలు అక్కడో ప్రభుత్వ సారాదుకాణం వెలుస్తుంది. ప్రభుత్వం ఉద్దేశ్యం ఏమిటో?

* ఏముందీ- విస్తరించడమే- అధికారానికి రాజ మార్గం. మంచి నెలాగా విస్తరించలేదు. కనుక- కనీసం సారాయినేనా విస్తరింపచేస్తున్నారు.... ఓటర్ల బలహీనతలు- ప్రభుతకే తెలియదు?!

నేడొస్తున్న రచనలపై మీ అభిప్రాయం:

* మీరే అంటున్నారుగా రచన అని- ఇదేం సాహిత్యం అని- రాసేవాళ్లూ- వేసే వాళ్లూ- చదివేవాళ్లూ అనుకుంటే కద ప్రమాదం? అలా ఎవరూ అనుకుంటున్న దాఖలాలు లేవు- అదృష్టం కదూ?


**జి.వి.ఆర్.మూర్తి, హైదరాబాద్**

పొరపాటును సరిదిద్దుకోవడం ఎలా కె.రా.?

* ఒప్పుకోవడం -సుఖం.

ఎవరినేనా సంతోషపెట్టాలంటే దబ్బే కావాలా?

* అక్కర్లేదు. అతగాడి బలహీనత తెలిస్తే చాలు!



ఆయన ఆఫీస్‌కీ, పిల్లలు స్కూల్‌కీ వెళ్లిపోయారు. జడ విప్పుకుని తిరిగ్గా డ్రెస్సింగ్ టేబుల్ ముందు కూచున్నాను.

మనసంతా ఆయన చుట్టూనే తిరుగుతోంది.

రోజురోజుకీ ముభావంగా మారిపోతున్న ఆయన వైఖరిని ఎలా అర్థం చేసుకోవాలో తెలియటం లేదు.

పెళ్లైన కొత్తల్లో-

'కొంత మంది మగాళ్ళు... పెళ్ళై ఎన్ని సంవత్సరాలైనా... అమ్మాయిలతో మాట్లాడేందుకు తెగ సిగ్గు పడిపోతారట... అలాటి భార్య దగ్గర కూడా...?'

ఈ వాక్యాలు ఎక్కడో చదివింది. తన భర్త కూడా ఆ కోవకు చెందిన వాడేమోనని అనుకునేందుకు వీలు లేదు.



అతని ప్రవర్తన చూసి మొదట్లో బాధ పడేదాన్ని. నాదగ్గర కూడా మొహమాటపడుతున్నాడేమో అని సందేహపడేదాన్ని. తాను ఇద్దరు పిల్లల తల్లి అయింది. అయినా-

అతని తత్వంలో, తీరులో మార్పు రాలేదు.

ఇరుగు, పొరుగుతో నావల్ల అభిమానం వుంది. కొంత మందిని ఆకట్టుకోగలిగాను కూడా. అయితే ఆయనని మాత్రం మెప్పించలేకపోతున్నాను.

నా ఆలోచనలు నాకే చిత్రంగా వుంటాయి. రాత్రిళ్ళు పడగ్గదిలోనైనా సరదాగా వుంటారేమో! అని ఒళ్ళంతా కళ్ళు చేసుకుని ఎదురు చూసేది. కానీ... అతనిలో ఎలాంటి చలనం ఉండేది కాదు. ఏదో 'ఇష్టం లేని కూర తింటున్నట్లు'గా ఎలాంటి స్పందనా లేకుండా యాంత్రికంగా తనని దగ్గరకు తీసేవాడు.

భర్తనోటి నుండీ... తను పెళ్ళైన ఈ ఐదు సంవత్సరాలలో, భర్త మనస్సు గెలుచుకుని,

"లక్ష్మీ! నా అణు వణు వులో నీవే నిండిపోయావ్. నిన్ను భార్యగా పొందిన నేను ఎంత అదృష్టవంతుణ్ణి. ఎన్ని జన్మలైనా నువ్వే నా భార్యవి కావాలి." అని తనవంక ప్రేమగా చూస్తూ భర్త మురిసిపోవాలని ఎన్నో ప్రయత్నాలు చేసింది.

ఫలితం... శూన్యం.

ఎందుకో! రోజు రోజుకీ అతణ్ణి ఏవేవో చిలిపి పనులు చేయాలనిపిస్తోంది. తను కోరకుండానే రకరకాల చీరలు, నగలు, తన ముందు తెచ్చిపడేస్తాడు. తనప్రేమ పట్ల లేక అతనిదగ్గరకు చేరుకుందాం అనుకుంటే ఏదో 'భయంకరమైన మృగాన్ని చూసినట్లు' తనకి అందకుండా అమడ దూరం పరిగెత్తుతాడు. ఇలాంటి మనిషిని ఎలా అర్థం చేసుకోవాలి.

# అమాయకుడు

ఎస్. ఉదయారావు

# అమాయకుడు

ఎందుకంటే తమ ఇంటికి వచ్చే ఆడ కొలీగ్స్‌తో గలగలా నవ్వేస్తూ, ఎంతో సరదాగా, కలుపుగోలుగా మాట్లాడే భర్త తనతో అలా ఎందుకు ఉండడో?- ఈ మిస్టరీ ఏమిటో? తనకి అర్థం కాదు.

'నీలో ఈ లోపం వుంది. అందుకే నీతో నేను సరిగ్గా ఉండలేకపోతున్నాను.' అని అతను తన ముఖం మీద చెప్పినా బాధ పడదు. సరికదా... చక్కదిద్దుకునేందుకు ప్రయత్నిస్తుంది.

అప్పటికీ, ఎన్నోసార్లు అతన్ని సాధించింది. ఏడ్చింది. అతన్ని నిలదీసింది. 'ఎందుకూ... ఎప్పుడూ... అలా... మూడీగా' వుంటారూ? నాతో ఓ నాలుగు ముక్కలు మాట్లాడితే మీ సొమ్మేంపోతుందీ అని.

తాను ఎన్ని మాట్లాడినా ఉలుకూ, పలుకూ వుండవు. 'నిమ్మకు నీరెత్తినట్లుగా' వుండే భర్తని చూస్తుంటే-!

ఒక్కొక్కసారి జీవితమంటే విరక్తి పుడుతుంది.

కానీ... తన కాళ్ళకి బంధాలు పిల్లలు. ఒకవేళ తను చచ్చిపోవాలనుకున్నా తన ఆత్మ భర్త, పిల్లలు చుట్టూనే తిరుగుతుందేమో! ఏమిటో? పిచ్చి ఆలోచన!

పెళ్ళికాక ముందు ఎన్నెన్నో కలలు కంది తను. భార్యా, భర్తలిద్దరూ... ఒకరి పక్క ఒకరు కూర్చుని, మనస్సు విప్పి మాట్లాడుకుంటూ, హాయిగా మనసారా నవ్వుకుంటూ, ఒకరి ఒడిలో ఒకరు ఒదిగిపోతూ... ఎన్నెన్నో మధుర స్మృతులు నిలుపుకోవాలని ఉవ్విళ్ళూరేది.

కానీ ఏం జరిగింది? కలలన్నీ కల్లలుగానే మిగిలిపోయాయ్. భర్త మనస్సు దోచుకోలేని ఒక అతి సామాన్యమైన ఆడదానిలా మిగిలిపోయి జీవితాన్ని నిస్సారంగా గడిపి వేస్తోంది.

గతం తలుచుకుంటే- గుండెల్లో ఏదో ఆర్పరాని మంట. మనసంతా... రేగిన పుండులా బాధగా వుంది.

అదే పనిగా మ్రోగుతున్న కాలింగ్ బెల్ కి ఉలిక్కిపడి, ఆలోచనలు పక్కకు నెట్టి, తలుపు తెరిచాను.

ఎదురుగా- ఆయనే!

"ఏం ఆఫీస్ లేదా?" అడిగాను ఆ టైమ్‌లో వచ్చిన ఆయన వంక ఆశ్చర్యంగా చూస్తూ.

"ఉంది."

"మరి! ఇలా వచ్చారేమిటి?"

ఆయనసంగతి నాకు బాగా తెలుసు. నేను అడిగిన వాటికి జవాబు చెబుతారుకానీ, ఆ పైన ఒక్క ముక్క మాట్లాడరు. ఆఫీస్ పని మీద అర్జంటుగా మద్రాసు వెళ్ళాలి. బెడ్ రూమ్‌లోకి నడుస్తూ అన్నారు.

ఆయన వెనుకే నేను-

"మళ్ళీ ఎప్పుడు వస్తారు?" దిగులుగా అడిగాను. ఆయన నాతో మాట్లాడినా, మాట్లాడకపోయినా కనీసం నా ఎదురుగా ఉంటే చాలనుకుంటాను.

"నాలుగు రోజులు పట్టవచ్చు." హడావిడిగా సూట్ కేస్‌లో బట్టలు సర్దుకున్నారు. వెళ్తున్నాననైనా చెప్పకుండా ఆయన వెళ్ళిపోయారు.

ఆయనవంక గుడ్లప్పగించి చూస్తూ నిలబడిపోయాను. చాలాసేపయింది. నెమ్మదిగా గదిలోకి వచ్చి మంచం మీద పడ్డాను. పిచ్చి పిచ్చి ఆలోచనలు....

గదినంతా కలయచూశాను. అసహ్యంగా వుంది. ఎక్కడ పడితే అక్కడ వేళ్ళాడుతున్న బట్టలతో, పిల్లలు ఆడి పారేసిన ఆట వస్తువులతో.... "ఏం పిల్లలో! ఏ వస్తువూ సర్దిన చోట వుంచరు కదా! ఏ రోజు కారోజు ఆ బల్లమీదున్న పుస్తకాలు, బీరువాలో వున్న బట్టలు... సర్దుదాం అనుకుంటూనే బద్ధకించేస్తున్నాను..." నాకు నేనే చెప్పుకుని చిరాకు పడ్డాను.

ఆయన వచ్చేటప్పటికి ఇల్లంతా నీట్‌గా సర్ది... "చూశారా! మన బెడ్ రూమ్ ఎంత అందంగా మార్చేశానో! దీనికి బహుమతిగా నాకేమిస్తారు?" అని....

ఆయన్ని కవ్విస్తున్నట్లుగా ఏవేవో కలలు కనేస్తూ... బల్ల మీదున్న పుస్తకాలన్నీ ఒకదాని పక్క, ఒకటి పేర్చాను. డ్రాయర్ సొరుగులాగి, అందులో వున్న కాగితాలన్నీ బొత్తిగా పేరుస్తుంటే అడుగున ఒక నల్ల డైరీ-

కుతూహలంగా దానిని బయటకి తీస్తుంటే ఎన్నెన్నో సందేహాలు. ఈయన డైరీ కూడా రాస్తారా? తను డైరీ రాయటం నేనెప్పుడూ గమనించలేదే? స్వగతంగా అనుకొంటూ ఉత్సాహంగా పేజీలు తిప్పబోయాను.

"డైరీ అక్కడ పెట్టేయ్." మనస్సు గద్దించింది.

"ఛత్... నోర్మూయ్. ఏం తప్పు లేదు. భార్యా, భర్తల మధ్య దాపరికాలేమిటి?" మనసుని కసిరి కొట్టేశాను.

గబ గబా పేజీలు తిప్పసాగాను. చాలా పేజీలు ఖాళీగా వున్నాయ్. కొన్ని పేజీల్లో ఏవేవో లెక్కలు, ఆఫీస్ విషయాలూ రాసి వున్నాయి.

ఆ పేజీలో-

ముత్యాల్లా అక్షరాలు. నా చూపులు ఉత్సుకతతో ఆ అక్షరాల్ని చూడసాగినై.

గుండెలు చిక్కబట్టుకుని కూర్చున్నాను.

మేధస్సు చదువుకుంటోంది.

కళ్ళు పరిభ్రమిస్తున్నాయ్.

"................."

డైరీని మూసి పక్కన పెట్టాను.

అప్రయత్నంగా కళ్ళల్లో నీళ్ళు తిరిగినై.

కొంగుతో కళ్ళు తుడుచుకుని, పక్కమీద వాలిపోయాను.

మనస్సు డైరీలోని రాతనే మననం చేసుకోసాగింది.

'ఎందుకో! నేను పెరిగిన వాతావరణమో! నేను చూసిన సంఘటనల ఫలితమో! తెలియదు. అవి నాతోపాటు పెరుగుతూ వచ్చాయ్.

భార్య పట్ల వల్లమాలిన ప్రేమనీ, ఆప్యాయతనీ, అనురాగాన్నీ బహిర్గతం చేస్తూ, ఆమె కొంగు పట్టుకు తిరుగుతుంటే, ఆమె అతన్నిచులకన చేసి, అతని నెత్తి నెక్కి తన ఇష్టం వచ్చినట్లు స్వారీ చేస్తూ... అందరి ముందూ... అతన్ని హీనంగా చూస్తూ... అవును.

'భార్యకి చనువివ్వనంత వరకే మగాడి గొప్పతనం.' లేకపోతే 'సూదిలా వచ్చి దబ్బనం'లా మారిపోతుందనే సత్యం చాలా సంసారాల్లో చూశాను.

అందుకనే ఆ పరిస్థితిని రానీయను. నా లక్ష్మి అలా కాకూడదు. ఆమెకు అసలా అవకాశమే ఇవ్వను.

ఆమె ప్రేమ వెల్లువలో పడి నేను కొట్టుకుపోకూడదు. నాకు నేనుగా బలమైన సంకెళ్ళు వేసుకోక తప్పదు. తానంటే నేనెంత మురిసిపోతానో, తానంటే నాకెంత అనురాగమో ఆమెకు తెలియనీయకూడదు.'

ఎన్ని- సందేహాలు?- ఎన్నెన్ని భయాలు?

ఒక నిశ్చయానికి వచ్చాను. రేపటి నుంచీ నా ప్రవర్తనే ఆయనలో మార్పుని తీసుకు వస్తుంది. మనసుంటే, అందునా అవతలి వ్యక్తిని తెలిసిన మనసుంటే-

సన్నగా నవ్వుకున్నాను.

అప్పుడే తొలకరి జల్లు ప్రారంభమైంది!

---

### అల

అహరహం
ఆకలి పోట్ల వేట్లతో
అలమటిస్తూ... ఆహారం కోసం
వెదుకుతోన్న బెస్తవాని తెప్పను
బలగర్వంతో తెగముంచుతుంటావు!
ఒడ్డుకు రాగానే నీ నడ్డి
విరుగుతుందని నీవు
తెలుసుకోలేవు!!

-వి. జయరామిరెడ్డి



సీరియల్

# ద్రౌపది

ప్రయాగ రామకృష్ణ



ఆ మాట వినగానే అర్జునుడి మొహంలో సంతోషం ప్రతిబింబించింది.

శిరస్సు వంచి ఇంద్రుడికి వందనం చేశాడు

వేయి కన్నుల వేల్పు మాయమైపోయాడు.

## కిరాతార్జునీయం

అర్జునుడు వేగంగా అడుగులేస్తూ కొండ చరియలు చేరుకున్నాడు, అతని దృష్టి అంతా అస్త్రాల మీద వుంది.

ఓ బండ మీద కూర్చుని నిశ్చల ధ్యానంలో మునిగి పోయాడు.

పండ్లు మాత్రమే తింటూ కొంతకాలం, గాలి భుజిస్తూ మరికొంత కాలం గడిపాడు ఆ తరువాత నిరాహారంగా వుంటూ, కాలి బొటన వ్రేలిపై నిలిచి ఉగ్ర తపస్సు చేస్తుంటే ఆ పరమ శివుడికే ఆశ్చర్యం వేసింది. కిరాత రూపం ధరించి, పినాకం చేతబట్టి, పార్వతీ సహితుడై భూత గణాలతో దిగి వచ్చాడు. అదే సమయానికి అటుగా ఒక సూకరం వచ్చింది. అది అర్జునుడి మీదకు దూకబోయింది. అది చూసి పినాకంతో శివుడూ, గాండీవంతో అర్జునుడూ ఒకేసారి ఆ అడవిపంది మీదకు బాణాలు వేశారు.

".... అసలు నువ్వెవరు? ఆడపిల్లను వెంటేసుకుని ఈ అడవిలో ఎందుకు తిరుగుతున్నావు? నేను గురిపెట్టిన పందినే నువ్వెందుకు కొట్టాల్సి వచ్చింది?" అని కిరాతుడ్ని కోపంగా అడిగాడు అర్జునుడు.

'మేము ఆటవికులం. అంచేత క్రూర మృగాలుండే అడవి అడవిమనుషులది కాక నీదవుతుందా?" అన్నాడు కిరాతుడు.

అర్జునుడికి ఏం చెప్పాలో తోచలేదు.

అతని మొహం కఠినంగా మారింది.

"ఈ పందిని నేను కొట్టాను' అన్నాడు దృఢంగా.

'... లేదు, నేను కొట్టాను' అన్నాడు కిరాతుడు.

నేనంటే నేనంటూ ఇద్దరికీ మాటా మాటా పెరిగింది.

అర్జునుడు బాణాల వర్షం కురిపించాడు.

కాని ఆ బాణాలు కిరాతుణ్ణి ఏం చెయ్యలేకపోయాయి. అతని మీద పడినట్టే పడి పస ఉడిగి బాణాలన్నీ నేల రాలిపోవటం చూశాడు అర్జునుడు.

ఆలోచనలో పడ్డాడు సవ్యసాచి!

'ఏమిటి ఆలోచిస్తున్నావ్' అన్నాడు కిరాతుడు.

... ... ...

తనను హేళన చేసినట్టనిపించింది అర్జునుడికి.

విసుగు, విరామం లేకుండా బాణాలు వెయ్యడం మొదలుపెట్టాడు. అన్నిటినీ చిరునవ్వుతో

> **ఇంతవరకూ సాగిన కథ -18 :** పాంచాల దేశాధీశుడు ద్రుపదుని కుమార్తె ద్రౌపదిని పంచపాండవులు పెళ్ళాడుతారు. పట్టాభిషేకానంతరం ద్రౌపదీ సమేతంగా పాండవులు ఖాండవ ప్రస్థం చేరి నారదుని సలహాపై రాజసూయయాగం నిర్విఘ్నంగా కొనసాగిస్తారు. మయ సభలో తనకు జరిగిన అవమానానికి ప్రతీకారంగా దుర్యోధనుడు పాండవుల సంపదనంతటినీ జూదంలో గెలుచుకోవటమే కాకుండా పాండవులను, ఆఖరికి ద్రౌపదిని కూడా గెలుచుకొని నిండు సభలో ద్రౌపదిని వస్త్రాపహరణం చేయిస్తాడు. ఈ ఘోరానికి కలత చెందిన ధృతరాష్ట్రుడు దాస్య విముక్తి కల్పిస్తాడు కాని అనుద్యూతంలో తిరిగి ఓడిపోయిన ధర్మరాజు సోదరులతో కూడి అడవుల పాలవుతాడు. వేదవ్యాసుడు అనుగ్రహించిన ప్రతిస్మృతి విద్యతో అర్జునుడు దేవేంద్రుని ప్రసన్నం చేసుకొని దివ్యాస్త్రాలు అర్థిస్తాడు.

ఎదుర్కొన్నాడు కిరాతుడు. అర్జునుడి అంబుల పొదిలో అంబులన్నీ అయిపోయాయి. అది చూసి ఆ అడవి మనిషి "అహ్హాహ్హా" అని పెద్దగా నవ్వాడు.

- గాండీవంతో యుద్ధం చేసి ఎక్కడా ఒక్కసారి కూడా తను అపజయం పొందలేదు. అటువంటిది ఒక మామూలు వేటగాడి చేతుల్లో ఓడిపోవడం... సిగ్గుతో తల కొట్టేసినట్టయింది అర్జునుడికి. సరసర కత్తి తీసి యుద్ధానికి తలపడ్డాడు. ఆ కత్తి కూడా కిరాతుడి తలకు తగిలి తునాతునకలైంది.

చివరికి చిన్న పిల్లవాడిలా రాళ్ళూ రప్పలూ తీసుకుని వేటగాడి మీదకు వెళ్ళాడు. అవి అతని ఒంటికి తగులుతూనే పిండి పిండి అయిపోయాయి.

అర్జునుడికి ఇది చాలా చిత్రమైన అనుభవం. మాట్లాడకుండా దూరంగా వెళ్ళి భక్తితో పరమేశ్వరుడ్ని ధ్యానించాడు. ఆ ధ్యానంలో అతనికి జ్ఞానోదయమైంది. ఆ వేటగాడెవరో తెలిసిపోయింది. కిరాత రూపంలో వున్న పరమశివుడి పాదాలపై పడి 'నేను చేసిన తప్పిదాన్ని మన్నించండి మహాదేవా' అని వేడుకున్నాడు.

శివుడు అర్జునుణ్ణి ఆశీర్వదించి పాశుపతాస్త్రాన్నీ ఇంకా అనేక వరాలనూ ఇచ్చాడు.

అర్జునుడు పార్వతీపతికి నమస్కరించి 'నా జన్మ ధన్యమైంది' అన్నాడు.

శివుడు విజయుడ్ని దగ్గరకు తీసుకుని ఆలింగనం చేసుకున్నాడు. ముష్టి యుద్ధంలో తగిలిన గాయాలన్నీ ముక్కంటి స్పర్శతో మటుమాయమయ్యాయి.

అర్జునుడులోకి కొత్త శక్తేదో వచ్చి చేరింది. శివుడు నవ్వుతూ నవ్వుతూనే మాయమయ్యాడు.

* * *

అర్జునుడు వెళ్ళి అప్పుడే అయిదేళ్ళు.

ఈ అయిదేళ్ళుగా ద్రౌపది కళ్ళు అర్జునుడి దర్శనం కోసం ఎదురు చూసి చూసి చిల్లులు

**పడిపోయాయి.** అతని కోసం తపించి తల్లడిల్లి **పోతోంది. విజయుడు** లేని జీవితం దుర్భర **మనిపించింది** చాలా సార్లు ఆవిడకు. రేగిన **జుట్టుతో, చిరిగిన చీరెతో**, నిద్ర లేకపోవడం వలన **గుంటలు పడిన కళ్ళతో**, చేతులు రెండూ ముందుకు సాచి జాలిగా పాండవ మధ్యముణ్ని వెతుకుతూ, పడుతూ లేస్తూ, స్పృహలేని పిచ్చిదానిలా అడవిలో ని చెట్ల నీడలలో తిరుగుతోంది. ధర్మరాజూ, భీమ, నకుల సహదేవులూ ఆమెను చూసి కంట తడిపెడుతున్నారు.

ద్రౌపదిని చూసినప్పుడల్లా వాళ్ళ గుండె నీరవుతోంది.

ఒక్కొక్కరినే కుంతీ తనయు లందర్నీ చూసి, జాలిగా -

'ధర్మరాజా! సవ్యసాచి ఎప్పుడొస్తాడో చెప్పండి?.... అయినా తెలీకడుగుతాను ధనుంజయుడికి అపజయం వుంటుందంటారా!'

'వాయుపుత్రా! నా పంచప్రాణాలలో ఒక ప్రాణం కనిపించక పోవడంతో నేను సగం చచ్చిపోయాను చూడు!

'నకుల సహదేవులారా! నా ప్రాణానికి ప్రాణం, నా కన్నుల వెన్నెల, నా హృదయానందం, నన్నూ నా మనసునీ గెలుచుకున్న కిరీటి దివ్యాస్త్రాల కని వెళ్ళినప్పటి నుంచి నేను పిచ్చిదాన్నయ్యాను.

అతను లేని పగలు కూడా నాకు చీకటే.... మీకు పుణ్యముంటుంది గాండీవ ధారి ఎప్పుడొస్తాడో చెప్పండి!'...

ఇంక మాట్లాడలేక పోయింది.

నేల మీద కూలబడి మోకాళ్ళ మీద తల ఆన్చుకుని భోరున ఏడ్చింది.

తనను వదల లేక వదల లేక వదలి వెళ్ళిన తన దేవుడు ఏండ్లు గడిచినా తిరిగి వచ్చే జాడ కానరాక కళ్ళు తడి ఆరిపోయేంత దారుణంగా ఏడ్చింది ద్రౌపది.

ధర్మరాజు ద్రౌపదిని తన చేతుల్లోకి తీసుకుని గుండెకు హత్తుకున్నాడు. ఆమె పసిపిల్లలా మీద వాలి అంటుకు పోయింది.

—ఆ మరుసటి రోజే తీర్థయాత్రలకని తమ్ముళ్ళనీ, ద్రౌపదినీ బయల్దేర దీశాడు ధర్మరాజు. ఊళ్ళు తిరుగుతూ అక్కడి వింతలూ విశేషాలూ చూస్తుంటే మనసుకు కొంత ఊరట కలుగుతుందనుకున్నాడు.

మొదట అగస్త్యాశ్రమానికి వెళ్ళారు.

ఇల్వలుడు, వాతాపి అనే ఇద్దరు రాక్షస సోదరులు అడవుల్లో వుంటూ, బాటసారుల్నీ, మునుల్నీ మాయమాటలతో వంచించి,

ఆ తరవాత తీరికగా చంపి తింటున్నారని తెలిసి —అగస్త్య మహర్షి వెళ్ళి, వాళ్ళను ఆరగించి జీర్ణించుకున్న కథ విన్నది ద్రౌపది. పెదవులు విడీ విడనట్టు చిన్నగా నవ్వింది.

ధర్మరాజు మనసు తేలికైంది.

అక్కడ నుంచి వాళ్ళు ఋష్యశృంగాశ్రమం వెళ్ళారు.

ఆ తరువాత రైభ్య మహర్షి ఆశ్రమం దర్శించి శ్వేత పర్వతం అధిరోహించి ముందుకు సాగారు.

వెళ్ళి వెళ్ళి గంధమాదన పర్వతం చేరుకున్నారు.

ఆ పర్వతం మీద అప్సరో భాములు విహరిస్తుంటారట.

..... పచ్చగా కనువిందుగా ఎటు చూసినా చెట్లు! ఆ పూల పరిమళాలూ, పక్షుల కిలకిలా రావాలూ, హుందాగా తలలూచే లతలూ.... ఇవన్నీ పాండవ పత్ని ఆత్మకు ఏదో సంతృప్తిని ప్రసాదిస్తున్నట్టున్నాయి. ఆవిడ రెప్ప వేయకుండా చూస్తోంది.

చీకటి పడింది.

రాత్రివేళ ఎత్తుగా ఆకాశాన ఎగిరిపోతూ పక్షులాడిస్తున్న రెక్కల చప్పుడూ, దూరంగా నక్షత్రాల కాంతి, కొండ మీది గంభీర శాంతి ద్రౌపదికి వింతయిన అనుభూతిని కలిగిస్తున్నాయి.

ఎవరితోనూ మాట్లాడాలని పించలేదు.

వెళ్ళి ఓ బండరాయి మీద ఒంటరిగా కూర్చుంది.

ఈ గంధమాదన వాతావరణంలో, ఈ చల్లగాలిలో, ఈ ఆకుపచ్చదనంలో, ఈ పూల రంగులో ఇంత చైతన్యం, ఇంత శక్తి వున్నది కనుకే కిన్నర, కింపురుష, గంధర్వ, అప్సరసలకు ఇవి క్రీడారంగాలయ్యాయి అనుకుంది ద్రౌపది.

ఆలోచన, ఆరాధనల్లోనే తెల్లవారింది.

మరునాడు ఉదయమే మళ్ళీ ప్రయాణం.

కాని, గంధమాదనం వదలి రావాలనిపించలేదు ద్రౌపదికి.

అయిష్టంగానే బయల్దేరింది.

మధ్యాహ్నానికి నారాయణాశ్రమం చేరుకున్నారు.

ఒక చెట్టు నీడన ఆగారు.

సువర్ణ శిఖరాలు గల మైనాక పర్వతం అక్కడకు చాలా దగ్గర్లో వుంది.

గంగలో మునుగుతూ, పితృ దేవగణాలను అర్చిస్తూ నారాయణాశ్రమ ప్రాంతంలో నాలుగు రోజులున్నారు.

ఒక రోజు

సువాసనా భరితమైన పద్మ మొకటి నీళ్ళలో తేలుతూ ఒడ్డుకు కొట్టుకొచ్చింది.

ద్రౌపది చూసిందది.

ఆ పువ్వు.... అదేమి సుగంధమో మత్తెక్కించింది. దానికి వెయ్యి దళాలున్నాయి. ఆ దళాల కాంతులు చెప్పలేనంత తేజోమయంగా వున్నాయి. తను పాంచాల దేశంలో వున్నప్పుడూ, ఆ తరువాత ఇంద్రప్రస్థం వచ్చాక కూడా రకరకాల పుష్పాలను తలలో ముడుచుకుంది. అవేవీ ఇప్పుడు దీనికి సరికావని పించింది. స్వచ్ఛంగా, సౌకుమార్యంగా, సుగంధాన్ని వెదజల్లుతూ ఎంత సుందరంగా వుందీ పువ్వు!.....

గిర్రున పరుగెత్తుతూ భీముడి దగ్గరకు వెళ్ళింది.

'ఆర్యపుత్రా! ఈ పువ్వు చూడు! ఈ అందం, ఈ దివ్య పరిమళం మరే పువ్వుకీ అసంభవం కదూ..

చాందీ వెండిలా ఎలా తళ తళ లాడుతోందో చూడు! ఇటువంటివే మరికొన్ని సుగంధ సుమాలు కావాలని వుంది నాకు. నా ముద్దు చెల్లించవా?' అని ప్రేమగా అడిగింది.

ప్రియురాలి కోర్కె తీర్చడం కోసం భీముడు ఆ పూల చెట్టు వున్న స్థలం వెదుక్కుంటూ వెళ్ళాడు.

వెళ్ళి వెళ్ళి పర్వత సానువుల్లో వున్న ఒక పెద్ద సాలవనం చేరుకున్నాడు. ఆ తోట మధ్య త్రోవకడ్డంగా ఒక ముసలి వానరం పడుకునుంది. దాన్ని భయపెట్టి పారిపోయేటట్టు చేద్దామని భీముడు పెద్దగా అరిచాడు.

ఆ అరుపుకి అడవి మృగాలన్నీ చెల్లా చెదరయ్యాయి. కాని వానరం మాత్రం కదల్లేదు.

భీముడికి ఒళ్ళు మండింది.

'ఈ కోతి కెంత నిర్లక్ష్యం' అనుకున్నాడు.

ఈ సారి గట్టిగా శంఖనాదం చేశాడు.

అది విని సింహాలు గర్జించాయి.

ఏనుగులు ఘీంకరించాయి.

పెద్ద పులులు గాండ్రించాయి.

వానరం మాత్రం కళ్ళు తెరచి అలక్ష్యంగా చూస్తూ 'ఎందుకలా అనవసరంగా శబ్దాలు చేస్తావ్? నా ఒళ్ళు బాగా లేదు. పడుకున్నాను. కదలలేను. నీకేం కావాలో చెప్పు. అయినా మనిషివి కదా నీకామాత్రం వివేకం లేదా?

అడవి మృగాలు అదిరి పడేలా ఎందుకలా గొంతు చించుకుంటావు? మనుషులు జంతువుల్ని ప్రేమించాలి గాని హింసించ కూడదు. నీ మొహం చూస్తే నీకు ధర్మం తెలిసినట్టు లేదు. అసలు నువ్వెవరు? ఎక్కడికి పోదామని వచ్చావు? ఈ పర్వతం మీద ఇంతకుపైన ఎక్కిపోవడానికి వీల్లేదు. ఇది దేవలోకానికి పోయే మార్గం. మానవులకు దీన్ని దాటిపోవడం సాధ్యం కాదు' అంది.

ఆ మాటలకు భీముడికి కోపం వచ్చింది.

పళ్ళు పటపట లాడిస్తూ 'ముందు దారికడ్డంగా వున్న నీ తోక తియ్యి. తరవాత తీరుబడిగా ధర్మబోధ చేద్దువు గాని' అన్నాడు.

ఆ కూపన్ (2)తో పాటు మరి రెండు ప్రశ్నలు కూడా వుంటాయి. మొత్తం నాలుగు ప్రశ్నలలో ఏ రెండైనా మీరు తీసుకొని వ్యాసాలు రాయొచ్చును. కూపన్‌లు రెండూ పెట్టడం మరిచిపోకండి!

★ వ్యాసాలలో ఉత్తమమయిన వాటికి :

(1) బ్రీఫ్ కేసు (2) చిన్నకామిరా (3) గోడ గడియారం (4) ట్రాన్సిస్టర్ రేడియో– యింకా మరికొన్ని చిన్న బహుమతులు వుంటాయి!

వీటి వివరాలు కూడా మీకు "సీరియల్" పేజీల్లోనే త్వరలో దొరుకుతాయి!

ఈలోగా మీరు కూపన్ (1) కత్తిరించి దాచుకొని ప్రశ్నలు కూడా తీసుకొని సీరియల్ చదువుతూ సంసిద్ధులు కండి!

ద్రౌపది కూపన్ నెం 1.

మీ పేరు :..............................

చిరునామా :.........................

.........................

వచ్చేదాకా— మీ [illegible] దాచండి!

—ఎడిటర్

వాడ–2. కూపన్ 2కై ఎదురు చూడండి. –ఎడిటర్

'నాకు లేవడానికి శక్తి లేదు. నీవు అంతగా వెళ్ళాలనుకుంటే నన్ను దాటి వెళ్ళు'.

'సర్వ ప్రాణుల్లోనూ పరమేశ్వ రాంశ వుంటుంది కనుక దాటి వెళ్ళడం తప్పంటారు. లేదంటే చెప్పు హనుమంతుడు సముద్రాన్ని లంఘించినట్టు నిన్నూ ఈ పర్వతాన్నీ ఒక్క ఉదుటున దాటిపోగలను' అన్నాడు భీముడు.

వానరం నవ్వి 'అయితే నా తోక కొంచెం పక్కకి పెట్టి వెళ్ళు' అంది.

భీముడు ఎడమ చేతో కోతి తోక కదప బోయాడు.

కదల లేదు.

రెండు చేతులూ కలిపాడు.

ప్రయోజనం లేక పోయింది.

శక్తంతా చేతుల్లో కేంద్రీకరించి వానర వాలం పట్టుకున్నాడు.

కనుబొమ్మలు పైకి ఎగిరి, గ్రుడ్లు పైకి వచ్చి, ఒళ్ళంతా జలదరించింది.

కాని, కోతి తోకను కొంచెమైనా కదల్ప లేక పోయాడు భీముడు.

సిగ్గుపడిపోయి తల వాల్చుకుని నిలబడ్డాడు.

'మహాత్మా! మీరెవరు? సిద్ధులా? దేవతలా?గంధర్వులా?మీరెవరో చెప్పి నన్ను అనుగ్రహించండి' అని వేడుకున్నాడు తనకంటే బలవంతుణ్ని చూడగానే భీముడికి భక్తి కుదిరింది.

'పాండవ వీరా! నేనే హనుమంతుణ్ని వాయుదేవుని పుత్రుణ్ని. యక్షులూ, రాక్షసులూ సంచరించే ఈ త్రోవలో వెళ్తే నీకు అపాయం కలుగుతుందని అడ్డగించాను. సౌగంధిక పుష్పాల కోసమేకదా నువ్వు వచ్చావు- ఈ దారిన వెళ్ళు. ఆ కనిపించేదే వనం' అని చెప్పాడు హనుమంతుడు.

భీముడి ఆనందానికి అవధుల్లేవు.

'వానర శ్రేష్ఠా! మిమ్మల్ని దర్శించే భాగ్యం కలిగినందుకు నన్ను నేనే అభినందించు కుంటున్నాను.

శ్రీరాముడి భార్య సీతాదేవిని వెదకడం కోసం వెళ్ళి నూరు యోజనాల విస్తీర్ణం కల సముద్రాన్ని దాటారని విన్నాను. అప్పుడు మీరు ధరించిన విశ్వరూపం చూపరా' అని వినయంగా అడిగాడు.

అప్పుడు హనుమంతుడు నవ్వుతూ శరీరాన్ని పెంచాడు. దిక్కులన్నీ వ్యాపించాడు.

భీముడు అన్న గారి దివ్యరూపం చూసి ఉప్పొంగి పోయాడు.

సూర్య తేజస్సులాగా ప్రజ్వలిస్తున్న ఆ కాంతిని చూడలేక కళ్ళు మూసుకున్నాడు.

ఆనందాతి రేకంతో పరవశుడైన భీముణ్ని దగ్గరకు తీసుకుని హనుమంతుడు గాఢంగా కౌగలించు కున్నాడు.

భీముడు చేతులు జోడించాడు. హనుమంతుడు తమ్ముడి శిరస్సున ముద్దుపెట్టి 'వీరుడా! సౌగంధికా పుష్పాలు తీసుకుని నువ్వున్నచోటికి తిరిగిపో. అవసర మనుకున్నప్పుడు నన్ను తలచుకో. నీ గొంతుతో నా గొంతు కూడా కలిపి శత్రుకోటి గుండెలను పగలగొడతాను. అర్జునుడి రథ కేతనం మీద నేనుంటాను. మీకు జయం కలుగుతుంది' అన్నాడు.

భీముడు తటాలున వంగి హనుమంతుడి పాదాలు తాకాడు.

మరుక్షణం అతనొక్కడే మిగిలాడక్కడ.

వాయు పుత్రుడు కనిపించకుండా మాయమయ్యాడు.

భీముడు విభ్రాంతుడైపోయాడు.

......దిక్కులన్నీ చూస్తూ నిలబడ్డ అతని మనస్సులో ద్రౌపది మెదిలింది. గబగబ వెళ్ళి సౌగంధిక కమలాలు కోసుకుని ద్రౌపది వున్న చోటుకి తిరుగు ప్రయాణ మయ్యాడు.

* * * * * *

సౌగంధికా పుష్పాలు చూసి ఆనందంతో ద్రౌపది కేకిసలు కొట్టింది.

నారాయణాశ్రమ ప్రాంతమంతా అద్భుతమైన పరిమళాలతో ఘుమ ఘుమ లాడి పోయింది.

ఆ పరిమళాలు ఆచుకోలేక ద్రౌపది సర్వేంద్రియాలూ అవశమై పోయాయి.

'కాని అర్జునుడు లేకుండా ఈ పూలెందుకూ? ఈ పరిమళాలెందుకూ' అనిపించింది ద్రౌపదికి.

ఆ వూహ రాగానే రోజులన్నీ మళ్ళీ పేలవంగా, రంగూ రుచీ లేనట్టు తోచాయి రాత్రులన్నీ పునః పున రుదిత సుదీర్ఘ సమస్యలయిపోయినట్టు భయపడింది

ఎప్పుడొస్తాడో అర్జునుడు!

ద్రౌపది కుటీరంలో నించి తోటలోకి, తోటలో నించి కుటీరంలోకి కాలుకాలిన పిల్లిలాగా తిరుగుతోంది.

పక్షుల్నీ, చెట్లనీ, ఆకాశాన్నీ, నదినీ, కాల్వనీ, నీటి బుగ్గనీ, పూలనీ అన్నిటినీ అడిగింది

'అమ్మా! నక్షత్రాల్లారా! దయ చేసి నా ప్రియ వల్లభుడ్ని మీ వెలుగు దారిన నా యింటికి నడిపించండి నీలి మబ్బుల నింగీ! నా ప్రాణేశ్వరుణ్ని కాపాడు వృక్ష రాజములారా! నా సఖుడికి ఆశ్రయ మీయండి మలయ మారుతమా! అర్జునుణ్ని నా కుటీరానికి తీసుకురా' అని చేతులెత్తి మొక్కింది

అవేవీ బదులివ్వక పోవడంతో ద్రౌపదిని నిరాశ ఆవరించింది అక్కడే ఆ కుటీరం ముందే వట్టి నేల మీద పడుకుంది

భీముడు వచ్చి చూశాడు

వెన్నెల ద్రౌపది ముఖం మీద పడుతోంది మెల్లగా దగ్గరకు వెళ్ళి ఆవిడకు నిద్రాభంగం కలగ కుండా చేతుల మీదకు చేర్చుకుని కుటీరం లోపలికి తీసుకు వెళ్ళాడు అభ్యంతర మందిరాలలో హంసతూలికా తల్పం పై శయనించ వల్సిన పాంచాల రాజపుత్రి కటిక నేల మీద శయనించ వలసి వచ్చింది ద్రుపద మహారాజు ఈ సుకుమారిని మా చేతుల్లో వుంచుతూ 'తల్లీ! అనంత వైభవాలతో, యోధాను యోధులైన అయిదుగురు భర్తలతో అమర సుఖాలు పొందు' అని దీవించాడు

అదంతా అబద్ధమైంది ఆయన దీవెనలన్నీ గాలికి కొట్టుకు పోయాయి

మా వీరత్వం, మా తెలివి తేటలు, మా బలం, మా ప్రజ్ఞ, మా పౌరుషం అన్నీ ఎప్పుడో మంట గలిసాయి ఇప్పుడు ఎక్కడో ఒకచోట ఏ పొదల చాటునో, చెట్ల చాటునో రహస్యంగా బ్రతకాల్సిన దౌర్భాగ్యం ఏర్పడింది- అనుకుంటూ భీముడు కుటీరం తలుపు కానుకుని నిలబడ్డాడు

ద్రౌపది ఉన్నట్టుండి ఉలిక్కి పడి లేచింది

'యాజ్ఞ శేనీ! పడుకో నేనిక్కడే నీకు తోడుగా వున్నాను తెల్ల వారేందుకు ఇంకా చాలా వ్యవధి వుంది' అన్నాడు భీముడు

వెళ్ళి అరుగు మీద కూర్చున్నాడు

ధర్మరాజూ, నకుల సహదేవులూ కూడా అక్కడే వున్నారు

మరుసటి రోజు ప్రయాణం గురించి మాట్లాడు కుంటున్నారు వాళ్ళు భీముడికి వాళ్ళ మాటలు వినే ఓపిక లేకపోయింది చల్లగాలికి నిద్ర పట్టింది

(ఇంకా ఉంది)

# 'జూడో' పోటీలలో విచిత్రాలు



'జూడో, 'కరాటే' అంటే యీ తరం యువతకు వ్యామోహం. పెద్దలు అభిమానంతో ఆదరిస్తున్నారు. మన దేశీయ క్రీడల కన్న విదేశ క్రీడలను ఆదరించుట మనకు అలవాటు. పాశ్చాత్య క్రీడలతో బాటు 'చైనా, జపాన్' లలో ప్రాచీన కాలము నుండి ఆదరణ పొందుచున్న జూడో, కరాటే, యితర క్రీడలను మనము యిప్పుడు అభిమానించు చున్నాము. ఈ క్రీడల వలన ఆత్మరక్షణ కన్న విదేశ క్రీడలలో ప్రవేశం పొందుటకు మన యువత ఎక్కువ ఆశక్తి చూపుతున్నారు.

కొన్ని రోజుల క్రితం కాలికట్ (కేరళలో) లో జరిగిన జాతీయ జూడో పోటీల సమయములో ఆసక్తికర మైన విశేషాలు కొన్ని జరిగాయి. పోటీలలో పాల్గొన్న వారు ముఖ్యముగా మహిళా క్రీడా కారిణుల తల జుట్టు పెద్దగా యుండుట, నిబంధనలకు వ్యతిరేకమని నిర్వాహకులు అభ్యంతరము తెల్పారు. జుట్టు కత్తిరించుటకు క్రీడాకారిణులు ఒప్పుకొన లేదు. జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వాహకులు మహిళా పోలీసుల సహకారముతో క్రీడాకారిణుల పొడుగాటి, అందమైన జుట్టు కత్తిరించి, పోటీలలో పాల్గొనుటకు అనుమతించారు. అతివారు జూడోపై యున్న వ్యామోహము కొద్ది తమ అందమైన తల జుట్టును వదులు కొనుట విచిత్ర మనిపించినది.

మరొక వింత-పోటీల సమయములో 'రిఫరీ' నిర్ణయములను వ్యతిరేకించి, క్రీడా స్థలములో భైఠాయించిన క్రీడాకారిణులను మహిళా పోలీసులకు పెద్ద సమస్య అయినది. జూడో క్రీడా కారిణులను అదుపులో పెట్టుట, వారిని బయటకు పంపు సమర్థత ఆ పోలీసులలో కనిపించలేదు. పోలీసులకు జూడో, కరాటేలలో ప్రవేశం యున్నచో యీ బాధ యుండేది కాదు అని పోటీలను తిలకించుటకు వచ్చిన వారు అభిప్రాయపడ్డారు.

– ముకరమ్

# కథల వర్క్‌షాప్-4

## హనీమూన్ ఛలో

"నీకు నీవారు లేరు నాకు నావారు లేరు' ఛల్ మోహనరంగా!" అంటూ ఎగిరిపోవడం కాదు "ఛలో! హనీమూన్" అంటే.. పెళ్ళి అవ్వాలి! అనక ఈ "బలాదూర్" అన్న మాట! మనకి పెళ్ళికాంగానే మూడు "నిద్దర్లు" తర్వాత తీర్థయాత్ర ముఖ్యంగా 'తిరుపతి'కో "శ్రీశైలాని"కో నవదంపతుల్ని త్రోసేయడం యీ మధ్య కొందరు చేస్తున్నారు కాని "హనీమూన్" సంప్రదాయం మాత్రం మనకి కొత్తదే! అందుకే చాలా మంది తీరని కోరికగానే దీన్ని అవగతం చేసుకున్నారు. మధ్యతరగతి యిరుకు కొంపల్లో- "శయన సుఖం" లేకనే కొన్నాళ్ళు జంట పక్షుల్లా తిరిగి రావాలన్న కోరికలున్నట్లు రాశారు చాలా మంది (!?) హాస్యం ప్రణయం మిళాయించి కొత్త ప్రదేశాలు- అక్కడి గమ్మత్తులు చిత్ర విచిత్రానుభవాలు గట్రా రాయడానికి- మనవాళ్ళకి అవకాశాలు లేక గాబోలు వూహాగానం చేయలేకనే అయ్యుంటుంది చాలామంది వర్ధమాన రచయితలు హనీమూన్ ప్రతిపాదన మీదనే యితివృత్తం పూర్తి చేసుకున్నారు. హాస్య ప్రధానంగా వున్న కథల్ని- వేస్తున్నాము.

అయితే యిందులో మన సంఘం- మన దేశం వున్న దీనస్థితిని చూసిన యిద్దరు దంపతుల లేటు హనీమూన్ కథ వున్నది- అదీ ఎంపిక చేశాము! హనీమూన్ వెళ్ళే నవదంపతులకి మనదేశం స్థితిగతులు తెలుస్తాయి.- "వర్క్‌షాప్" రచయితలకి పాఠకులకి కూడా మరొక శుభవార్త - 'కథల కాణాచి' శీర్షిక ఈ సంచికలో చూస్తారు!

-ఎడిటర్

ఈసారి 'లక్కీడిప్'లో చందా బహుమతి పొందిన వారిపేరు
చావలి రాజ్యలక్ష్మి (కర్నూలు)
వీరికి 6 మాసాలు ఆంధ్రసచిత్ర వారపత్రిక పంపబడుతుంది

## హనీమూన్ ఛలో

చాలాకాలానికి తనకోరిక నెరవేరుతున్నదన్న ఆనందం సునంద మనస్సును పట్టపగ్గాలు లేకుండా చేస్తోంది.

కరెక్ట్‌గా పెళ్ళయిన అయిదేళ్ళకు హనీమూన్ వెళ్ళటం కుదరటం ఆ ఆనందానికి అసలు కారణం. వారం రోజుల క్రితం భర్త ప్రభు వచ్చి మనం టూర్ వెళ్తున్నాం అని చెప్పడంతో ఆనందంతో ఉబ్బితబ్బిబ్బై భర్తకు అర్జంటుగా ఒక ముద్దు కూడా యిచ్చేసింది

సునంద ఎన్నో ఊహలతో దాంపత్య జీవితంలోకి అడుగు పెట్టింది. అప్పట్లో భర్తకు ప్రభుత్వోద్యోగం రాక, సంపాదన చాలీచాలక హనీమూన్ ప్రోగ్రాం వాయిదా పడుతూ వచ్చింది. దానికి తోడు అత్తమామలు .. కొడుకుని వదిలిపెట్టి ఉండలేక పోవటంతో ఎటూ వెళ్ళటానికి కుదిరేది కాదు.

ప్రభుకి గవర్నమెంట్ ఉద్యోగం రావటం, యిలా అనకాపల్లికి రావడం జరిగాయి. దాంతో యిద్దరికీ ఏకాంతం అయితే దొరికింది కాని సునంద మనస్సులో ఉన్న కోరిక హనీమూన్ వెళ్ళటం మాత్రం తీరలేదు.

* * * *

'సునీ.. యింకా తయారవ్వలేదా అవతల ట్రెయిన్‌కి టైమ్ అవుతోంది! ప్రభు హెచ్చరికతో యిహ లోకంలోకి వచ్చింది సునంద.

'ఆ అంతా సిద్ధం చేశాను మీదే ఆలస్యం' అంటూ ముందుగానే సిద్ధం చేసిన బెడ్డింగ్ తీసుకొని బయటకొచ్చి రిక్షాలో పెట్టించింది. తాళం వేసి లాగి చూసి ప్రభు కూడా వెనకాలే రిక్షా ఎక్కాడు.

టిక్కెట్ ముందుగా రిజర్వు చేసుకుని ఉండటం వల్ల... తీరుబడిగా ప్లాట్‌ఫామ్‌లో సిమెంట్ బెంచీ మీద చతికిలబడి రైలు కోసం ఎదురు చూస్తూ కూర్చొన్నారు

'ఏవండి యివాళంతా ముసురుగా వుంది మనకిక్కడ... మద్రాస్‌లో కూడా అంతేనా?' అంది సునంద వాతావరణం సరిగ్గాలేక పోతే ఏం ఆనందం వుంటుంది టూర్‌లో అన్న భయంతో.

'ఇక్కడ ముసురుగా ఉన్నంత మాత్రాన మద్రాస్‌లో కూడా యిలాగే ఉండాలన్న రూలు లేదు అయినా ఈ ముసురు రేపొద్దున్న కల్లా తగ్గి పోతుంది' అన్నాడు. యిదేమంత సీరియస్ విషయం కాదన్నట్లు చూస్తూ.


సునంద మాత్రం మనస్సులోనే వేయి దేవుళ్ళకి మ్రొక్కుకుంది ఎటువంటి అవాంతరం జరగకుండా ప్రయాణం జరగాలని...

రైలు వస్తోందన్న సూచనగా గంట మ్రోగటంతో ప్రయాణీకులంతా లేచి సామాన్లు సిద్ధం చేసుకుంటున్నారు.. రైలు ఆగగానే ఎక్కడానికి. రైలు ప్లాట్‌ఫాంమీద ఆగగానే సునంద, ప్రభు రిజర్వేషన్ కంపార్ట్‌మెంట్ ఎక్కి బెర్త్ అవి సరిచూసుకొని సామాన్లు సర్ది రిలాక్సేషన్ ఫీలవుతూ కూర్చున్నారు.

కంపార్ట్‌మెంట్ అంతానిండివుంది. ఒకటి అరా సీట్లు వున్నా అవి మధ్యలో రాజమండ్రిలో... వాళ్ళకోసం కేటాయించినవి కావటంతో ఖాళీగా ఉన్నాయి. ఎవరో ప్రక్క బెర్త్ ఆయన రేడియోలో పాటలు వింటున్నాడు. భార్య.. సునందలోని ఉత్సుకత ఆమె మొహంలో ప్రస్ఫుటంగా ప్రభుకి కన్పించి పెదాలపై చిర్నవ్వు వెలిసింది...

రైలు అనకాపల్లి దాటగానే వేగం పుంజుకొని. కిటికీలోంచి చల్లగాలి లోపలికి విసురుగా వీస్తుంటే కిటికి మూసి వేసి వీక్లీ ఒకటి చేతిలోకి తీసుకొని తిరగేయసాగాడు.

యింతలో ప్రక్క బెర్త్ ఆయన రేడియో వాల్యూమ్ పెంచి నట్లున్నాడు స్పష్టంగా వినబడ్తోంది.



"ఆకాశవాణి.. విశాఖపట్టణం నుంచి అందిన సమాచారం ప్రకారం రానున్న యిరవైనాలుగు గంటల్లో కోస్తా ఆంధ్రాలో పెనుగాలులతో కూడిన వర్షం పడవచ్చు. గత యిరవై నాలుగు గంటలుగా కురుస్తున్న వర్షం వల్ల ఏలూరు, తమ్మిలేరు పొంగి బస్సు రాకపోకలకు అంతరాయం కల్గటంతో... బస్సుల్ని నిలిపివేశారు. యింకాచాలా చోట్ల వాగులు, కాలువలు, పొంగుతున్నట్లు వార్తలందుతున్నాయి. తిరిగి వాతావరణ సమాచారం యింకో గంటకు వింటారు" రేడియో ఆపి.. కాలం కాని కాలంలో ఏమిటండి ఈ వర్షాలు...అంతా కలికాలం- ఉపోద్ఘాతంగా అన్నాడాయన ప్రక్క బెర్త్‌మీద పడుకొని ఉన్నాయన్ని ఉద్దేశించి..."నాకు ఈ వర్షాలను చూస్తే చాల యిదిగా ఉందండి. నేను అర్జంట్‌గా ఒంగోలు వెళ్ళాలి" అన్నాడు పడుకొన్నాయన.. బాధగా...

ఆ మాటలతో ఉలిక్కిపడ్డట్టు లేచిన సునంద ప్రభు వంక చూసి ఏమిటిదంతా అన్నట్టు బాధగా చూసింది. ప్రభు లేచి సునంద ఉన్న బెర్త్‌మీద చేతులుంచి "రైల్వే లైన్ అంతా క్లియర్‌గా ఉంటుందిలే. వర్షాల వల్ల రైళ్ళు ఆగటం అంటూ ఉండదు" అన్నాడు అనునయంగా

యింతలో రాజమండ్రి స్టేషన్ రావటంతో రాజమండ్రి ప్లాట్‌ఫాం అంతా ప్రయాణీకుల హడావిడి కలకలంతో నిండిపోయింది వాతావరణం మీద చర్చలతో...

ప్రభు కూడా క్రిందకు దిగి బయటవాళ్ళ మాటలు విన్న దాన్ని బట్టి రైలు యింకో రెండు గంటలు రాజమండ్రి లోనే ఉంటుందని అర్థం చేసుకొన్నాడు. వచ్చి భార్య సునంధతో అదేమాట చెప్పటంతో ఆమె ఒక్కసారిగా నీరుకారిపోయింది. ప్రయాణం తాలూకూ ఆనందం అంతా పోయి దిగులుచోటు చేసుకుంధి. ఆమె మనస్సులో. మళ్ళీ తర్వాత వార్తల్లో ఏలూరు- తాడేపల్లిగూడెం మధ్య రైల్వేలైనుమీద నీళ్ళు నిలవటంతో రాజమండ్రి... విజయవాడల మధ్య రైళ్ళరాకపోకలు నిలిచిపోయాయని ప్రకటించటంతో... సునందలో టూర్ తాలూకూ ఉత్సుకత పోయి దానిస్థానే తుఫాన్ తాలూకూ సమాచారంపై ఆసక్తి పెరిగి అందరి మాటలు, చర్చలు వింటూ కూర్చుంది, తెల్లవారుజామువాకా.

రైలు ఆగిపోవటంతో చేసేదేమీలేక ప్రయాణీకులు తమ తమ సామాన్లని రైల్వే క్లోక్‌రూంలో భద్రపరిచి ఊరుమీద పడ్డారు కొంతమంది గోదావరి బ్యారేజి వైపు దారి తీశారు గోదావరి నీరు ఏ మాత్రం పెరిగిందో చూడటానికి...

అలా అనుకోని అవాంతరంతో రాజమండ్రి స్టేషన్‌లో రెండు రోజులు గడిచే సరికి సునందలో విచిత్రమైన మార్పు కల్గి, ఏమిటో ఈ అకాల వర్షాలు, తుఫాన్‌లు.. వాటి ప్రభావం వల్ల జన సామాన్యం ఎన్ని యిక్కట్లు పాలవుతున్నారు. నిలువనీడ లేకుండా, సరియైన తిండి నిద్ర కూడా కరువై భయంతో బిక్కు బిక్కుమంటూ గడపడమంటే... మాటలా... వీళ్ళతో పోల్చుకుంటే తను ఎంత హాయిగా బ్రతుకుతున్నాను అనుకొంది మనసులో ..ఎంత వర్షం వచ్చినా, తుఫాన్ వచ్చినా తనకే లోటురాదు. తిండికి, నిద్రకు... అంటే మనిషికి నిత్య అవసరాలైన కూడు, గుడ్డ, యిల్లు తను పొందినా తనలో యింతా తృప్తిలేదు. వాటికి మించిన ఆనందం యింకా పొందాలన్న తపన టూర్లతో, హనీమూన్ లతో తను పొందే తృప్తి కొంత కాలమే, కాని జీవితం ఏరకమైన ఈతి బాధలు లేకుండా గడపగలిగితే ఉండే తృప్తి శాశ్వతము అనుకుంది.

- భోగాది వేంకటేశ్వర్

వెళ్లంటే వెళ్లే మరి !

విడిది యింతా అంతా సందడిగా ఉంది.

బాజాలు, భజంత్రీలు, వీటిని చీలుస్తూ పట్టుచీరెల విసవిసలు, ముత్తయిదువుల ముచ్చట్లు, పడుచు పిల్లల దొంగచూపులు, వాటివెనకాతల వాళ్ల దుస్తుల సెంటువాసనలు!

పెళ్లికి పెళ్లి కూతురీడు కన్నెపిల్లలేనా వస్తారు? పెళ్లీడు కుర్రాళ్లూ వస్తారు!

ఉదయం లగ్నం.

లగ్గం వేళ సమీపిస్తున్నా యింకా, "కాఫీలో, యిడ్డెనులో మాకందనేలేదో" అని హడావుడి, ఫిర్యాదులు ఒక ప్రక్కన జరుగుతూనే ఉంది.

"సోడాలర్రో లైమ్‌జ్యూసులర్రో" అని పిల్లలకి కడుపు నొప్పిలొచ్చిన తల్లుల సొద మరో ప్రక్కన.

"ఆకులు, వక్కలు - పసుపేది...ఎక్కడ" అనీ...

"అయ్యో! ఆ పట్టు చీర లిలా తెమ్మనండి. అర్రరే ! యింకా చిల్లర తెప్పించనేలేదా ? అర్ధలూ, పావలాలు మార్పించండి" లాంటి సంరంభపు నినాదాలు.

బాజా భజంత్రీలు ఎంత ఉధృతంగా ఉంటేనేం? అవతల "మైకు"లో "పెళ్ళి పెళ్ళి" పాట దంచేస్తూఉంటేనేం ..

మగపెళ్లివారి తరఫున ఆడవాళ్లూ, మగాళ్ళకు మళ్లే వున్నారు. ఓహ్! వాళ్లదే రీవి దర్జా! ఆడపిల్లవారి వంక మగాళ్లు...ప్చ్! ఆడపెళ్లివారు కదా పాపం అలాగే ఉన్నారు. మరి.

గోపాలం మగపెళ్లివాడు.



అచ్చం అలాగే కాఫీ రాలేదని గట్టిగా గొనుక్కున్నాడు. అతగాడి దుస్తులు నలిగి, జుట్టు రేగింది. అయినా అందంగా వున్నాడు. ఈతచాపమీద - రాత్రి తెల్లార్లూ పేకాడిన ఈత చాప మీద కూచొని 'కాఫీ'ని తల్చుకున్నాడు.

ఏ ప్రౌఢా అతగాడి మాటలు వినలేదు.



ఏ పూర్వసువాసినీ అతగాన్ని 'అయ్యో నాయ్నా' అనడానికటుకేసి రానేలేదు.

ఓ కన్నెపిల్ల మాత్రం చూసింది.

అతగాడి కాఫీ తపస్సును కటాక్షించింది!

మరి ఐదునిమిషాల్లో గునగునా మరచెంబుతో వచ్చి, చెంబు నిండా కాఫీ, ఆ ప్రక్కనే కంచు గళాసూ పడేసింది.

ఆ చిన్నది పరికిణీ ఓణీ పట్టువి వేసుకుంది. నాగరం, "జెడకువ్వెలూ" పెట్టుకుంది. కాటుకా, బొట్టు , పచ్చని బంగారంలాంటి మొహంతో కొట్టచ్చినట్లు కనిపిస్తున్నాయ్.

**మొగలి పువ్వులా వచ్చింది!**

మెరుపుతీగెలా వెళ్లిపోయింది !!

ఆ పిల్లను చూస్తూ మరచెంబు మీద చెయ్యి వేసేడేమో,గోపాలం "అమ్మ" అన్నాడు. అతని చూపుడు వేలు "చుర్రున" కాలి వూడిపోయింది. మరచెంబు కంచుది కదా కాఫీ వేడి "పొక్కు". పది గజాల కవతల అంత సందడిలోనూ, అంతకోలాహలంలోనూ, ఆ విద్యుల్లత వెడుతూ యిలా వెనుదిరిగి చూసి యితగాడి అబసంతితనానికి నవ్వేసింది.

మొదట వేలు చప్పరించుకుని, ఆనక ఫరవశంగా, మరచెంబుడు కాఫీ తాగేశాడు గోపాలం! అది వంట బ్రాహ్మడు కలిపిందయితేనేం? మరుగుతూ ఉండి వేలు చురికి మూతి కాలిపోతేనేం? ఆ చిన్నదానికి తన మీద కలిగిన మక్కువకి, కృతజ్ఞతాచిహ్నంగా మరచెంబుడు కాఫీ తాగ లేడాతను?

ఇంతకీ ఎవరా ముగ్ధ ?

అవతల "వాయించండర్రా వాయించండి"...కేకలు! మంత్రాలూ...అవి కంఠ తావచ్చినవాళ్ళకీ మంత్రాల్లా వుంటాయి మరి! వాటితో గుక్కతిప్పకోకుండా వెళ్లిపోతున్నది.

గోపాలం లేచి వెళ్లాడు చూద్దామని. ఐతేనేం లాభం. లగ్గమంటపం చుట్టూ "ఆడకోట కట్టేశారు." ఎక్కడ చూసినా పట్టుచీరలు, పూలకొప్పులు,గంధం మెడలు.

"ఏది బాబూ!...కాస్తయిసింటారా...అయినా గాపోయినా యిదేం వేడుకర్రా మొగాళ్లిలా ఎగబడతారూ...నీకూ అవుతుందిలే ..పెళ్లి" అన్నది ఒకావిడ చల్లగా చీవాట్లు వేసినట్లు.

ఓ పదేళ్ల పాప, మరో ఏడేళ్లపాపడూ



ఎడంగా యీత చాపమీద కూచుని సోడాలమూతలతోనూ,తామలపాకుల యీనె లతోనూ ఆడుకుంటున్నారు. గోపాలం మగపెళ్లి వాడేకాని యిరువేపుల వాళ్లకీ అంత దగ్గర చుట్టరికం వున్నవాడుకాదు. కాస్త వేలు విడిచిన బాపతు. తన మేనత్త బలవంతం మీద అమెతో పాటు వచ్చిన వాడు.

అయిద్దరి పిల్లల దగ్గిరసా కూచు న్నాడు. ఏడేళ్లకే ఆ పావ పదహారేళ్ల సిగ్గు ప్రదర్శించింది. దబ్బ పండు ఛాయతో, నిగనిగలాడే బుగ్గలు, కంది పోగా యిలా దొంగచూపు చూసింది.

"ఏయ్ పాపా ! నీపేరేమిటి?" అడగకుండా ఉండలేకపోయాడు గోపాలం.

'శ్యామల' నోట్లో వేలు పెట్టుకుం దునా మానునా అన్నట్లు తటపటాయించి, చివరికి అవేలు ముక్కున ఉంచుకుని చెప్పింది!

"మరి నువ్వంత పచ్చగా, కర్పూర బొమ్మలా ఉన్నావు కదా? అదేం పేరు? యించక్కా 'జ్యోతి' అనకూడదూ"...

అతగాడి అలంకార ప్రీతిమీద, పాండిత్యం మీద ఆ పిల్లకు మోజు కలిగినట్లు లేదు. కాని అతగాణ్ణి పూర్తిగా నిరాశ పర్చడం ఎందుకని "మా అక్కయ్య పేరు జ్యోతి తెలుసా" అన్నది.

"అచ్ఛా! మీ అక్కయ్య కూడా ఉందన్నమాట? ఏదీ మరి" కుతూహలం వ్యక్తపరిచాడు గోపాలం.

"అయ్యో! పాపం! మాతో మా అక్కయ్య కూడా రాదా ఏమిటీ ? మా అక్కయ్య, అమ్మ అంతా వొచ్చారు తెల్సా?"

"మరి ఐతే మీ అక్కయ్య తెల్లగా ఉంటుందా?"

కళ్లు చక్రాల్లాగ తిప్పకుంది శ్యామల.

"మా అక్కయ్య పదకొండో క్లాస్ చదివింది తెలుసా?" అన్నది.

వాళ్లక్కయ్య గురించి చులకనగా మాట్లాడేవారికదే శిక్ష అనుకుంది కాబోలు!

"అక్కయ్య వీణ వాయిస్తుందికూడా" పాపకి సాయంగా పాపడు కూడా గొంతు కలిపాడు.

ఆ పిల్లల ముద్దుమాటల వెనుక దాగి ఉన్న అహంకారం గోపాలాన్ని చకితున్ని చేసింది. అన్నాడు కొంటెగా చూస్తూ "ఐసీ ...మరి ఇప్పుడెక్కడుంది? ఒకసారి పిలుస్తావూ"

శ్యామల వెంటనే 'రాదు' అడ్డంగా తలకాయ ఊపేసింది.

కాని తమ్ముడు చిట్టిబాబు 'ఓ వస్తుంది', అంటూ దుడుగ్గా పరుగెత్తాడు.

గోపాలం గబిక్కున ఉలిక్కిపడ్డాడు. అక్కణ్ణించి జారుకుందామా అనుకు న్నాడు. "నేరకపోయి వేశానా ప్రశ్న. యింతకీ ఆ పిల్లకదెన్నేళ్లో ఉండి... మరో ఇద్దరమ్మలక్కల సాయంతో వచ్చి... తన బుగ్గలు పొడిచేసునా? హోరి, భగవాన్ ! అనక అత్తయ్య ఆ మిగిలిన భవిష్యం తీసే స్తుంది." అంటూ బెంగపడ్డాడు.

చిట్టితమ్ముడు సిసింద్రీలాగ నెతికాడు జ్యోతిని.

"అక్కయ్యా! అక్కయ్య ! అల్లా యన నిన్ను రమ్మన్నాడే" అన్నాడు. కొంగుపట్టుకొని లాగి

"ఎవర్రా! ఎక్కడా?" అంది వాడు లాగిన పైట మీదికి లాగి సర్దుకుంటూ పాంజువాల పట్టీలు తొడుక్కున్న జ్యోతి లాంటి జ్యోతి!

"నువ్వు మరచెంబుతో కాఫీ యి[illegible], అయినేనే .." అంటూనే వాడు అక్కయ్య చెయ్యి బుచ్చుకుని విడిదిపోలు దాకా పచ్చే స్వాడు.

అంతవరకూ కుతూహలంగానే నచ్చిన ఆ పిల్ల జ్యోతి అక్క[illegible] టక్కున అగి "ఎవర్రా అయన?"...అనడిగి ఆ వెంటనే "తంతాను కాబోలు" అని తమ్ముడ్ని విడి పించుకొని 'తుర్రు' మంది. అలా పారిపో తూనే గోపాలాన్ని చురమురా చూసి మరీ మాయమయింది.

అది చూపు కాదు మెరుపు !!

గోపాలానికి గొప్ప ఇరుకున పడ్డట్ట యింది. అంతలో చిట్టిగాడు ఓడిపోయిన మొహంతో వచ్చి 'రాదుట' అన్నాడు.

"రాదూ? మరేమంది?-"

"తంతానంది-" చిట్టి మాటలకి శ్యామల ఫక్కున నవ్వేసింది. అంతలో గోపాలం మొహం చూసి నోరు దొప్ప చేత్తో మూసుకుంది. గోపాలమూ నవ్వా లనీ, నవ్వులాంటిది నవ్వేశాడు.

తిరిగి శ్యామల బుగ్గన వేలుంచుకుని పరిశీలనగా చూసి "ఎన్నో క్లాసు చదివావు" అంది.

"పదిహేనో క్లాసు" - నవ్వుతూ పిల్ల బుగ్గమీద చిటికె వేశాడు గోపాలం పాలబుగ్గ కందిపోయింది.

చిట్టి శ్యామల గెడ్డం పుచ్చుకొని "పదవే అక్కా పోదాం నాకు ఒక్కపొడి కావాలి"... అని మారాంలో పడ్డాడు.

"నేకొనిపెడతారొండి"అంటూగోపాలం గబిక్కున లేచి, చిట్టినెత్తుకుని శ్యామలని విడిపించుకొని బయల్దేరాడు పెళ్లి బాజాలకి



## సిప్పీసాబ్! బైబై!



'షోలే' దర్శకుడు రమేష్ సిప్పీతో 'ప్రేమ' వ్యవహారానికి కిరణ్ జునేజా గుడ్‌బై కొట్టేసిందట. తననేదో గొప్ప నటిని చేస్తాడన్న ఆశతో చెంతచేరి మురిపించినా సిప్పీ పట్టించుకోకపోవటంతో మరోదారి వెతుక్కుంటోంది జునేజా. ఈయనేదో వుద్ధరిస్తాడనుకొని నాకు వచ్చిన అనేక మంచి ఆఫర్లను వదులుకున్నాను అని యిప్పుడు వాపోతోందట-చేతులు కాలాక....అన్నట్లు. ప్రేమ పిచ్చిలో అప్పుడు యివన్నీ గుర్తుకురాని జునేజా యిప్పుడు కళ్లుతెరిచి వాస్తవాన్ని గ్రహించింది కాబోలు యిప్పుడు గురుదత్ ఆశ్రయం కోసం అర్రులు చాస్తోందట. మరి ఈయనేం 'పుణ్యం' కట్టుకుంటాడో?

---

దూరంగా బజార్లోకి. అదో అసంకల్పిత చర్య!

"ఏమనుకుంది చెపుమా ! ఆ పిల్ల".. అన్న సంకోచమే అతనికి పదేపదే కలిగింది.

ఆ ఆందోళనతోనే, జేబులో ఉన్న పదిరూపాయలతోనూ అడ్డమైనవీ, అడిగినవీ, అడగనివీ కొని మేపి, బొమ్మలూ బిస్కత్తులూ చేతుల్లో ఉంచి విడిదికి చేరుకున్నాడు.

అప్పటికపుడే వడ్డనల కందుకుంది పెళ్లి! పెళ్లికొడుకు ఓ షార చాపమీద ఇష్టపరివారం మధ్య కూచొని గోడకేసి తిరిగి దొంగతనంగా సిగరెట్ కాల్చుకుంటున్నాడు.

" రండి! రండి! మగపెళ్లివారందరూ రండి! వడ్డనలైపోయాయి."

కేకలువినిపించినా, గోపాలం కాతరు చేయలేకపోయాడు.

తనెవరు? ఆ పిల్లలెవరు? ఇదంతా తనెందుకు చేసినట్లు ? ... తప్పుచేసినట్లు ఫీలయ్యాడు.

పెళ్లి సందడంతా అతనికి ఆందోళనైపోయింది. తప్పడిపోయిన పిల్లాడిలా మేనత్త కోసరం వెతుక్కొని "అత్తా! అత్తా ! నేనర్జంటుగా ఊరికి వెళ్లిపోవాలి గానీ... నువ్వు అనక రావూ" అని బ్రతిమాలుకున్నాడు.

"అయ్యో ! అదేం అర్జంటురా ఇపుడా నాగవల్లి అవనీ పోదాం, అని అత్తయ్య అడావుడిగా మందలించింది. కాని అతగాడికాలు అక్కడ నిలవలేదు.

ఎలాగో వచ్చి బస్సులో పడ్డాకా, కాస్త తెప్పరిల్లింది ప్రాణం.

## 2

తనెందుకు హడలిపోయేడు? తనకేం తెలియదు. తన 'కాలేజి' అంతా (ఒక్కమాటలో తెలుగులో చెప్పాలంటే) 'పడివచ్చే' శారదకి ప్రేమలేఖ రాయ సాహసించిన తను? ఓ చిన్న పిల్ల చూపులకి హడలి పారిపోవడమే!... ఎంత మాట?

బస్సు మరింత జోరుగా పరిగెత్త కూడదూ. "అచ్చం పెళ్లికూతురిలా ఉందని"నిపించింది. ఆ పిల్ల గురించి ఆలోచించకూడదు అని అతగాడు చేసిన ప్రయత్నం సాఫల్యం ఆ తలంపు...

అత్తయ్య రాకుండా యింటికెడితే... బొమ్మ మొదలు బావిలో నీళ్లు తోడుకునే పొరుగు నున్న సుందరమ్మగారిదాకా అంతా పొడుచుకు తింటారని -బస్సు దిగగానే బాబయ్యగారింటికెళ్లలేదు గోపాలం.

సినిమా హాలు కేసి నడిచాడు.

సరిగ్గా టికెట్టుకి చాలిన చిల్లర మిగిలింది. అరగంటయిన సినిమాలో కూచున్నాడు.

మొదట జ్యోతి జ్ఞాపకం వచ్చింది. సినిమా అవుతూనే వుంది. కాని జ్యోతి తలంపు తరవాత దాహమేసింది.

జేబులో (నయా) పైసలు రెండే మిగిలాయి. మరి తంతే (నయా) పైసలేదు. దాహం రెండింతలయింది.

విసుక్కున్నాడు.... "ఉదయం జ్యోతి విన్నది గనక మరచెంబుడు కాఫీ తెచ్చి వడేసింది...ఎంత అమాయకత్వం. కాని ఇపుడు సోడా అనుకుంటే ఎవరిస్తారు? మరింత నాలుక ఎండిపోతుంది తప్ప."...

"ఎంత తీరుగా ఉంటుంది జ్యోతి ముక్కు"-అదే ముక్కూ మొహం తెలియని చిన్నదాని తలంపునించి పారిపోదామని సినిమాలో తలదాచుకున్న గోపాలం బి.ఏ. విగ్రహం-

జ్యోతి అతగాడి 'దాహం' సంగతి వినలేదు. పైగా యింటర్‌వెల్‌లో సోడాల వాడు ఉడికించేడు 'సోడా' 'సోడా' అని తనచుట్టూరా అమ్మి.

అవతల పంపుదగ్గరకి పోయి దోసిలి పట్టి తాగేందుకు గోపాలం బి.ఏ. కు నామర్దా.

అత్తయ్య తను సినిమా నుంచి తిరిగి వెళ్లేసరికి వచ్చేస్తుంది. అత్తయ్యకి అర్జంటయిన అబద్ధం చెప్పాలి. ఆమె మంచిది. తనమాట వింటుంది. అయితే ఒక్కషరతు మీద ఇంటిల్లిబాదితో పెళ్లి ముచ్చట్లు చెబుతున్నప్పుడు తాను అక్కడక్కడ ఆమెకు మాట అందించాలి. 'భేష్' అని "అవునవును" "అది అంతే" నని అంటూ ప్రక్కన వలకాలి! అలాచేస్తే అత్తయ్యకి యిష్టం.

సినిమా తెర "శుభం" చెప్పకుండానే యింటి ముఖం పట్టేడు గోపాలం. తోవలో జ్యోతి తలంపు మళ్లీ నీడలా వెంటాడింది.

"వాళ్ల తమ్ముడికీ వాళ్లకీ కొన్నవన్నీ చూసి జ్యోతి యూవనుకుంటుందీ చెప్మా? ఎంత చొరవ? ఎవరీ భడవ అని నవ్వుకుంటుందా?" గోపాలానికి నవ్వు వచ్చింది.

"అయినా గాకపోయినా తనకీ జ్యోతి సొద ఏమిటి?" తను ఎమ్.ఎ. చదవటానికి విశాఖపట్నం వచ్చేడు. అవకాశమయితే కాలేజీ బ్యూటీ "శారద" తీసుకున్న లిటరేచర్ తాను తీసుకుని - ఆ అమ్మాయితో చెలిమి చెయ్యాలని ఉవ్విళ్లూరుతున్నాడు కూడాను. శారదను "మిస్ కళాశాల" అంటారు.

## ప్రధాని నివాసంలో పాము ప్రవేశం !

ఇటీవల ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ నివాస గృహంలో ఓ వింత సంఘటన జరిగింది. ఆయన నివాసంలోని సెక్యూరిటీ బెల్ గణగణమంటూ మ్రోగగానే సెక్యూరిటీ మొత్తం బిలబిలలాడుతూ నివాసంలోని అన్ని గదుల్లోకీ దూరారు. ఎవరన్నా ఉగ్రవాది అఘాయిత్యం చేయదలిచాడేమోనని భయపడిపోయారు సెక్యూరిటీ సిబ్బంది. కానీ జరిగిన కథ ఏమిటంటే ప్రధాని నివాసంలోకి ఓ 'నాగరాజు' ప్రవేశించాడు. అంతకు ముందు ఓ ఇద్దరు పాముల నాడించే వహీద్ అలీ, రహ్మాన్ అలీ అనే అస్సామీలు తమ జీవనం క్రమ పద్ధతిలో జరగడంలేదని ప్రధానితో మొరపెట్టుకుందామనుకున్నారట. కాని సెక్యూరిటీ సిబ్బంది వారిని మెడపట్టి బయటకు గెంటివేశారు. అయినా ఆశ చావని ఆ అర్భకులు పాముల బుట్టల్ని దగ్గర పెట్టుకుని రాజీవ్ నివాసం వెనుక గల చెట్ల క్రింద పడుకున్నారు. ఇంతలో ఓ 'నాగరాజు'గారు ప్రధాని నివాసం చూద్దామనే ఉత్సాహంతో బుట్టనుంచి బయటపడి రాజీవ్ ప్రాసాదంలోకి దూరాడు. దాంతో గొడవ ప్రారంభమైంది. ఎట్లాగో శ్రమపడి దాన్ని పట్టుకున్నారు. అయినా దీనిలో ఏమన్నా విదేశీహస్తం ముందేమోనని సెక్యూరిటీ ఆఫీసర్లు ఐ. బి. (ఇంటిలిజెన్స్ బ్యూరో), 'రా' (రీసెర్చి అండ్ అనెలెటికల్ వింగ్)కు రిపోర్టు ఇచ్చారు. వాళ్లు హుటాహుటిన రాజీవ్ నివాసం వద్దకు చేరి, పాములవాళ్లను పట్టుకుని యక్షప్రశ్నలను వాళ్లపై గుప్పించారు. అయితే 'అలీ' అండ్ అలీకి అస్సామీ తప్ప మరో భాష రాదు. రా అండ్ ఐ. బి. వారికి శ్రీలంక ఉగ్రవాదులు రాజీవ్‌ను చంపడానికి పామును ఉపయోగించుకున్నారేమోనని అనుమానం వచ్చిందట !

\- శాంతి

గోపాలానికి వాళ్ల వూర్లో శారద మంచి క్లాస్‌మేటు. ఇపుడు కూడా అలాగే అవుతుందని ఆశ. అంతేకాదు. యిక తనకీ శారదకీ కాలేజీలో వున్నంత కుర్రకారు అడ్డం వుండదు గనుక ఆ పిల్లతో స్నేహానికి కొన్ని ప్రణాళికలు సైతం వేసుకున్నాడు గోపాలం!

ఇలా ఆలోచనల బారినుంచి తప్పించుకుందామని రోడ్డు వారంట నడిచే సరికి బామ్మగారి యింటి గుమ్మం వచ్చేసింది. అనుకున్నట్లే అత్తయ్యా ఎదురైంది. అత్తయ్య చెపితే తప్ప తన "పలాయన గాథ" ఎవరికీ తెలీదని కుదుట పడ్డాడు.

### 3

ఉదయం లేచి, నిబ్బరంగా వొళ్లు విరుచుకుంటుంటే మొదట కనిపించిన అత్తయ్య (మొహం మందిదేనని గోపాలం ఆమెకు చెప్పడం అలవాటు) అదోలా నవ్వింది తనని చూసి.

గోపాలానికి భయమేసి ఒక్క పరుగున పెరట్లోకి వెళ్లాడు! అక్కడ నూతి దగ్గర దండక సహితంగా స్నానం చేస్తున్న బామ్మ తనకేసి చూసింది. తన బోసి నోటితో అదోలా నవ్వింది. ఒక్క పళ్లు మినహాయిస్తే అత్తయ్య నవ్వుకి, బామ్మ నవ్వుకి పోలికలున్నాయనిపించింది గోపాలానికి!

బామ్మ నూతిలో చేద దభాలున ముంచి, "హారినీ!! ఎంతవాడివయ్యా వురా" అంది- దాంతో గోపాలానికి హడలేసింది. బామ్మనేదో అడగబోయి- బామ్మ ఆఖరి బాల్చీ నీళ్లు నెత్తిన గుమ్మరించుకోవడంతో తనలో తనే గొణుక్కున్నాడు. "వీళ్లంతా నా మీద కుట్ర పన్నుతారల్లే వుంది."-

అంతలో మావయ్య జపం ముగించుకొని తులసి కోటలో నీళ్లు పోసి ఒక దళం చెవినుంచికుంటూ, "అయితే గోపాలం! పెళ్లి భోగాట్టాలేమిటోయ్!" అన్నాడు.

గోపాలం "ఇహిహీ.....వుహుహూ.... ఏమున్నా య్ మామయ్యా" అంటూ పుడకనోట బెట్టుకుని నవుల్తూ నవ్వు లాంటిది నవ్వేడు!

"సర్లే! డోంట్ వర్రీ.... మీ అత్తయ్య నీరసికత పసిగట్టేసింది. యింకేం ఫర్వాలేదు." అన్నాడాయన. పైగా తనేదో వరదలో పడికొట్టుకుని పోతూంటే, పడవ తీసుకొచ్చి రక్షించినట్టు ఫోజు పెట్టేడు. అది మరీ సంకటంగా తోచింది గోపాలానికి !

* * * * * *

కాఫీ చప్పరిస్తూ గుమ్మం మీద కూచుని దిక్కులు చూడసాగాడు గోపాలం, ఎట్నుంచి ఏం పిడుగు ప్రశ్న పడుతుందోనని.

"అయితే గోపాలం" అనేసింది పిన్ని.

"సరే! రోట్లో బుర్ర వుందిగా దంచు"మన్నట్లు చూసేడు గోపాలం.

"నీకు కట్నం ఎంత కావాలోయ్" అదీ పిన్ని ప్రశ్న.

"సరి! సరి! ఎద్దునడిగి కడతారా ఏం గంతలు? వాడికేం తక్కువ? ఎమ్మే చదువుతాడు! వాడు వద్దన్నా, మా అన్నయ్యా, వదిన మొమాటం పడ్డానేను మాత్రం ఐదువేలకి తగ్గను-" అత్తయ్య సమాధానం చెప్పేసింది.

ఊహు! అది సరే ...కట్నం దేనికి?- కాఫీ కప్పులో మొహం దాచుకోవడం జరగని పని అని నిర్ణయించుకుని నసిగాడు గోపాలం.

"అయితే మా వదినని కట్నం లేకుండా తెస్తావన్న మాట"...

బాబాయి గారి శశి కూడా రంగం మీదికి వచ్చేసింది. దాన్ని కూడా పూర్తి చెయ్యనివ్వలేదు బామ్మ., మడిగా 'గంజి' వారుస్తూనే "అబ్బ! ఎంత నంగనాచి విరా! అక్కడేమో అంత 'రసగ్రంధం' నడిపితివి... పైగా పారిపోతివి..." అన్నది.

"బాగానే వుంది! మీరంతా నన్నేదో ఆటపట్టిస్తున్నారల్లే వుంది."- బుకాయించబోయేడు గోపాలం.

"కాదురా బాబూ?" అత్తయ్య టాప్‌గేర్‌లో పడిపోయింది. "నువ్వాడించిన ఆట ఆడదల్చుకున్నాం....ఇదంతా ఎందుకు .....పిల్ల సల్లక్షణంగా వుంది. నిన్నుమురిపించిందీ.,...పోతే అన్నయ్యా, వదిన మా మాటకాదనరూ.. ఇవ్వాళే ఉత్తరం రాస్తా సవ్యంగా చెప్పు"మంది నిలదీసినట్లు.

'అసలింతకీ జరిగిందేమిటో?'గోపాలం ప్రశ్న పూర్తవకుండానే అత్తయ్యబుగ్గలు పొడిచినంత పనిచేసింది. "అవ్వ? ఎంత మాటరా! పేర్లూ, వూరూ చదువు అన్నీ ఆరా తీసి పిలిపించి దొంగతనంగా

చూసి, అందుగ్గాను దాని తమ్ముళ్ణ్లీ, చెల్లెళ్ళీ బుట్టలో వేసుకొని...ఎంతకేనా తగుదువురా!" అన్నది.

"ఇంతకీ కాబోయే వదిన పేరే మిత్రా అన్నయ్యా?" శశి.

"ఉండండర్రా! వాడిని మాట్లాడ నివ్వండి. ప్రాణాలు కొరికేస్తారేమిటి?" మామయ్య ఆపద్బాంధవుడి ఫోజులో వచ్చాడు.

"నేను ఎమ్మే అయితే గాని పెళ్లి చేసుకోను...." గోపాలం కోర్టులో సాక్షిప్రమాణం చేసినట్లు చెప్పాడు.

"సరేలే! ఎమ్మే అవదా ఏమిటి నాన్నా! నీలాంటి వాడికి మావగారే నెత్తిన పెట్టుకొని చెప్పిస్తాడు చదువు-" పిన్ని తనపక్షం వహించినట్లుగా మాట్లాడింది.

"ఎమ్మే గిమ్మే అంటూ చూస్తూ వూరుకుంటే ఈలోగా అబ్బాయి గారి కృష్ణలీలలు ఏ మరియమ్మనో సంపాయిస్తాయి."... వెటకారం చేసింది అత్తయ్య.

గోపాలానికి పారిపోదామన్నా కాళ్లు రాలేదు. పద్మవ్యూహంలా నించున్నారందరూ!

"అది కాదత్తయ్యా!" అన్నాడు. అంతలో మావయ్య వచ్చి "అదికాదురా గోపీ! నువ్విప్పుడు వద్దంటే, ఏకాలేజీ అమ్మాయినో ప్రేమించేవన్నా మాటకి దాఖలా అది అంటుంది మీ అత్తయ్య! నా మాట విను... మీ నాన్నకి "ఇది ఆ సంగతి" అని రాసి పడేసిందో అగ్గిరుద్రుడై పోతాడు" అన్నాడు భుజంతట్టి.

"నిజమే నాన్నంతటి కాలరుద్రుడే... ఎమ్మే, గిమ్మే నైజాన్నా... తక్షణం తిరుగు జాన్తాలో రమ్మంటాడు కూడాను." అనుకున్నాడు గోపాలం. "అసలు నేను ప్రేమించందే"నన్నాడు.

"మరెందుకురా? ఆ కొంటె వేషాలన్నీ, వేసేవు?" అచ్చం పరీక్షలో లాయర్ మొగం పెట్టిందత్తయ్య.....

"ఏవన్నీ....."

"ఇలారా చెబుతానంది..." గోపాలం పారిపోవడానికి సందు లేక అత్తయ్యని వురిశిక్ష పడ్డాక తెగించిన ఖైదీలాగా వెంబడించేడు.

అత్తయ్య గదిలో రాధాకృష్ణుల పటం ముందు కూచో బెట్టిందది. "నిజం చెప్పరా" అంది.

"ఏమిటి నిజం, నాకు ఎమ్మే అయ్యేదాకా పెళ్లివద్దు." దబాయించాడు గోపాలం.

"పోనీ ఎమ్మే కావాలా?" అడిగింది అత్తయ్య.

"ఆ కావాలి! మా నాన్నగారామాత్రం చదువు చెప్పించగలరులే... పెళ్లాడి కట్నం ఫీజు కట్టుకోనక్కర్లేదు" విదిలించాడు గోపాలం అవకాశం దొరికింది గదాని.

"ఓరినీ! తల్లి పుట్టిల్లు మేనమామ దగ్గర అన్నట్లు....

మా అన్నయ్య గొప్ప నాకే చెబు

తావేం?" నవ్వింది అత్తయ్య బుజ్జగింపుగా...

"మరి నీకు "సీటుకూడా అన్నయ్య ఇప్పించగలడా?" అడిగింది.

గోపాలానికి అత్తయ్య ధోరణి అర్థమవలేదు. ఏదో వల పన్నుతున్నదే... వూరుకోవడం ఉత్తమం అనుకున్నాడు.

మళ్లీ అత్తయ్యే అడిగింది. "నీకే క్లాసు వచ్చిందిరా?"

"ఏదో ఒకటి ...సెకండు క్లాసు.... అదేందుకూ...క్లాసు చూసి కట్నం బేరమాడ్తావా?" కసిగా చూసేడు.

"మరి ఎమ్మే సీటు ఖాయంగా వస్తుందా?" "రాపోతే పోనీ... నాకా వెళ్లొద్దు..."

అనగానే అత్తయ్య బోలెడు జాలి పడి నవ్వేసింది.

"ఎవర్ని ప్రేమించావురా?" అంది.

"వల్లకాట్లో రామ నాథయ్యని" గట్టిగా అరిచేడు.

"కాదు నాకు తెలుసు! యివాళే రాస్తున్నా... ఆ అమ్మాయి యెవరో నీ క్లాసు మేటు... " అత్తయ్య పూర్తి విజయ గర్వంతో చూసింది.

"శుద్ధ అబద్ధం" ఆ సంగతి నాన్నకి తెలిస్తే నిజా నిజాలు చూడడాయన. ఆ భయంతోనే చతికిలబడ్డాడు గోపాలం.

"నామాట విను...వాళ్ల నాన్న నీకు ఎమ్మేలో సీటు యిప్పించగలడు...."సిండికేటు"లో మాంచి పరపతి గలవాడు.. పైగా ఆనక ఏ ఢిల్లీ లోనో వుద్యోగం వేయిస్తాడుకూడాను...." అత్తయ్య మరో కాఫీ తెచ్చి యిచ్చి మరీ నచ్చచెప్పింది.

"అంత సమర్థులకి నేనే దొరకాలా? ఏమిటి? బోలెడు మంది దొరుకుతారు లెద్దూ"

"అయితే యీ పిల్లకి నీవు తప్ప యింకోరు దొరకరనేనా? కలలో కూడా పలవరిస్తున్నావ్?" అత్తయ్య ప్రేమగా జాలిగా అడిగింది. గోపాలానికి నిజంగా భయమేసింది. అత్తయ్య అబద్ధమెందుకంటుంది? తనే పలవరించి వుంటాడు శారద పేరు.

"అసలాపిల్ల ఎవరో నాకు తెలియందే" అన్నాడు కొంచెం తగ్గి.

"పోనీ ఆ పిల్ల నొదిలేయి యీ పిల్ల తెలుసుగా దీని సంగతి చెప్పు...."

"............ ........."

"అచ్చం జ్యోతి అంటే జ్యోతి గదూ? హాయిగా వుభయతారకం....అదీ గాక వదినెకు వీళ్లు దగ్గిర కూడానూ.... పైగా చెబితినిగా ఎమ్మేలో నీకు కావాల్సిన ఎకనామిక్సు సీటు వస్తుంది....మీ మావయ్య కూడ చెప్పేరు.."

"అంతలో శశి అక్కడకు వచ్చేసింది."

"పనున్నట్లు ఏవిటే ఆ తొందరరా?" అన్నది అత్తయ్య.

"నాన్నగారొచ్చారు. అన్నయ్యకి మొదటి లిస్టులో సీటు రాలేదట" రొప్పుతూ చెప్పింది అదేదో శుభ వార్త లాగ!

"మరేంబెంగలేదు. వాడికి సీటు రిజర్వయింది. నువ్వెళ్లి మీ మావయ్యని రమ్మనమను" అంది అత్తయ్య.

గోపాలం మైనపు బొమ్మలా అలా కూచున్నాడు. జ్యోతీ మరచెంబూ జ్ఞాపకం వచ్చాయి. అంత విచారంలోనూ చిరుదరహాసం పొడసూపింది.

"తంతాను కాబోలు" అన్నమాటలు జల్తరంగిణీ లాగ స్ఫురించాయి.

"నాన్నగారేమంటారో? నన్నాడు అప్రయత్నంగా పైకి.

"ఏమంటారు...మావాడూ ప్రయోజకుడయ్యేడంటారు! నేచెబుతాగా! నువ్వుండు" అంటూ అత్తయ్య తబ్బిబ్బయినంత సంరంభంతో అవతలికి వెళ్లింది.

గోపాలం లేచి పచార్లు చేద్దామనుకుని లేవలేకపోయాడు!

అంతలో శశి రివ్వున వచ్చి "అన్నయ్య పెళ్లి కొడుకాయెనే" అంది అమాంతం గోపాలం భుజాలు వూపి.

"పో పో! నోరుముయ్యి! సీటురాక నేనేడుస్తుంటే" అన్నాడు గోపాలం.

"వదినే యిస్తుందిలే సీటు.....కానీ నేనో శుభవార్త చెబుతా మరినాకేమిస్తావ్....." శశి మురిపించింది.


"అత్తయ్యకి రికమెండ్ చేస్తా మాంచి వరుణ్ణి వెదకమని..." కొంటెగా నవ్వేడు శశి చెవి పట్టుకుని.

"ఛీ నాకొద్దు....కాని మాంచి ఎర్ర రిబ్బన్ ఓటి పట్రా"

"ఓ.కే. శుభ వార్త చెప్పు..." అన్నాడు చెవివొగ్గి.

"మరేం వదినె పేరు వుత్త జ్యోతి కాదుట! పరంజ్యోతి! తెలుసా!" అంటూ పారిపోయింది శశి-గోపాలం మొహం జ్యోతిలా వెలిగి పోతోంది! ●

[ఆం.స.వా.ప 11-1-1961]



# బాబోయ్!... దెయ్యాల కథల పోటీ!

## ఆంధ్ర సచిత్ర వారపత్రిక

# రూ. 3000 బహుమతులు!

ఈసారి దీపావళికి-కొత్తరకం కథల పోటీ పెడుతున్నాం!

మూడే కథలు మూడే బహుమతులు !

| |
|---|
| మొదటి బహుమతి రు. 1300లు. అక్షరాల పదమూడు వందల రూపాయలు |
| రెండవ బహుమతి రు. 1000 లు. వెయ్యి రూపాయలు అక్షరాలా |
| మూడవ బహుమతి రు. 700లు. అక్షరాల ఆరున్నొక్క వందల రూపాయలు. |

సూచనలు నిబంధనలు గట్రా :

తేట తెనుగులో తెనుగుదేశ వాతావరణంలో

*1) ఉత్కంఠ భరితంగా 2) చమత్కారయుతంగా 3) కొసవిరుపో తుదిమెరుపో ఉండేలాగా*

*ఆరు అరఠావులకి తగ్గకుండా పన్నెండు అరఠావులకి దాటకుండా " కథ" అల్లాలి!*

* మూఢనమ్మకాలు గాఢనమ్మకాలు అనే తర్కవితర్కమేల?- కథ లక్షణాలున్న చదువుతున్నంతసేపు వెనక్కు తిరక్కుండా చదివించగల కథలు రాయండి!

* ఈ కొత్తరకం కథల పోటీ మీ ఉపజ్ఞకి ఊహకి అనుభవానికి కూడా ఒక సవాల్‌గా భావించండి తప్ప దెయ్యాలున్నాయా? లేవా? అన్న 'రీసెర్చి' అనవసరంగా మొదలెట్టకండి!

* మీరంతా టాలెంటున్న రచయితలు. అటా? యిటా? అన్న సమస్య లేకుండా ఒకే 'యిటు' ఆంధ్రసచిత్ర వారపత్రికకి పంపగల కథలు మీచేత రాయించాలనే మా యీ ప్రయత్నం! విజయీభవ అంటూ బయలుదేరండి! కవరు మీద 'దెయ్యాల కథల పోటీ కోసం' అని వ్రాయండి !

షరాలన్నీ మామూలే: కథ కాపీ కారాదు. ప్రచారం ప్రసారం ప్రచురణ అయినది కారాదు. పూర్తి చిరునామా తప్పక యిచ్చునది, హామీ పత్రం పెట్టునది అయివుండాలి. మరువకండి.

-ఎడిటర్
ఆంధ్రసచిత్రవారపత్రిక

కథలు పంపవలసిన చిరునామా ఎడిటర్, ఆంధ్రసచిత్ర వారపత్రిక, గాంధీనగర్, విజయవాడ-520 003

**ముగింపు తేదీ : 4 అక్టోబరు 1989**

# యువకవితలు!!

## నిరాడంబర జీవి

శ్రీకారం చుట్టాడు జాతి ఔన్నత్యానికి
రంగరించాడు విప్లవ శక్తిని
గంభీర భావాలు నింపాడు రచనకు
శ్రీకి లొంగనివాడు ఆత్మాభిమాని
నిరాడంబర జీవి దిగంబర కవి
వాస్తవాన్ని చాటి కర్తవ్యాన్ని దెల్పి
సత్యలోక మేగే నేడొక సుప్రసిద్ధ కవి
రావాలి కావాలి 'ధాటుదేరిన నీ భావాలు
మళ్ళీ
వుంటాం యిక నీ వినూత్న భావాల
చిహ్నాలం మేము!

-బి. ఎస్. ఎస్. డాంగే

## కట్టుగుడ్డ

బ్రతుకులో
బాల్యం
మనిషి ధరించే
ఒక వస్త్రం.
దాన్ని మలినపరిచేది
యౌవ్వనం !
ఉతికేది
వార్ధక్యం!
శుభ్రపరిచేది
మరణం!

-వి. మధుసూదనరావు

## అక్షర వైరుధ్యం


అనాటి కవులు
ప్రభువులకు దాసోహమంటూ
అందుకునేవారట
అంతులేని వైభోగాలు
అక్షర లక్షలు!
నేటి 'కొందరు' కవులు
ఆత్మవంచనకు దాసులుకాలేక
పొందుతున్నారు
శ్రీకృష్ణ జన్మస్థానాలు
అక్షర శిక్షలూ!

– పద్మమూడి దుర్గాంబ

## ప్రగతి

ఈ జీవన సమరంలో
తల్లిదండ్రుల ఆశీస్సులే
ఆశాకిరణాలు!
ప్రగతిపథంలో
పయనానికి అవి
పునాదిరాళ్ళు!
వారిని ఎల్లవేళలా
స్మరించి పూజించినవాళ్ళదే
తరించిన మానవజన్మ!

- ఓ.అర్.కె. రావ్



## యువత చైతన్యం!

సస్యశ్యామల దేశంలో
ఆకలితో అల్లాడే నిరుపేదల
ఆక్రందనలు!
ఓటుకోసం నోటు చూపించి
గద్దెలెక్కే రాబందుల ఆగడాలు!
వరకట్న రక్కసికోరల్లో
చిత్తవుతున్న ఆడపిల్లల అర్తనాదాలు!
ధనికుల సింహ ద్వారాల్లో
అవినీతి నమ్మినబంటుగా మారినవేళల్లో
యువత ఉప్పొంగి,
అగ్ని కణాలు ప్రజ్వరిల్లచేస్తే,
చైతన్య కిరణాలు ప్రసరించకమానదు
ఆనందతరంగాలు మింటికెగయక మానవు!

- రమాదేవి

## మాయా చిత్రాలు

వక్రత కూడా కలం కుంచెతో
సుందరంగా మారుతుంది
కెమెరా హెచ్చుతగ్గులను
సమతగా మలుస్తుంది
మసిబొగ్గు అందవిహీనతలు
కూడా వెన్నెల బొమ్మలవుతాయి
రొచ్చుగుంటలు కూడా
అమృత భాండాల్లా తోస్తాయి
మనుషులు చేసే వింతలే
ఇంత ఆశ్చర్యంగా వుంటె
కనబడని అపూర్వశక్తి
సృష్టికర్త రహస్యాలెన్నెన్నో
వాటన్నిటిని తెలుసుకోవాలంటె
ఎన్నిసార్లు పుట్టాలో!

-జి. శ్రీశైలం

## జీవి - తావి

జీవనం సాగించు జీవి
పరిమళంతో పావనం గావించు తావి
ప్రతిఫలమాశించక వికసించు తావి
స్వార్థం పెరిగి ముందుకు సాగు జీవి
ప్రకృతిలో లేదు తావికి అంతం
లేదు జీవి పట్టని పంతం
అందుకే -
తావి జీవితం సుఖాంతం
జీవి జీవచ్ఛవంలా అంతం !

- మానస

## మానవత్వము

మానవత్వమంటూ
మైకులో గోల చేసే
మనిషిని మృగంగా
చూసే ఓ మహనీయా!
మంచి నీళ్ళకొరకు
అల్లాడుతుంటే ఇచ్చే
మానవత్వముందా
నీలో మచ్చుకైనా!

-పి. దేవేందర్

## భలే బ్రతుకు

క్షణాని కో 'మాట'
నిముషాని కో 'గొడవ'
గంట కో 'రద్దు'
రోజు కో 'వేషం'
వారాని కో 'పన్ను'
పక్షాని కో 'పథకం'
నెల కో 'చట్టం'
సంవత్సరాని కో 'సంబరం'
ఐదేళ్ళకు మిగిలేది?


– బచ్చు వీర్రాజు

# సినిమా... సినిమా...

—జి.వి.జి.

## "ప్రేమయుద్ధం"

"మంగళూరుకు 56 కిలో మీటర్ల దూరంలో ఉన్న సబిలేష్‌పూర్‌కు ఇటీవల 36 టన్నల్స్‌తో కొత్తగా రైల్వే ట్రాక్ వేయబడింది. అక్కడి స్నేక్ టెంపుల్ వద్ద పతాక సన్నివేశాల షూటింగ్ కోసం రైలును రోజుకు 42 వేల రూపాయల అద్దెకు బుక్ చేయటం జరిగింది. ఫైటర్స్‌తో పాటు గుర్రాలు, జీప్‌లు, మోటార్ బైక్స్... క్లయిమాక్స్‌కే మొత్తం 16 లక్షలకు పైగా ఖర్చు", అన్నారు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పి. సాంబశివరావు. అనుపమా ఆర్ట్స్‌వారి భారీ చిత్రం "ప్రేమయుద్ధం"లో నాగార్జున, అమల, వాణీ విశ్వనాథ్, మోహన్‌బాబు, గిరిబాబు, దేవరాజు, బ్రహ్మానందం, వై. విజయ, భారతి, డబ్బింగ్ జానకి, గెస్ట్‌గా అమ్జాద్‌ఖాన్ నటిస్తున్నారు. సాయినాధ్ మాటలు, హంసలేఖ సంగీతం, పి. ఎస్. ప్రకాష్ ఛాయతో పి. విజయకుమారి నిర్మించే ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : రాజేంద్రసింగ్‌బాబు.




"ప్రేమయుద్ధం"లో నాగార్జున

## "గండిపేట రహస్యం"

"రాజకీయ వ్యంగ్య చిత్రం. సెప్టెంబర్ విడుదల", అన్నారు డాక్టర్ ఎం. ప్రభాకరరెడ్డి. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో డాక్టర్ డి. వి. ఎస్. రాజు నిర్మించిన "గండిపేట రహస్యం" చిత్రంలో విజయనిర్మల, నరేష్, సాగరిక, ప్రభాకరరెడ్డి, నరసింహరాజు, చక్రపాణి, సారథి, జీవా, అనూరాధ, పద్మనాభం, ఆదుర్తి నరసింహమూర్తి, లతిక, ఆయేషా, స్రవంతితో పాటు ఓ ప్రత్యేక తరహా పాత్రలో పృధ్వీరాజ్ నటించారు. వర్మ ఆర్ట్ పిక్చర్స్ యూనిట్ కథ, మాటలు సమకూర్చగా జె. వి. రాఘవులు స్వరకల్పనలో జాలాది పాటలు రాశారు. లక్ష్మణ్‌గోరే ఛాయ, భాస్కరరాజు శిల్పం, నాగేశ్వరరావు- సత్యం కూర్పు, ఎం. శ్రీనివాసరావు సంయుక్త దర్శకత్వం, రాజు నృత్యాలు, నిమ్మల శంకర్ సహకార దర్శకత్వంతో ఎం. బాలకృష్ణ ప్రొడక్షన్ కంట్రోలర్.

"మైలాపచ్చీస్"లో మౌళి, రాజేంద్రప్రసాద్



సినిమా సినిమా

## "మన్నెంలో రామరాజు" కృష్ణ

"దర్శకత్వ శాఖలో అనేక సంవత్సరాలు అనుభవం గడించిన మన్నె రాధాకృష్ణకు దర్శకత్వ బాధ్యతను అప్పగించాం", అన్నారు గద్దినేని రామయ్య. ఈయన సుజనా మూవీస్ బ్యానర్‌లో నిర్మించే "మన్నెంలో రామరాజు" చిత్రంలో కృష్ణ హీరో. వాణీ విశ్వనాథ్ హీరోయిన్. పరుచూరి సోదరులు రచన, ఆత్రేయ గీతాలు, కె. వి. మహాదేవన్ సంగీతం, వి. ఎస్ ఆర్. స్వామి ఛాయతో మన్నె రాధాకృష్ణ స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నారు. మళ్ళీ రామరాజు పుడితే ఎలా ఉంటుందన్న ప్రాతిపదికపైన అల్లబడిన కథ .

## రమా ఫిలిమ్స్ చిత్రం

"చిరంజీవి తొలిసారిగా కౌబాయ్ పాత్రలో కనిపిస్తారు", అన్నారు మురళీమోహనరావు. ఈయన దర్శకత్వంలో కైకాల సత్యనారాయణ సమర్పించే రమా ఫిలిమ్స్ సినిమాస్కోప్, స్టీరియోఫోనిక్ సౌండ్ సిస్టమ్ చిత్రంలో రాధతో పాటు నదియ మరో నాయిక సత్యనారాయణ, మోహన్‌బాబు, సుదాకర్, ప్రసాద్‌బాబు తతిమా నటవర్గం. రాజ్‌కోటి సంగీతం, కె. ఎస్ హరి ఛాయ, భాస్కరరాజు శిల్పం, నాగేశ్వరరావు- సత్యం కూర్పుతో కె నాగేశ్వరరావు నిర్మాత.

## సుమన్, తాతినేని ప్రసాద్‌ల "ఖైదీ దాదా"

"ప్రతీకార వాంఛతో అనుక్షణం రగిలే యువకునిగా సుమన్, లాయర్‌గా వాణిశ్రీ నటిస్తున్నారు", అన్నారు తాతినేని ప్రసాద్. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో బి.వి. శేఖర్‌రెడ్డి, టి స్వరూప నిర్మిస్తున్న వీరబ్రహ్మేంద్ర కంబైన్స్ "ఖైదీదాదా" చిత్రంలో రాధ నాయిక సత్యనారాయణ, గొల్లపూడి మారుతీరావు, మురళీమోహన్, సుధాకర్, ప్రదీప్‌శక్తి, బ్రహ్మానందం, మాడా, శ్రీలక్ష్మి, బేబీ దివ్య తక్కిన నటవర్గం రాజ్ ఇలంగో కథకు సాయినాథ్ మధు మాటలు రాశారు వేటూరి గీతాలను రాజ్‌కోటి స్వరపరిచారు కె రామలింగేశ్వరరావు శిల్పం, కబీర్‌లాల్ ఛాయ, గంగాధర్ సంయుక్త దర్శకత్వం, అట్లూరి నాగేశ్వరరావు సహకార దర్శకత్వం, ఎన్. వి. వి ఆర్ సత్యనారాయణ నిర్వహణ, నాయని మహేశ్వరరావు కూర్పు తెర వెనుక హంగులు

## వస్తున్నాడు "సూపర్ హీరో" - మన్నెం శారద సీరియల్

# అమరకవి ఆత్రేయ



అనితర సాధ్యం అతని 'పాట'- అందులో మామూలు "మాట"లే వున్నా అవి యూటెలై గుండెల్లో గ్రుచ్చుకుంటాయి! నాటక రంగంలో సుప్రసిద్ధమై- దాన్ని వదిలి సినిమా రంగంలో ప్రవేశం చేసి- మాట పాటలు రెండింటికీ తనదైన బాణీని తీర్చిదిద్ది- "ఆత్రేయ" ముద్ర బాక్సాఫీసుకో గ్యారంటీలాగ చేసిన 'ఆత్రేయ' చివరిగా యిచ్చిన సమగ్రమైన యింటర్వ్యూ ఆంధ్రసచిత్ర వారపత్రిక వినాయకచవితి సంచికలో ప్రచురణ అయింది. ఆయన ఆరోగ్యంగానే వున్నాడు. ఈ మధ్య రాయడం తగ్గించాను కాని తిరిగి "ముమ్మరంగా రాస్తానం"టూ స్నేహితులతో అంటూనే అకస్మాత్తుగా సెప్టెంబర్ 13 రాత్రి యిహలోక యాత్రను చాలించారు!

పోయినోళ్లు అందరూ మంచోళ్లు
ఉన్నోళ్లు పోయినోళ్ల తీపిగురుతులు

అంటూ ఆయన రాసిన పాటలాగా వున్న వాళ్లు అంతా మంచివాళ్లుగాక పోయినా సినిమా రంగంలోనూ, ప్రేక్షక రంగంలోనూ ఆత్రేయ గారి పాటలు, ఆయన రాసిన డైలాగుల్లో అధికాంశం ఆయన "తీపి గుర్తులు" గానే వుండిపోతాయి! ఆత్రేయ కొన్ని వేల పాటలు, కొన్ని వందల చిత్రాలకు మాటలు రాసి ప్రాణం పోశారు. ఆయన లేని లోటు వెండితెరకు తీరనిది!

-ఎడిటర్

## "రౌడీయిజం జిందాబాద్"


"ఎ కోదండరామిరెడ్డి దర్శకత్వంలో డాక్టర్ రాజశేఖర్ నటిస్తున్న తొలి చిత్రం ఈయనా, వాణీ విశ్వనాద్ నాయకా నాయికలుగా తొలి చిత్రం తిరుపతి, రేణిగుంట ప్రాంతాలలో ఔట్‌డోర్ షూటింగ్‌లు జరిపాం రెండవ షెడ్యూల్ ఆగస్ట్ 21 నుండి 31 వరకు జరిగింది", అన్నారు భాను ఆర్ట్ క్రియేషన్స్ అదినేత సిహెచ్ వి అప్పారావు ఈయన తాజా చిత్రం "రౌడీయిజం జిందాబాద్"లో సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, ప్రసాద్‌బాబు, బ్రహ్మానందం, వినోద్, మల్లికార్జునరావు, రాళ్లపల్లి, అరుణ్‌కుమార్, రమణారెడ్డి బాబూమోహన్, కిరణ్, చిట్టిబాబు, అన్నపూర్ణ, శ్రీలక్ష్మి, నిర్మల, ఎం వి లక్ష్మి, మాస్టర్ రాంగోపాల్, బేబీ కీర్తి, మలయాళ చిత్ర విలన్స్ మోహన్‌రాజ్, జానీ పాత్రదారులు వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, సుధాకరరెడ్డి చాయ, అరుణ్ గొడ్‌గాంకర్ శిల్పం, శివశంకర్ నృత్యాలు, బాషా సాహసాలు, కె అజయ్‌కుమార్ సంయుక్త దర్శకత్వం, పి ఎన్ రాయ్ సహకార దర్శకత్వం, జి కృష్ణారావు కూర్పుతో కె ఎస్ రామారావు సమర్పణ

## వెంకటేశ్
## "బొబ్బిలిరాజా"

"డిసెంబర్ వరకు ప్రతి నెలా మొదటి పదిహేను రోజులు షూటింగ్. పారెస్ట్ అండ్ విలేజ్ బాక్‌డ్రాప్‌లో అడ్వెంచరస్ అండ్ రొమేంటిక్ పిక్చర్ సినిమా స్కోప్‌లో తీస్తున్నాం" అన్నారు సురేష్ ప్రొడక్షన్స్ డి. రామానాయుడు. ఈయన నిర్మిస్తున్న "బొబ్బిలిరాజా" చిత్రంలో వెంకటేశ్, వాణిశ్రీ ఆదిగా గలవారు పాల్గొంటున్నారు. పరుచూరి సోదరులు కథ, మాటలు రాశారు. కె. రవీంద్రబాబు ఛాయాగ్రాహకుడు బి. గోపాల్ దర్శకుడు.

## ఎ. ఎన్. ఆర్., సుమన్, వాణిశ్రీలతో
## "రావుగారింట్లో రౌడి"

"సెప్టెంబర్ 10వ తేదీకి షూటింగ్ పూర్తవుతుంది." అన్నారు ఎన్ రామలింగేశ్వరరావు. ఈయన నిర్మిస్తున్న రాంప్రసాద్ ఆర్ట్స్ "రావుగారింట్లో రౌడి" చిత్రంలో ఎ. ఎన్. ఆర్., వాణిశ్రీ, సుమన్, రజని, కోట శ్రీనివాసరావు, రాజా కృష్ణమూర్తి, సుదర్శన్, మల్లికార్జునరావు, బాబూమోహన్, శ్రీదివ్య, అరుణకుమారి, లక్ష్మింసెట్టి, సుబ్బారావు, ప్రహ్లాదరాజా పాత్రదారులు. సాయినాద్- మధు కథ, మాటలు రాశారు. వేటూరి, సి. నారాయణరెడ్డి గీతాలను రాజ్‌కోటి స్వరపరిచారు. రాంచంద్రసింగ్ శిల్పం, కమలతేజ్ సంయుక్త దర్శకత్వం, విక్రమ్- ధర్మా సాహసాలు, శివసుబ్రహ్మణ్యం- శివశంకర్ నృత్యాలు, శరత్ ఛాయ, వి. నాగేశ్వరరావు సహకార దర్శకత్వం, నాగేశ్వరరావు- సత్యం కూర్పుతో నందిగం దేవీ వరప్రసాద్ సమర్పించే ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : కోడి రామకృష్ణ




(గత సంచిక తరువాయి)

చిన్నోడు హఠాత్తుగా వులిక్కిపడ్డాడు

ఎక్కడ్నించో ఎవరివో అడుగుల చప్పుళ్ళు వినిపించ నారంభించాయి ఒక్క వ్యక్తి నడుస్తున్న అలికిడి కాదది. కనీసం ఇద్దరైవుండాలి

నిర్మానుష్యమైన ఆ గుహలోపల ఆ అడుగుల చప్పుడు ఖణేల్ ఖణేల్ మంటూ ప్రతిధ్వనిస్తోంది

చిన్నోడు ఆ చప్పుడు వినిపించిన వైపు కళ్ళప్పగించి చూశాడు

ఆ గుడ్డి దీపం వెలుగులో రెండు పొడవాటి ఆకారాలు మొదట అస్పష్టంగానూ ఆ తర్వాత స్పష్టంగానూ అతనికి గోచరించాయి

చూస్తుండగానే చకచకా నడుచుకుంటూ అతని ఎదురుగా వచ్చి నిలబడ్డారా వ్యక్తులు

వాళ్ళలో ఒకవ్యక్తిని తనెప్పుడూ చూడలేదు

ఎవరో వృద్ధుడు చాలా ఎత్తుగా వున్నాడు ఎంత ఎత్తుగా వున్నాడో అంత సన్నగానూ వున్నాడు అతని కళ్ళల్లో గాంభీర్యం భయం గొలుపుతోంది ఆ గాంభీర్యానికి చిహ్నంగా పొడవాటిగడ్డం గుండెల మీదికి వేలాడుతోంది

ఆ రెండో వ్యక్తి యెవరో చూస్తూనే గుర్తుపట్టాడు చిన్నోడు

రెండుసార్లు తన ప్రాణాలు కాపాడిన వజ్రకాయుడు

అతన్ని చూస్తూనే చిన్నోడి కళ్ళు ఆ గుడ్డి దీపం వెలుగులో నే ప్రకాశించాయి

ఒక్కసారిగా అతని ముందు మోకరిల్లాడు

పులిరాజా! కాపాడు!"

అతని భుజం మీద చెయ్యిపడింది

తల పైకెత్తి చూశాడు

ఆ వృద్ధుడు దాదాపు తన మీదికి వంగి తన కళ్ళలోకి సూటిగా చూశాడు

'భయపడకు!' ఆ కంఠం ఖంగుమంది ఇక్కడ మీ ఇద్దరి ప్రాణాలకూ ఏమీ భయం లేదు! ఆయన చూపులు చిన్నమ్మ వైపు తిరిగాయి ఆ పిల్లంటే నీకు ప్రాణం కదూ? అడిగాడు

అవున్దొరా!"

ఆ పిల్లకోసం యేమైనా చేస్తావు గదూ?

చేస్తాదొరా! పేణాలైనా యిస్తా!

కొద్ది క్షణాలా వృద్ధుడు మాట్లాడలేదు

తర్వాత నెమ్మదిగా తలవూపాడు.

నువ్వామెను మనువాడే ఏర్పాటు నేను చేస్తాను ఎవరూ మీ ప్రాణాలకు అపాయం కలిగించకుండా నేను చూస్తాను దానికి ప్రతిఫలంగా నువ్వు మాకో సాయం చెయాల్సి వుంటుంది

సెప్పు దొరా! నా తల నీ కాళ్ళకాడుండాది!

హఠాత్తుగా ఆ వృద్ధుడి ముఖం మరింత గంభీరంగా మారింది



మాళ్ళావల్సిందేమిటో విన్నాక వెనుకంజ వెయ్యవుగదా!"

పోలేరమ్మ మీదాన! మాటిచ్చి తప్పుతానా దొరా"

"ఊఁ!" తలపంకించాడా వృద్ధుడు

ఆ తర్వాత మరింతగా అతని మీదికి వంగాడాయన

"వజ్రపాణి వజ్రాల గనుల గురించి పూర్తి వివరాలు కావాలి!"

వజ్రపాణి!

ఆ పేరు వింటూనే యెవరో కొరడాతో వీపు మీద ఛెళ్ళున చరిచినట్టు వులిక్కిపడ్డాడు చిన్నోడు

ఆ వృద్ధుడి ముఖంలోకి వెర్రివాడిలా చూస్తుండిపోయాడు.

వ... ...జ్ర. . . పా... .ణి... .!

## 5

రాజభవనం లాంటి పురాతమైన హవేలీ అది! రాజభవనం లాంటి..' అని యెందుకనాల్సి వచ్చిందంటే రాజభవనం కాదు గనక! ఏదో కాలంలో ఆ వూరి జమీందార్లు కట్టించుకున్న బంగళా! కట్టించుకున్నది జమీందార్లే అయినా రాజభవనం కంటే యెక్కువ వైభవం అనుభవించిన బంగళా అది!

రాజభవనం లాంటి ఆ పురాతనమైన హవేలీలో విశాలమైన ఓ గదిలో మల్లెపూల పాన్పుమీద అరమోడ్పు కళ్ళతో పడుకొని తొలిరాత్రి అనుభవం కోసం సిగ్గుతో ఎదురు చూస్తోందొక నూతన వధువు

ఆమె పేరు మల్లి.

ఆ వూరి అడవుల్లో పూచి వికసించిన మల్లెపువ్వు!

ఆమె భర్త ఈ హవేలీలో నే పనిచేస్తాడు

తొలిరాత్రి ఈ భవనంలో గడపమని స్వయంగా తనే అనుమతించాడు యజమాని

కొండమీద పెళ్ళి జరిగాక మల్లిని ఈ హవేలీకి తెచ్చారు.

ఎంతసేపు గడిచిపోయిందో తెలీదు.

ఎంతసేపు గడిచి పోయినా భర్త జాడ లేదు.

కొప్పులో కొండమల్లెలు బరువుగా వున్నాయి.

గుండెల మీద కొంగు పైట బరువుగా వుంది

గడిచిపోతున్న ప్రతి క్షణమూ బరువుగా వుంది.

హఠాత్తుగా ఉలిక్కిపడిందామె.

ఆ గదిలో దీపాలన్నీ అకస్మాత్తుగా ఆరిపోయాయి

ఎందుకారిపోయాయో ఆమెకు తెలీదు

బహుశా తననేడిపించడానికి తన మావే ఇలా చేసి వుండాలి! ఆ వూహ కలుగుతూనే ఆమె పయ్యెద బరువెక్కింది! గుండెలు వేగంగా కొట్టుకోవడం ప్రారంభించాయి

వస్తున్నాడు!

తన మావ వచ్చేస్తున్నాడు!

మరికొద్ది క్షణాల్లో తనను ఆనందసాగరంలో తేల్చబోతున్నాడు

అణువణువూ అతని కోసం ఎదురుచూస్తోంది

ఎక్కడో ఏదో చిన్న చప్పుడు వినిపించింది

ఆ చీకట్లో మిణుగురుల్లా వెలుగుతున్న ఆమె విశాల నేత్రాలు చలించాయి

వచ్చేస్తున్నాడు!

తన మావ వచ్చేస్తున్నాడు!

ఆమె వూపిరి బిగబట్టింది.

# భారతీయ వజ్రాలన్నీ దోచుకుపోయిన బందిపోటు

నవరత్నాల సంగతి యెత్తితే చాలు ప్రపంచంలోని యే చరిత్రకారుడికైనా మొట్ట మొదట గుర్తుకొచ్చే దేశం-రత్నగర్భ అయిన భారతదేశం. ఈనాడు ప్రపంచ ప్రఖ్యాతి చెందిన మహావజ్రాలన్నింటిలోనూ యెక్కువ భాగం భారతదేశంలో దొరికినవే. అయితే, ప్రస్తుతం మచ్చుకు ఒక్క మహావజ్రం కూడా భారతదేశంలో మిగల్లేదు. ఈ వజ్రాలన్నీ దేశం దాటి పోవడానికి కారకులెవరు? ఈ ప్రశ్న వేస్తే ప్రపంచంలోని యే చరిత్రకారుడికైనా ముందుగా స్ఫురించే పేరు ఒకే ఒక్కటి ఆ పేరే...నాదిర్షా!

నాదిర్షా పర్షియాలోని ఒక సామాన్య కుటుంబంలో జన్మించాడు. మొట్టమొదట బందిపోటు నాయకుడిగా తన జీవితాన్ని ప్రారంభించాడు. జీవితంలో అతను భరించిన కష్టాలు అతన్ని రాటుదేర్చి పరమ క్రూరుడిగా తయారు చేశాయి. అనేక యుద్ధాలకూ నిరంతరశ్రమకూ తట్టుకోగలిగిన మహాశక్తివంతుడిగా నాదిర్ రూపొందాడు.

నాదిర్ తన జీవితంలో సాధించిన మొట్ట మొదటి ఘనకార్యం 1722లో ఆఫ్ఘన్ల కబంధ హస్తాల నుంచి తన మాతృదేశమైన పర్షియాను విడిపించడం. నాదిర్ సహాయంతో మళ్ళీ సింహాసనం యెక్కగలిగిన షా తహమస్ప్ కృతజ్ఞతా సూచకంగా అతన్ని తన ఆంతరంగికుల్లో చేర్చుకున్నాడు. షా తహమస్ప్ అసమర్థుడు కావడంతో నాదిర్ పరిపాలన అంతా తన చెప్పుచేతల్లో పెట్టుకున్నాడు. 1732లో షా తహమస్ప్‌ని పదవీ భ్రష్టుడ్ని చేశాడు. చివరికి పర్షియన్ సింహాసనానికి వారసుడైన షాతహమస్ప్ కొడుకు చనిపోవడంతో నాదిర్ సాధికారికంగా తనని తాను పర్షియాకి 'షా' గా ప్రకటించుకున్నాడు. అప్పట్నుంచి నాదిర్ క్హాస్తా నాదిర్ 'షా' అయ్యాడు.

మొదట్నుంచీ బందిపోటు లక్షణాలున్న నాదిర్షా కన్ను రత్నగర్భ అయిన భారత దేశం మీద పడింది. 1707వ సంవత్సరం మార్చినెల 3వ తేదీన చివరి మొగలాయీ మహా చక్రవర్తి ఔరంగజేబు చనిపోవడంతో ఢిల్లీ సింహాసనం వారసత్వ యుద్ధాలలో మగ్గిపోవడం ప్రారంభించింది. ఔరంగజేబు తర్వాత సింహాసనానికొచ్చిన చక్రవర్తులందరూ అసమర్థులు. నాదిర్షా భారతదేశం మీద దురాక్రమణ చేసేనాటికి చక్రవర్తి మహమ్మద్‌షా

## వజ్రసంకల్పం నేపథ్యంలో ...

ఢిల్లీ సింహాసనం మీదున్నాడు.

ఢిల్లీ సింహాసనం యెక్కేనాటికి మహమ్మద్‌షా యువకుడు ఇతను వ్యసనపరుడు. బద్ధకస్తుడు చాలా కాలం దేశాన్ని పరిపాలించగల అవకాశం తన కొచ్చినప్పటికీ అతను రాజ్య వ్యవహారాలు చక్కబరచలేదు సరికదా సర్దార్లూ సామంతులూ ఎక్కడివాళ్ళక్కడ స్వతంత్రులైపోతూవుంటే చూస్తూ వూరుకున్నాడు. ఫలితంగా 1739 నాటికి ఢిల్లీ పరిసర ప్రాంతాలకు మాత్రమే పాదుషా సార్వభౌమాధిపత్యం విస్తరించింది.

మహమ్మద్‌షా తనకిచ్చిన వాగ్దానాలు కొన్ని చెల్లించలేదనీ, ఢిల్లీలోని పర్షియన్ రాయబారుల్ని సరిగ్గా గౌరవించలేదనీ సాకు పెట్టి నాదిర్షా 1738లో సైన్యంతో భారతదేశం మీదికి నడిచాడు. 1739లో గజినీ, కాబూల్, కాందహార్లు సులువుగా అతని చేతికి చిక్కిపోయాయి. త్వరలోనే నాదిర్షా ఢిల్లీని సమీపించేశాడు. పానిపట్టుకు ఇరవై మైళ్ళ దూరంలో కొచ్చినంత వరకూ చక్రవర్తి సైన్యాలు నాదిర్షాని ఎదుర్కోలేదంటే దేశంలో ఎంత అస్థిరత వ్యాపించి వుందో అర్థం చేసుకోవచ్చు. 1739 ఫిబ్రవరి నెలలో చక్రవర్తి సైన్యాలు చిత్తుగా ఓడిపోయాయి.

నాదిర్షా ఢిల్లీలో ప్రవేశించి ఒకప్పుడు షాజహాన్ నివసించిన ప్యాలెస్‌ని ఆక్రమించుకున్నాడు. మొదట్లో నాదిర్షా చక్రవర్తి పట్ల సౌమ్యంగానే వ్యవహరించాడు. ఢిల్లీ నగరం మీద అతనెలాంటి క్రూరత్వమూ ప్రదర్శించ లేదు. అంతలోనే నాదిర్షా చనిపోయాడన్న పుకారు ఢిల్లీ నగరమంతా వ్యాపించింది. ఆ వార్తతో ఉత్తేజితులైన ప్రజలు కొంతమంది పర్షియన్ సైనికుల్ని హతమార్చారు. దాంతో నాదిర్షాలో ప్రతీకార జ్వాల తలెత్తింది అతనిలోని క్రూరత్వం బుసలుకొట్టింది. అయినా తమాయించుకొని ముందుగా ఆందోళనకారుల్ని అదుపు చేయవలసిందిగా మాత్రమే ఆజ్ఞలు జారీ చేశాడు. అయితే తన సైనికుల శవాలు కళ్ళజూడడంతో ఆవేశాన్ని అణచుకోలేక నిర్దాక్షిణ్యంగా ఢిల్లీ ప్రజానీకాన్ని నరకవలసిందిగా తన సైన్యాన్ని ఆజ్ఞాపించాడు. ఇక మొదలైంది దారుణ హింసాకాండ.

ఢిల్లీ పురవీధుల్లో పర్షియన్ సైనికులు విజృంభించారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఊచకోత మధ్యాహ్నం వరకూ సాగుతూనే ఉంది. అమాయక ప్రజా

---

ఉన్నట్టుండి ఆ గదిలో ఓ మూల చిన్న దీపం వెలిగింది.

వెంటనే ఆగదిలో ఎర్రని వెలుగు భూతంలా ఆక్రమించింది

ఆ దీపం వెలిగిన వైపు ఆశ్చర్యం నిండిన కళ్ళతో చూసిందామె

అంతే!

ఆమె ప్రాణాలు పైనే ఎగిరిపోయాయి

ఎదురుగా కనిపించిన దృశ్యానికి ఒక్కసారిగా నోటికి అరచెయ్యి అడ్డు పెట్టుకుని కెవ్వున కేకేసిందామె

వికృతమైన ఆ కేక ఆ విశాలమైన గదిలో పలుమార్లు ప్రతిధ్వనించింది!

* * * * * *

సరిగ్గా అదే సమయంలో అదే హవేలీలో మరో గదిలో మరో సన్నివేశం జరుగుతోంది

గది మధ్యలో వజ్రాకారంలో ముగ్గు వేయబడివుంది

ఆ ముగ్గులో పద్మాసనం వేసుకుని ధ్యానముద్రలో నిమగ్నమై వుంది నగ్నదేవత మైలమ్మ

ఆమె నగ్నత్వంలో యేకోశానా సౌందర్యం లేదు


చూడ్డానికే భయం గొలిపే నగ్నత్వం అది

మరీ సన్నగా మరీ పొట్టిగా దాదాపు మరుగుజ్జులా వుంటుందామె తైల సంస్కారంలేని తలవెంట్రుకలు చిందరవందరగా పైకెగురుతున్నాయి మెడలో ఆమె

**ఇంతవరకూ సాగిన కథ –13 :** విశ్వధరవర్మకు తండ్రి అనంతరం ...లు వీడు భూమిలో బావి త్రవ్వుతుండగా అపురూపమైన వజ్రం దొరుకుతుంది అతని దాయాది అయిన వజ్రపాణి – విశ్వధరవర్మ కొడుకు రాజేంద్రవర్మను, అతని కుటుంబాన్ని దారుణంగా చంపి ఆ వజ్రాన్ని కాజేస్తాడు విశ్వధరవర్మ చిన్న కొడుకు నరేంద్రవర్మపై ఉరిశిక్ష మోపబడుతుంది నరేంద్రవర్మ భార్య మగబిడ్డను ప్రసవిస్తుంది. ఒక గూడెంలోని చిన్నోడు – మరో గూడెంలోని చిన్నమ్మ ప్రేమించుకుంటారు వారి ప్రేమను అంగీకరించని గూడెం పెద్దలు వారిద్దరిని అమ్మవారికి బలివ్వ పోతుండగా వజ్రకాయుడు అడ్డుకొని రక్షిస్తాడు

నీకాన్ని వయోవిచక్షణ లేకుండా పర్షియన్లు నరికేశారు. హిందువులు మహమ్మదీయులు అనే తేడా లేకుండా మగవాళ్ళందర్నీ చంపే శారు. స్త్రీలను బానిసలుగా చెరబట్టారు. శవాల్ని కుప్పలుగా పేర్చి తగలబెట్టేశారు ధాన్యాగారాలూ, ధనాగారాలూ దోచుకున్నారు. ఆకలితో బాధపడుతున్న ప్రజల్ని దరిద్రులూ ధనికులు ' అనే తేడా లేకుండా హింసించి వాళ్ళ దగ్గరున్న డబ్బంతా గుంజుకున్నారు ఇళ్ళు తగలబెట్టారు. ఎనిమిది వారాలపాటు ఈ దోపిడీకాండ, దహనకాండ సాగుతూనే వున్నాయి. చివరికి ఢిల్లీ పాదుషా బతి మాలు కోవడంతో నాదిర్షా శాంతించి ప్రజల మీదికి వేటకుక్కల్లా ఉసిగొల్పిన తన సైనికుల్ని వెనక్కి పిలిచాడు. అయినప్పటికీ నాదిర్షా ఢిల్లీ విడిచిపెట్టి స్వదేశం తిరిగి వెళ్ళేంత వరకూ నగరంలో శాంతి అనేది లేకుండా పోయింది. సిరిసంపదలతో తులతూగిన ఢిల్లీ మహానగరం శవాల అవశేషాలతో, రాబందు లతో, శవాలూ ఇళ్ళూ కాలిన దుర్వాసనతో దరిద్రంగా భీభత్సంగా మిగిలిపోయింది. ప్రజల చితాభస్మాల మీద అసమర్థుడైన మహమ్మ ద్‌షా తిరిగి సింహాసనం ఎక్కి కూర్చున్నాడు

భారతదేశం మీద దురాక్రమణ చేయ డంలో నాదిర్షా ముఖ్యోద్దేశం ఇక్కడి సంపద దోచుకుపోవడమే. అందుకే అతను ఢిల్లీని గెలిచినప్పటికీ సింహాసనాన్ని మళ్ళీ మహమ్మ ద్‌షాకే విడిచిపెట్టి స్వదేశానికి తిరిగి వెళ్ళిపో యాడు. యుగయుగాల నుంచీ ఢిల్లీ మహాన గరం అనేక దురాక్రమణలకూ దుర్మార్గాలకూ గురవుతూనే వచ్చింది. ఇప్పటికీ గురౌతూనే వుంది. ఆధునిక కాలంలో దేశవిభజన తర్వాత ఒకసారీ, ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హత్య తర్వాత ఒకసారీ ఢిల్లీ దారుణమైన హింసా కాండకు గురైంది. ఇది ఆ మహానగరానికి శాపం కాబోలు.



ఢిల్లీ విడిచిపెట్టిపోతూ నాదిర్షా ఎది హేను కోట్ల రూపాయల నగదూ, చక్రవర్తి కోశాగారంలోని అమూల్యసంపదా, మూడువం దల ఏనుగులూ, పదివేల గుర్రాలూ, పదివేల ఒంటెలూ తనతోపాటు తీసుకుపోయాడు.

నాదిర్షా పర్షియాకు దోచుకుపోయిన అమూల్యవస్తువుల్లో మొగలాయీల వంశంలో సాంప్రదాయికంగా వుంటూ వచ్చిన మహావ జ్రాలు చాలా ముఖ్యమైనవి. కోహినూర్, షా, షాజహాన్, గ్రేట్ టేబుల్, ఇంకా ఎన్నో ఎన్నెన్నో మహా వజ్రాల్నీ మణులనీ, మాణి క్యాల్నీ నాదిర్షా దోచుకుపోయాడు. ఇవికాక అతను ప్రపంచ ప్రఖ్యాతి చెందిన నెమలి సింహాసనాన్ని కూడా తన వెంటే తీసుకుపో యాడు ఇంత పెద్ద ఎత్తున అమూల్యరత్నా లను ఒకేసారి దోచుకుపోయిన బందిపోటు చరిత్రలో నాదిర్షా ఒక్కడేనేమో!

1747లో నాదిర్షా హత్యకు గుర య్యాడు అతని తర్వాత అతను దోచుకుపో యిన మహావజ్రాల కోసం దుండగులు నిరం తరంమైన వేట ప్రారంభించారు. వాటికోసం చాలా సార్లు హింసాత్మక సంఘటనలు జరి గాయి. ఈ విధంగా దుండగుల చేతుల్లో పడిన ఈ అమూల్య వజ్రాల్లో కొన్ని శాశ్వతంగా అదృశ్యమైపోయాయి. కొన్ని ప్రపంచంలోని నలుమూలలకూ చెల్లా చెదురయ్యాయి రక రకాల యజమానుల చేతుల్లో అవి చిక్కు కున్నాయి.

ఈ మారణకాండ గురించి తెలుసు కున్న ప్రతివారికీ ఒక ప్రశ్న ఎదురవ్వక మానదు. నాదిర్షా దోచుకుపోయిన మహా వజ్రాలు ఎంతైనా విలువ చెయ్యనీగాక; కానీ 1739లో అతను ఢిల్లీ నగర వీధుల్లో కాలు వలుగా పారించిన రక్తంలో కనీసం ఒక్క బొట్టుకు అవి సాటివస్తాయా? సందేహమే!

## వజ్రసంకల్పం

ధరించిన పూసలదండకు మణిస్థానంలో ఆరేళ్ళ బాలుడి పుర్రె వేలాడుతోంది అప్పుడే సమర్తాడి చనిపోయిన కన్నెపిల్ల తుంటి ఎముకను మకుటంగా చేసి తయారు చేసిన మంత్రదండం ఆమె ఒళ్ళో విశ్రాంతి తీసుకుంటోంది

ఆమె ఎదురుగా హోమగుండం దేదీప్యమానంగా వెలుగుతోంది

ధ్యానముద్రలో నిమగ్నమై వున్న మైలమ్మ హఠాత్తుగా కళ్ళు తెరిచింది

ఆమె కళ్ళు రక్త వర్ణంలో ఎర్రగా భయం గొలుపుతున్నాయి

తన పక్కనే పళ్ళెంలో సిద్ధంగా వున్న కుంకుమ తీసి నుదుటి నిండా గుండెనిండా పులుముకుంది

కుడి చేతిలోకి మంత్రదండం తీసుకుని అష్టదిగ్బంధనం చేస్తున్న దానిలా హోమగుండం చుట్టూ మూడుసార్లు తిప్పింది

అష్టదిగ్బంధనం పూర్తయ్యాక మరోసారి ఆమె కళ్ళు అర్థ నిమీలితాలయ్యాయి

మంత్రోచ్చారణ చేస్తున్నట్టుగా ఆమె పెదవులు సన్నగా కదలడం ప్రారంభించాయి

ఆ సమయంలో ఆమె మహోగ్రరూపం చూసి పక్కనే నిలబడివున్న ఇద్దరు దాసీలు భయంతో వణకనారంభించారు

'చూడ్డానికి మరుగుజ్జులా వున్నా నగ్నదేవత మైలమ్మ కంఠం చాలా పెద్దదిగానూ వికృతంగానూ వుంది

వికృతమైన ఆ కంఠస్వరంతో మంత్రోచ్చారణ చేయనారంభించిందామె రాను రాను ఆమె గొంతు పెద్దది కాసాగింది

క్రమంగా మైలమ్మ వికృత స్వరం ఆ గదిలో ప్రతిధ్వనింప నారంభించింది

* * * * * *

''భయపడకు' మహా గంభీరమైన కంఠస్వరం వినిపించింది

అద్భుతమైన కంఠస్వరం!

ఆజ్ఞ యివ్వడం మాత్రమే తెలిసిన కంఠస్వరం!

ఎదుటి వాళ్ళని ఇట్టే లొంగదీసుకోగల కంఠస్వరం!

మళ్ళీ ఆ కంఠస్వరం వినిపించిన వైపు కళ్ళప్పగించి మాట పడిపోయిందానిలా చూస్తోంది

ఆ మాట్లాడుతున్న వ్యక్తి యెవరో ఆమెకు స్పష్టంగా కనిపించటం లేదు ఎర్రని వెలుగులో అతని ఆకారం మాత్రం గోచరిస్తోంది ముఖం

కనిపించడం లేదు ఏదో ఎత్తైన ఆసనంలాంటి దాని మీద కూర్చున్నట్టు మాత్రం తెలుస్తోంది

"భయపడకు!" మరోసారి ఆ వ్యక్తి కంఠస్వరం ఖంగుమంది "భయపడినందువల్ల ప్రయోజనం లేదు నీ భర్త నిన్ను మాకు వదిలి వెళ్ళాడు అతి త్వరలో నీకు విముక్తి లభించబోతోంది!"

విముక్తి!

అంటే?

అతను చెబుతున్నదేమిటో ఆమె బుర్ర కెక్కుతున్నట్టుగా లేదు.

మొదటిసారి ఆ ఆకారం కనిపిస్తూనే ఆమెకు మెదడు మొద్దుబారిపోయినట్టుగా అనిపించింది.

"నీతో మాకు పని వుంది! చాలా పని వుంది!" అన్నాడా వ్యక్తి.

ఆమె వింటోంది.

అర్థం కావడంలేదు.

"మా ఆజ్ఞ నీకు వినిపించబోయే ముందు నీ మెదడు ప్రక్షాళితం చెయ్యాలి!"

అతను నెమ్మదిగా తన ఆసనం మీద నుంచి లేచి ఆమె వైపుగా అడుగులు వేయనారంభించాడు

ఎత్తుగా భారీగా కనిపిస్తోందతని ఆకృతి

పాదాలకేం తొడుక్కున్నాడో గానీ అడుగులు వేస్తున్నప్పుడు టక్ టక్‌మన్న శబ్దం వినిపిస్తోంది

పూర్తిగా నిశ్శబ్దం వ్యాపించిన ఆ గదిలో అతని అడుగుల చప్పుడు ఆమె గుండెల మీద వినిపిస్తున్నట్టుగా వుంది

అప్పుడు కదిలిందామె!

అతను తన వైపుగా వస్తున్నప్పుడు గానీ ఆమె మెదడు ఆమె కంట్రోల్‌లోకి రాలేదు

ఏదో ప్రమాదం తనని కబళించబోతున్నట్టు ఆమె సిక్స్త్ సెన్స్ ఆమెని హెచ్చరించింది

అంతే!

పాన్పు మీద నుంచి లేడిపిల్లలా ఛెంగున గెంతిందామె

గుండెలు దడదడలాడుతుండగా తలుపు వైపు ఒక్క పరుగు తీసింది

ఆ మరుక్షణం యేదో అదృశ్య హస్తం ఆమెను ఫెడీమని తాకినట్టయ్యింది.

కెవ్వున కేకేస్తూ తూలి వెనక్కి పడిపోయిందామె.

ఊహించని దెబ్బ అది!

ఎలా తగిలిందో తెలీదు!

గాలి ఘనీభవించి ఆమె కదలడానికి వీల్లేకుండా మంచుతెరలా అడ్డుపడుతోందా?!

ఆ వ్యక్తి యేదైనా మంత్ర ప్రయోగం చేశాడా?!

రెండూ కాదు!

ఆమె ఓ పంజరంలో బంధింపబడి పోయింది

ఎటూ కదలడానికి వీల్లేని అద్దాల పంజరంలో!

ఆ పంజరం ఎప్పుడు తన చుట్టూ బిగుసుకుందో ఆమెకే తెలీదు!

పూల పాన్పుకు కొద్ది అడుగుల దూరంలో నిలబడి ఆ వ్యక్తి చిన్నగా నవ్వేడు అతను చిన్నగానే నవ్వినా ఆ నవ్వు తన గుండెల్లో మోగుతున్న అనుభూతి కలిగిందామెకు

చివాల్న తల పైకెత్తి చూసింది

కళ్ళు మిరుమిట్లు గొలిపినట్టయ్యింది

ఒక్కసారిగా చూడలేక కళ్ళు మూసుకుంది

తర్వాత మళ్ళీ కళ్ళు తెరిచి భయంగా రెప్పలాడిస్తూ అతని వైపు చూసింది

ఆమె కళ్ళు క్రమంగా పెద్దవిగా గుండ్రంగా మారసాగాయి.

అద్దాల పంజరాని కవతల రెండు చేతులూ నడుముకు ఆనించుకుని ఠీవిగా నిలబడి నవ్వుతున్నాడతను

అదికాదామెను ఆశ్చర్యపరిచింది

ఎర్ర దీపం వెలుగులో అతను స్పష్టంగా కనిపిస్తున్నాడిప్పుడు

ఎర్రని ఆ వెలుతురులో అతను సాధారణ వ్యక్తిలా లేడు

అగ్నితో ఆవిర్భవించిన దేవదూతలా వున్నాడు!


కాదు-

ఎర్రగా మండుతున్న అగ్నిలాగే వున్నాడు!

అలాంటి వ్యక్తి ఈ ఆధునిక యుగంలో ఎక్కడా

# జ్ఞాపకాల చీకట్లో...

నేను రోడ్డు మీద మౌనంగా నడుస్తున్నప్పుడు
రొదచేస్తూ జ్ఞాపకాలు వెంటాడుతాయి
యవ్వనాన్ని బాల్యం
వృద్ధాప్యాన్ని యవ్వనం మింగేస్తాయి
బాల్యం ముందు యవ్వనం
యవ్వనం ముందు వృద్ధాప్యం
సంజాయిషీ చెప్పుకొంటాయి
జ్ఞాపకం ఒక్కటీ
అందలం ఎక్కించింది లేదు
అధఃపాతాళానికి తొక్కించినవే
జ్ఞాపకాలు గూడుకట్టి తపులు తీస్తుంటాయి
కనురెప్పలు కలిసినప్పుడల్లా వర్షిస్తాయి
పెదాలు కలిసినప్పుడల్లా వణుకుతాయి!
కలవాడి కారు క్రింద
తల పంచిన బోటు రాళ్ళు
కాలినడకన వెళ్ళేవాడక
యమదూతలై ఎదురు నిలుస్తాయి!
నిన్నటికి నిన్న
జ్ఞాపకాల్ని మరపించే జ్ఞాపకం
కల్తీ సరుకును విక్రయించేవాణ్ణి
ప్రభుత్వానికి పట్టియిచ్చినందుకు
నాకు పారితో షికంగా



ప్రభుత్వం శిక్షను ప్రసాదించింది
ప్రభుత్వాన కల్తీ సరుక్కి
ఎంత పలుకుబడి వుంది!
ఇన్నేళ్ళ జ్ఞాపకాలు నాకు నేర్పింది
కొందర్ని అసహ్యించుకోను
ఉమ్మి కూడ వృధా చెయ్యకూడదు
కొందర్ని ప్రేమించను
ప్రాణం కూడ లెక్క చెయ్యకూడదు!

-అడిగోపుల వెంకటరత్నమ్

ఎవరికీ కనిపంచడు

ఒంటి నిండా వజ్రాలు!

ధగదగా మెరిసిపోతున్న వజ్రాలు!

తలకు చిన్న కిరీటం ధరించాడు!

వజ్రఖచితమైన కిరీటం!

శరీరం పై భాగంలో భుజం మీదుగా వేసుకున్న పట్టు ఉత్తరీయం తప్ప వేరే అచ్చాదన లేదు కానీ, ఆ శరీరమంతా వజ్రాల నగలతో ధగధగా మెరిసిపోతోంది

ఆపాదమస్తకం అతను దేవదూతలాగే వెలిగిపోతున్నాడు

ఇందాక ఆ వజ్రాలు విరజిమ్ముతున్న కాంతులు ఆమెకు కనిపించకుండా వుండడానికి కారణం వుంది

తను లేచి ఆమె ఎదుటికి వచ్చేవరకూ ఉత్తరీయంతో అతను తన శరీరాన్ని కప్పుకున్నాడు

ఆ విచిత్రమైన వ్యక్తిని చూస్తూ అమె తనున్న పరిస్థితి మర్చిపోయింది

కళ్ళప్పగించి హిప్నటిజానికి గురైందానిలా అతన్నే చూస్తోంది

"నీ మెదడు తప్పకుండా ప్రక్షాళితం చెయ్యాలి!"

ఈసారి బిగ్గరగా నవ్వేడతను

అద్దాల పంజరం పై భాగం బోలుగా వుండడం వల్ల అతని భీకర కంఠస్వరం ఆమెకు స్పష్టంగా వినిపిస్తోంది

అలా బిగ్గరగా నవ్వుతూనే కుడి చేతిని గోడ వైపు చాచాడతను

వెంటనే స్విచ్ ఒకటి క్లిక్‌మంది

ఆ శబ్దాన్ననుసరిస్తూనే పూలపాన్పు కింది నుంచి బరువైన వాయువేదో తెల్లని పొగ రూపంలో వేగంగా వెలువడసాగింది!

ఆ వాయువెంత బరువుగా వుందంటే నేల మీద నుంచి అయిదారు అడుగులకంటే పైకి వ్యాపించడం లేదు

కొద్ది సేపట్లోనే మల్లిని పూర్తిగా ఆక్రమించేసిందా వాయువు

తన చుట్టూ భూతంలా కమ్ముకుంటున్న ఆ వాయువుకు అవతల బిగ్గరగా నవ్వుతూ క్రమంగా కనుమరుగైపోతున్న ఆ వ్యక్తి వైపు అలా ఆశ్చర్యంగా చూస్తూనే నేల మీద వాలిపోయిందామె.

స్పృహ తప్పే ముందు ఆ వ్యక్తి ఎవరో ఆమె గుర్తుపట్టగలిగింది

తన జీవితంలో ఒకే ఒక్కసారి చూసిందా వ్యక్తిని.

అలాంటి వ్యక్తుల దర్శనం తనలాంటి సామాన్యులకు ఎక్కువసార్లు దొరకదు!

గతంలో అతన్ని చూసింది రూపంలో కాదు- ఫుల్ సూట్లో!

ఆ వూరి మాజీ జమీందారు!

ఆ వూరి మీదేకాదు, తనలాంటి సామాన్యుల జీవితాల మీద కూడా అధిపత్యం చెలాయించే నియంత!

తమ యజమాని!

అగ్ని రూపంలో ప్రజ్వరిల్లుతున్న ఆ విచిత్ర వ్యక్తి

వ జ్ర . పా:. ణి !

ఆ పేరు అస్పష్టంగా ఉచ్ఛరిస్తూనే స్పృహ కోల్పోయిందామె!

(ఇంకా వుంది)

# అసంప్రేక్ష్యకారిత్వము... పంచతంత్రము ...ఐదవ భాగము


(గత సంచిక తరువాయి)



...గేయరచన...
నండూరి రామమోహనరావు ✿ బొమ్మలు.. బాపు



# అసంప్రేక్ష్యకారిత్వము...




(ఇంకావుంది)

# ఆయుర్వేద వైద్య సలహాలు

**పి. శంకరబాబు-సీతానగరం**

ప్రశ్న : చదువులో ఏకాగ్రతలేదు. చదివినా జ్ఞాపకం వుండదు.

జవాబు : చింతలూరు ఆయుర్వేద ఫార్మశీవారి సరస్వతీ లేహ్యం. సారస్వతారిష్టం. రసరాజ రసం సేవించవలెను. తలకు బ్రాహ్మితైలం వాడవలెను.

**వై.వి.కె.ఎస్. ప్రకాశరావు-చింతపల్లి**

ప్రశ్న : పనిచేస్తే గుండె దడ, పిచ్చి ఆలోచనలు, జ్ఞాపకశక్తి తగ్గింది.

జవాబు : చింతలూరు ఆయుర్వేద ఫార్మశీవారి సరస్వతీలేహ్యం, సారస్వతా రిష్టం, రసరాజరసం, రజతచంద్రోదయం మాత్రలు వాడవలెను.

**శశిభూషణరావు-టెక్కలి**

ప్రశ్న : అతిమూత్రం

జవాబు : చింతలూరు ఆయుర్వేద ఫార్మశీవారి తారకేశ్వర రసం. నెం. 4 వసంతకుసుమాకరం మాత్రలు వాడవలెను.

**కె.ఇ.ఎల్. కృష్ణారావు-విజయనగరం**

ప్రశ్న : వయస్సు 19 సం.లు ఫ్రీమోషను కాదు. విరోచనము సక్రమముగా అగుటకు మందు.

జవాబు : చింతలూరు ఆయుర్వేద ఫార్మశీవారి త్రివృత్ లేహ్యంను రాత్రి పరుండునప్పుడు పెద్ద ఉసిరికాయంత లేహ్యమును నమిలి మింగి వెచ్చని నీళ్ళు త్రాగవలెను.

**ఎ. శ్రీనివాస్-సూర్యాపేట**

ప్రశ్న : జ్ఞాపకశక్తికి మందు.

జవాబు : చింతలూరు ఆయుర్వేద ఫార్మశీవారి సరస్వతీ లేహ్యం. సారస్వతారిష్టం లోనికి సేవించుచూ తలకు బ్రాహ్మితైలంను రాయవలెను.

**వి. సత్యం-సిద్దిపేట**

ప్రశ్న : 17 సం.లు-సన్నగా వుంటాను. పొడుగు ఎదుగుటకు బలముగా అగుటకు మందు.

జవాబు : చింతలూరు ఆయుర్వేద ఫార్మశీవారి పూర్ణచంద్రోదయం, మౌక్తిక భస్మం బలముగానగుటకు వాడవలెను. ఎదుగుటకు మందులేదు.

**బాలాజీ-పాలకొండ**

ప్రశ్న : విపరీతముగా కాళ్ళులాగుట.

జవాబు : చింతలూరు ఆయుర్వేద ఫార్మశీవారి పూర్ణచంద్రోదయం మాత్రలు, అశ్వగంధారిష్టం వాడవలెను.

**సింహాచలం-శ్రీకాకుళం**

ప్రశ్న : సంభోగశక్తికి మందు.

జవాబు : చింతలూరు ఆయుర్వేద ఫార్మశీవారి పంచబాణ రసం. మదనకామేశ్వరి లేహ్యం వాడవలెను.

**ఎ. నాగశ్రీనివాస్-గొల్లపూడి**

ప్రశ్న : 3 సం.ల నుండి అయాసము, దగ్గు, పిల్లికూతలు.

జవాబు : చింతలూరు ఆయుర్వేద ఫార్మశీవారి మహాలక్ష్మీ విలాసరసం. మౌక్తికభస్మం, చ్యవనప్రాశ కాల్షియం సేవించవలెను. మధుస్నుహి రసాయనం, శారిబాద్యాసవం, హేమసుందర రసం వాడవలెను.

**ఎస్.పి.ఎమ్.-గుంటూరు**

ప్రశ్న : వయస్సు 23 సం.లు కుడికాలు మాత్రం తొడనుండి పాదమువరకూ నొప్పి.

జవాబు : చింతలూరు ఆయుర్వేద ఫార్మశీవారి రాజశిరోభూషణం, మౌక్తికభస్మం కల్పి ఉదయం, సాయంత్రం వాడవలెను. పైకి నారాయణ తైలం వ్రాయువలెను. ●



## రచయితలకి సూచనలు

ఆంధ్ర సచిత్రవారపత్రికకి పరిశీలనార్థం తమ రచనలని పంపే వారు ఈ కింది సూచనలని గమనించ కోరుతున్నాము

రచనలు కాగితానికి ఒక వైపే సిరాతో లేదా బాల్ పెన్‌తో రాయాలి కాగితానికి రెండు వైపులా రాసి ఉన్న రచనలని పరిశీలించటం జరగదు

పరిశీలనకి పంపే రచనలు కథలైతే 10 అరఠావు పేజీలకు మించకుండా ఉంటే మంచిది వ్యాసాలు 3 అరఠావు పేజీలు మించరాదు వ్యాసాలు పంపేవారు వాటికి సంబంధించిన బొమ్మలు లేదా ఫోటోలు జతపరిచి పంపటం అవసరం

రచనలు స్వంత రచనలై ఉండాలి అనువాదాలు, అనుసరణలు కాపీ రచనలు పంపరాదు ఆ మేరకి రచయిత(త్రి) హామీ పత్రం రాసి సంతకం చేసి రచనతో పాటే పంపాలి

రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే రాసి ఉండాలి వ్రాత ప్రతి మీద రచయిత(త్రి) పూర్తి చిరునామా స్పష్టంగా పిన్‌కోడ్‌తో సహా రాయాలి

కథల పరిశీలనకి 1–2 నెలలు నవలల పరిశీలనకి కనీసం 6 నెలలు పట్టవచ్చును పరిశీలన అయిన తర్వాత ఏ విషయం ఆయా రచయిత(త్రు)లకి తెలియచేయటం జరుగుతుంది ప్రచురణకి స్వీకరించని రచనలని తిప్పి పంపకోరేవారు తమ రచనతో పాటే స్వంత చిరునామా కల, తగినన్ని తపాలా బిళ్ళలు అతికించిన కవరు జత పరచి పంపాలి లేకపోతే వాటిని తిప్పి పంపటం సాధ్యం కాదు రచనలు తిప్పి పంపే విషయంలో తగిన జాగ్రత్త తీసుకోటం జరుగుతుంది కానీ పోస్టులో పోయే వాటి విషయంలో మేము బాధ్యతని స్వీకరించలేము వాటిపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకి అవకాశం లేదు

రచనలు పంపిన వారు తమ చిరునామా మారిన సందర్భంలో వెంటనే ఆ విషయాన్ని మా కార్యాలయానికి తెలియ చేస్తూ ఒక కార్డు రాయటం అవసరం

ఉత్తరాలు తదితర పాఠకుల శీర్షికలకి రాసే వారు కూడా తమ పేరు పూర్తి చిరునామా ఇవ్వాలి రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే ఉండాలి లేకపోతే వాటిని పరిశీలించటం జరగదు

పరిశీలనకి పంపే రచనలని సంపాదకుడు ఆంధ్ర సచిత్రవారపత్రిక గాంధీనగరం విజయవాడ – 520003" అనే చిరునామాకి పంపాలి కవరు పైభాగంలో శీర్షిక పేరు రాయటం మంచిది

– సంపాదకుడు

**తను మాట్లాడిన తీరునిబట్టి, ఆపని ఇప్పట్లో జరిగేట్లా కనిపించలేదు అతనికి. ఏవిధంగా చేయించుకోవాలాని ఆలోచిస్తున్నాడు రామనాథం. నిజం ఎప్పుడూ నిష్ఠూరంగానే వుంటుంది. పని చేయించుకునే విధం అదికాదని కూడా రామనాథంకు తెలుసు.**

# పైరవీ

## భమిడి వెంకటేశ్వర్లు

గోవిందరావుతో రామనాథంకు పెద్దగా విరోధంలేదు. అయితే విరోధం, విభేదం, కోపం, కసి మొదలైన బలహీనతలకు కారణాలు - ఈరోజుల్లో కులం, మతం, ఆస్తి, అంతస్తు, పలుకుబడి, వ్యక్తిత్వం మొదలైనవాటిని చెప్పుకుంటున్నారు. మనిషికీ, మనిషికీ మధ్య అంతరాలు పెరిగిపోతున్న వ్యవస్థయిది. పనిచేయించుకోవాలంటే పొగడ్తలు, స్తోత్ర పురాణం వుండాలి. పరోక్షంగా వెన్నుపోటు పొడిచినా ఫరవాలేదు- పని అయిపోతుంది కాబట్టి.

ఇంతకీ రామనాథం గోవిందరావుని ఏమన్నాడని "ఈపని ఎన్ని రోజులకు అవుతుంది?" అని అడిగాడు.

అదే గాలివానయి కూర్చుంది. "నన్నింతవరకూ అలా అడిగినవాళ్ళు లేరు. సెక్షనాఫీసరు, ఆఫీసరు, వాడి బాబుకి కూడా నేను జవాబు చెప్పను" అన్నాడు గోవిందరావు కోపంగా.

"అలా అడగటంలో తప్పేమిటి?"

"తప్పులేదా....మీరు కొలీగు కాబట్టి అంతవరకే చెప్పాను. ఎవరితో ఎలా మాట్లాడాలో మీకు తెలియకపోయినా నాకు బాగా తెలుసు. మీరిక వెళ్ళచ్చు." గోవిందరావు అన్నాడు.

"నీకు పని ఎక్కువగా వుంటే చెప్పు, మరొకరిని రిక్వెస్టుచేసి చేయిస్తాను, ఆ ఫైలు తీసెయ్యి" సౌమ్యంగా అన్నాడు రామనాథం.

"నాపని మరొకరు చేయటం ఏమిటి. రేపేదైనా వస్తే నన్నంటారుగాని- చేసిన వాడిననరు....చూడండి, కేసులు క్రమంప్రకారం చేయబడతాయి. పైరవీలు చేయక్కర్లేదు ఎవరూ"

"గోవిందరావ్....పైరవీ ఎందుకు చేయవలసివచ్చిందో నీకీపాటికి తెలిసుండాలి. ఇప్పటికే ఆ ఫైలు నీ దగ్గర యోగనిద్రలో రెండు నెలలుంది. మన జీతం ఒక రోజు ఆలస్యమైతే యింట్లో కుండలు డింకీ కొడతాయి. ఎప్పటిపని అప్పుడు చేసిపడేస్తే పైరవీని వరకూ రాదు. మనకు బయటి ప్రపంచంలో సవాలక్ష పనులు. ఆఫీసుకు రావడానికే టైము వుండదు. తీరా వచ్చాక పనికి బదులు మనకు ఫ్రెండ్సు, క్యాంటీను, చెట్లు గుర్తు కొస్తాయి. ఉద్యోగానికి, క్రమశిక్షణకు విలువనిస్తే మనం ఎంతో పనిని అతి తేలిగ్గా తీసేయచ్చు. నీకు అనుభవం లేదు, కొంచెం ఆలోచించు. నాపని చేసిపెట్టు. ఎంతో అవసరం వుంటేగాని నేను పైరవీ చేయను." సలహా చెప్తూ అర్థించాడు రామనాథం.

"మీకు పాతికేళ్ళ అనుభవం వుండచ్చు మీలా పైరవీ చేసేవాళ్ళు రోజుకి సవాలక్షమంది వస్తుంటారు. ఇదే చేస్తుంటే మిగిలిన నిర్భాగ్యుల మాటేమిటి....?" గోవిందరావు నిశ్చయంగా ప్రశ్నించాడు.

"ఇక్కడ పనిచేస్తున్నాం కాబట్టి, మనవాడు ఈమాత్రం చేసి పెట్టకపోతాడాని కొండంత ఆశతో స్నేహితులు, బంధువులు ఉత్తరాలు రాస్తారు. ఈ చిన్న పనికూడా చేయించలేకపోతే ఎందుకిక్కడ పనిచేయటం. . నువ్వెప్పుడూ పైరవీ చేయలేదా.... అసలు నువ్వు పైరవీల నిమిత్తమేకదా ఆఫీసు కొచ్చేది..." అన్నాడు రామనాథం.

"మీరు పోట్లాటకొచ్చారా?"

"ఎందుకు పోట్లాట...అంత అవసరం ఏమిటి....పోట్లాడితే పనులు జరుగుతాయా.... నేను నీకు శత్రువు కావచ్చు. కాని నువ్వు నాకు ఎప్పుడూ మిత్రుడివే... తెలిసిన వాడివి కూడా. నువ్వు అనవసరంగా ఈ కేసు విషయంలో చాలా ఆలస్యం చేసావు. కావాలని వివరాలున్న కాగితాలని చింపేసి-మరోసారి తెప్పించావు. ఆ వివరాలు కూడా నీకు నెలక్రితం తెచ్చియిచ్చాను. ఆ కాగితం ఫైలుకు జతచేసి రెండు వాక్యాలు రాస్తేచాలు అందుకు నెలకూడా చాలటంలేదంటే నువ్వేం పని చేస్తున్నావో నాకు బాగా తెలుస్తున్నది." అన్నాడు రామనాథం.

"చూడండి సారూ....వెండి తెరమీద రెండుగంటల సేపు చూసే సినిమా వెనుక నెలల శ్రమ, కష్టం వుంటుంది. థియేటరులో టిక్కెట్టు తీసుకునేందుకు ఎంతో సేపు క్యూలో నిలబడాలి....ఇదీ అంతే" చెప్పాడు గోవిందరావు.

"ఈ వితండవాదం ఎందుకు....ఎప్పటికి చేస్తావో చెప్పు" అన్నాడు రామనాథం.

"ఫైలు వెతకాలి...టైముండటంలేదు నాకు."

"అయితే ఫైలుకు కాళ్ళొచ్చేయన్న మాట. నువ్వు పదిహేను రోజుల్లో ఆ ఫైలు వెదికి, పని చేసిపెట్టకపోతే, ఎలా చేయించుకోవాలో నాకు తెలుసు." రామనాథం నిశ్చయంగా చెప్పాడు.

"ఏం బెదిరిస్తున్నారా....అసలు నేను మీ ఫైలు వెతకను....చేయను....ఎవరికి రిపోర్టు చేస్తారో చేసుకోండి మీరే ధీమాతో వున్నారో, అంత రెట్టింపు ధీమా నాకూ వుంది....అదీ చూద్దాం" అంటూ సవాలు చేశాడు గోవిందరావు మరింతకోపంగా.

"సరే అయితే..నీ సరదా నేనెందుకు కాదనాలి" అని వచ్చేసాడు రామనాథం.


రామనాథం ఆలోచనలని భంగపరుస్తూ వచ్చాడు వేణు గోపాల్ "ఈ కాగితం చూడండి....ఈయన మా బంధువు. చాలా కష్టాల్లో వున్నాడు. మీరు త్వరగా డబ్బు చెల్లించే ఏర్పాటు చేస్తే సంతోషం" అంటూ.

"నెల రోజులు పడుతుంది" కాగితం చూసి అన్నాడు రామనాథం తిరిగిచ్చేస్తూ.

"భలేవారు సార్, నేను యిదే ఆఫీసులో పనిచేస్తున్నాను. కొంచెం త్వరగా చేసిపెట్టాలి." అర్థించాడతను.

రామనాథం తిరిగి ఆలోచనలో పడ్డాడు.

నిజానికి వేణు గోపాల్ చెప్పిన పని వారం రోజుల్లో చేయచ్చు. గోవిందరావు తనపైర వీని నిరాకరించటంతో ఎవరికీ ఏపనీ చేయ కూడదని నిర్ణయించుకున్నాడతను. రాను నాథం ఏ పనినీ యితరులు వచ్చేవరకు నిలు పడు. అయితే రెండు నెలల్నుంచీ అతను తన పద్ధతిలో స్వల్పంగా మార్పు కనపరచ సాగాడు. అతనిపట్ల అన్ని రంగాల ఉద్యో గుల్లో మంచి అభిప్రాయంవుంది. రేపటి పని నేడు, నేటి పని వెంటనే చేయటం రామనాథం ప్రిన్సిపుల్. అదే అతనికి గొప్ప క్రెడిట్.



"సరే చేస్తాను కాని నాకు మీరోపని చేసి పెట్టాలి మీ ఫ్రెండు గోవిందరావు సీటులో వుంది" అన్నాడు రామనాథం వివరాలు చెప్తూ.

వేణు గోపాల్ నవ్వేసాడు. "భలే వారే మీరు. ఈ విభాగంలోవుంటూ.... గోవిందరావుతో నేను చెప్పి చేయిం చాలా....అయినా అదెంత భాగ్యం .అ లాగే చేయిస్తాను" అంటూ.

"ఇక మీ కేసు నాలుగు రోజుల్లో అయి పోతుంది. మీరు నిశ్చింతగా వుండచ్చు." రామనాథం చెప్పాడు.

వేణు గోపాల్ వెళ్లిపోయాడు.

వెంకట్రావు వచ్చాడు. "నమస్తే రామనాథంగారూ....మా మావగారి కేసు నిమిత్తం వచ్చాను ఆయన కూతురి వివాహం తలపెట్టాడు...కొంచెం త్వరగా చేసి పెట్టాలి" అంటూ.

"మీలాటి పెద్దలు నా దగ్గరికొస్తే ఎలా కాదంటాను. అలాగే, గోవిందరావు ద్వారా నాకోసాయం చేసి పెట్టండి ఇదిగో వివరాలున్న కాగితం...." అంటూ కాగితం అందించాడు రామనాథం.

"నిజమేగామరి. ఒకరి కొకరు సాయ పడకపోతే ఎందుకు చెప్పండి. ఈ ఆఫీ సులో మనం పొందగలిగేది యిది ఒక్క టేకదా..." అని వెళ్ళిపోయాడు వెంక ట్రావు.

ఆ తరువాత వచ్చింది మాధవరావు.

అతని చేతిలో ఓ కాగితంవుంది. దాన్ని రామనాథంకు చూపిస్తూ అన్నాడు "ఏమిటి తీరుబడిగా కూర్చున్నారు. పనేం లేదా...." అని.

"పని ఎందుకు లేదు. కోటా పూర్తి

అయింది. రిలీఫు కావాలిగా" అన్నాడు అతను.

"వాట్....మీరు కోటా ప్రకారం చేయటం ఎప్పట్నుంచి. మీ డిక్షనరీలో ఆ మాట కర్థం లేదుగా...." అని ఆశ్చ ర్యపోయాడు మాధవరావు.

"ఇన్నేళ్ళ అనుభవం తర్వాత ఆ పద్ధతి మంచిది కాదని తెలిసింది. ఎక్కువ పని చేసినందువల్ల లాభం లేనప్పుడు ఎందుకు చేయాలి....చేసినా . చేయకపోయినా అదే జీతం....ప్రభుత్వ ఉద్యోగంలో గుర్రం, గాడిదా ఒక్కటే....కాబట్టే నా నిర్ణయా న్నిలా మార్చుకోవలసివచ్చింది" నిశ్చయంగా చెప్పాడు రామనాధం.

"మీరు వింతగా మాట్లాడుతున్నారు. మీ వ్యక్తిగత విషయాల్లో నేనెందుకు జోక్యం చేసుకోవాలి....అదిసరే...ఈయన మా మావగారి తోడల్లుడు. ఈ మధ్యనే రిటైరయ్యాడు. ఆయనకు రావలసిన సొమ్ము తాలూకు కాగితాలు మీ దగ్గర కొచ్చాయిట....ఇల్లు కట్టుకుంటున్నాడుట. కాస్త త్వరగా చేసి పెడుదురూ....." అని చెప్పాడు మాధవరావు.

"కేసు చేసేందుకు నెలపడ్తుంది. రికార్డు సెక్షన్నుంచి పాతఫైలు తెప్పించాలి. అందుకు ఇండెంటు పంపాలి. అది తీసుకె ళ్ళేందుకు అటెండరు సెలవులో వున్నాడు. ఆ మానవుడు ఎప్పుడొస్తాడో... పది రోజుల తరువాత కనిపించండి" అన్నాడు రామనాధం.

"మీరు తలచుకుంటే అది పెద్ద సమ స్యకాదు."

"అందువల్ల నా కొరిగే లాభం ఏమిటి?"

"నావల్ల మీకేసాయం కావాలన్నా చేసి పెడతాను."


ఆ మాట కోసమే ఎదురు చూస్తున్న రామనాధం వెంటనే అడిగాడు. "మీ దోస్తు గోవిందరావు దగ్గర ఈ ఫైలు రెండు నెల ల్నుంచి యోగ నిద్రలో వుంది. కాస్త మేలుకొలుపు పాడించి పెట్టండి" అని కాగితం యిచ్చాడు రామనాధం.

"ఓస్... ఇదేనా... తప్పకుండా చేయించి పెడతాను."

"మాధవరావుగారు... మంచిమాట చెప్పారు. మనం చేస్తే పని వుంటుంది అయిదు నిముషాల్లో జరిగే పని కూడా అయిదేళ్ళయినా జరగకపోవడం మన ఉద్యో గుల చేతుల్లోనే వుంది. అయితే రోజు రోజుకీ- మనలో పెరిగే నిర్లక్ష్యం, శ్రద్ధ, సోమరితనం ఏ పనినీ చేయనివ్వటం లేదు" చెప్పాడు రామనాధం గీతాసారాన్ని బోధి స్తున్నట్లుగా.

"వ్యవస్థ పాడైపోతోందండీ... ఉద్యో గుల్లో నైతిక విలువలు దిగజారుతున్నాయి. అదివదిలేయండి... ఈ చిన్న ఉపకారం చేయండి..." అన్నాడు మాధవరావు.

"మీరు గోవిందరావుతో చేయిం చండి... నేను మీ పని చేసేస్తాను"



మాధవరావు వెళ్ళిపోయాడు.

ఆ తరువాత రామనాధం దగ్గరకు సత్యనారాయణ, శ్రీనివాసరావు, శివరాం మొదలైన వాళ్ళు పైరవీల నిమిత్తం వచ్చారు. వారితో కూడా గోవిందరావు ప్రస్తావన తెచ్చి, 'అది చేయిస్తే యిది చేస్తాను' అన్నాడు రామనాధం.

అందరూ గోవిందరావుని కలిసి చెప్పారు. అతను రివ్వున రామనాధం దగ్గరకు పరుగెట్టుకుని వెళ్ళాడు "ఏమిటి మీ ఉద్దేశం వాళ్ళందరినీ నా దగ్గరకు ఎందుకు పంపినట్లు. మీ ఫైలు దొరికి నప్పుడు వరుసక్రమంలో చేస్తాను. ఈలోగా ఎందరితో పైరవీ చేయించినా ఫలితం వుండదు" అతని గొంతు తీవ్రంగా వుంది

"మిస్టర్ గోవిందరావ్. నువ్వు చిన్న పెద్ద తేడా లేకుండా మాట్లాడు తున్నావు నిరుద్యోగి ఎన్నో .ఉద్యోగ ప్రయత్నాలు చేస్తాడు ఒక్కటైనా ఫలించ దాని. అలాగే, ఆడపిల్లని కన్నతండ్రి తన కూతురికి ఎన్నో సంబంధాలు చూస్తాడు- మానవత్వం వుండే వరుడికోసం అలాగే నేనూ ప్రయత్నించాను నీ దగ్గరి కొచ్చిన వాళ్ళంతా నీ ఫ్రెండ్సే కనీసం వారి మాటవినైనా చేస్తావని ఆశ. నువ్వు చేస్తా వని నాకు నమ్మకం అసలు లేదు నీ గురించి నలుగురికీ తెలుపడమే నా ఉద్దేశం నీ కోసం వేపచెట్టు ఎదురు చూస్తోంది. నువ్వింక వెళ్ళచ్చు.." మరింత నిర్లక్ష్యంగా చెప్పాడు రామనాధం

" మీరుకాదు కదా మిమ్మల్ని పుట్టిం చిన ఆ బ్రహ్మతరం కూడా కాదు నాచేత పైరవీ చేయించడం" అని సవాల్ చేసాడు గోవిందరావు.

"రామనాధం నవ్వేసాడు" నన్ను పుట్టించింది బ్రహ్మకాదు బహుశా నీ విషయంలో బ్రహ్మయి వుంటాడు. మీ అమ్మనడిగి తెలుసుకో" అంటూ

గోవిందరావు నిస్సహాయంగా వెళ్ళిపో యాడు.

పెద్దాఫీసరు నాగభూషణం నుంచి రామనాధంకు కబురొచ్చింది "ఏమిటిసార్ పిలిపించారు" అంటూ వెళ్ళాడు

"ఏంలేదు. మీ సీటులో నాదో పైరవీ వుంది. మా అత్తగారి చెల్లెలు కేసు మీ దగ్గర కొచ్చింది. ఆవిడ రేపు ఉదయం

కలకత్తా వెళ్ళిపోతోంది. కాబట్టి నాలుగంట లకల్లా కేసుచేసి నాకా విషయం చెప్పాలి" కాగితం యిస్తూ చెప్పాడు నాగభూషణం.

"మీ అధీనంలోని సెక్షన్లో నాకూ ఓ పైరవీ వుంది. గోవిందరావు ద్వారా చెయించిపెట్టండి" అన్నాడు రామనాథం.

"అతను మీకు తెలుసుగా"

"బాగానే వుంది. అయనే వుంటే మంగలితో పనేమిటి... గోవిందరావు కేసు ఫైలు పోగొట్టాడుట... పైగా ఏవో కథలు చెప్తున్నాడు. ఇక్కడికి రెండు నెలల క్రితం కేసొచ్చింది. ఇంకా నిద్రావస్థలోనే వుంది. మీరు అతనికి చెప్పండి" అన్నాడు రామ నాథం అర్థింపుధోరణిలో.

నాగభూషణం బజ్జరు నొక్కాడు.

అయితే అటెండరు మహాశయుడుం టేగా అక్కడ.

"అటెండరు నుంచి ఆఫీసరు వరకూ ఒకటే పాట పాడుతున్నారు. అలా చూడండి, ఆ వేపచెట్టు వైపు... మీ అటెండరుతోపాటు గోవిందరావు కూడా అక్కడ చేరిన ఉద్యోగులతో ఎంత హా యిగా కబుర్లు చెప్తున్నారో... గవర్నమెంటు ఆఫీసులు కాబట్టి ఏం చేసినా చెల్లు తుంది. ప్రైవేటు ఉద్యోగాల్లో ఇలా చేస్తే మూడోరోజుకు తీసేస్తారు. అసలు అయి దేళ్ళకోసారి ఉద్యోగులకు నిర్బంధ శిక్షణ పెట్టి- వారి పనితీరుని గమనించి వడపోతలు చేయాలి. ప్రభుత్వం ఉద్యోగం యిచ్చినం దుకు రోజుకు కనీసం మూడు గంటలైనా పని చేయాలి... మీరిలా నిమ్మకు నీరెత్తి నట్లు వుండటం వల్లే ఆఫీసులో గోవిం దరావులు ఎక్కువైపోతున్నారు. మీరైనా కొంచెం చర్యతీసుకోవాలి..." రామనాథం వివరంగా చెప్పాడు.

నాగభూషణం ఆశ్చర్యపోయాడు. వెం టనే ఏదో గుర్తుకురాగానే "మీరు సిన్సియ రుగా పని చేస్తున్నారా" అని అడిగాడు.

"ప్రతిమనిషికీ మనస్సాక్షి ఒకటుం టుంది. ఆ మనస్సుకు తెలుసు ఏం చేస్తున్నదీ. ఒకరిని నమ్మించవలసిన పని లేదు. గోవిందరావు ఏం చేస్తున్నాడో మీకు తెలియనిది కాదు. అతనేదో తప్పి తల కెత్తుతున్నాడని మీ భావమేమో... అతని పేపర్లు, ఫైళ్ళమీద గుడ్డిగా సంతకాలు చేసే వాళ్ళు ఎప్పుడో ఓరోజు ఇరుకున పడతారు"

## అపరాజితకు మంచిరోజులు



దాదాపు ఐదు సంవత్సరాల పాటు వెండితెర మీద కనుమరుగైపోయిన అప రాజిత కృష్ణ త్వరలో మళ్లీ కనిపిం చబోతున్నది. 'కల్' అనే చిత్రంలో అమోల్ పలేకర్ సరసన నటిస్తున్నదట.

ప్రస్తుతం టి.వి.సీరియల్ 'నమ స్కార్'లో నటిస్తున్న అపరాజిత అంతకు ముందు 'నఖాబ్', 'యాత్ర', 'భారత్ ఏక్ ఖోజ్' సీరియల్స్‌లో అత్యద్భు తంగా నటించింది.

ప్రతిభ వుండి రాణించలేకపోయిన ఈ నటి తన ప్రతిభను వెండితెరమీద నిరూపించుకునే అవకాశాన్ని యిప్పుడు సద్వినియోగం చేసుకోగలదని ఆశించాలి!

రామనాథం చెప్పాడు.

"గోవిందరావు మీద మీకెందుకింత కక్ష" ప్రశ్నించాడు ఆఫీసరు నాగభూ షణం.

"కక్ష... కసి... కోపం...నా కెందుకు. నా పైరవీ చేసి పెట్టలేదని నాకేం కోపంలేదు. నేను చేయించుకో లేకపోయినా, సంబంధిత వ్యక్తికి తెలుసు. అయితే ముందే అంతదూరం ఎందుకు వెళ్ళడం అని ఆలోచన మాత్రమే..."

"మరి నా పైరవీమాట ఏమిటి"

"సారీసర్... రెండు నెలల క్రితం వచ్చిన నా పైరవీ విషయం వదిలిపెట్టి, నాలుగురోజుల క్రితం వచ్చినదాన్ని చేయ మంటున్నారు. ఇదెక్కడి న్యాయం..." రామనాథం ఎదురుచెప్పాడు.

"నేను ఆఫీసరుని. మీరు మొండిగా వ్యవహరిస్తున్నారు. సాయంత్రానికల్లా నా పైరవీ పూర్తి చేయకపోతే..." ఆ పైన పూర్తి చేయలేక ఆగిపోయాడు నాగభూ షణం.

"సారీసర్. పిల్లలను గురించి కన్న వాళ్ళు పట్టించుకోకపోతే- వాళ్ళు ఎలా ప్రవర్తిస్తారో ఎవరికీ తెలియదు. అలాగే, అధికార్లు తమ కింది ఉద్యోగుల పనిపాట లను గమనించకపోతే- ఆఫీసులు జనారణ్యా లయిపోతాయి- సిబ్బంది గోవిందరావులుగా మారిపోతారు. చేతనైతే ఇంతటితో ఆ మనిషిని మార్చే ప్రయత్నం చేయండి" అంటూ బయటకు వెళ్ళిపోయాడు రామ నాథం.

నాగభూషణం ముఖం పాలిపోయింది

వెంటనే సీనియర్ పెర్సనల్ ఆఫీసర్, కేశవరావు దగ్గరకు పరుగెట్టాడు ఆయన.

పావుగంట తరువాత-

కేశవరావు ఎదుట గోవిందరావు...

"ఏమిటిలా వచ్చారు" ప్రశ్నించాడు కేశవరావు.

"ఏం లేదుసార్. నా సెలవు మంజూరు కాలేదు. ఫలితంగా మూడొందల రూపాయలు నా జీతం నుంచి మినహాయిం చబడింది. తమరి దగ్గర సంబంధిత ఫైలు మూడునెలల్నుంచి వుంది. అప్పాలు చేస్తు న్నానుసార్... చాలా కష్టాల్లో వున్నాను... ఆ సెలవు మంజూరు చేస్తే... గోవింద రావు నసుగుతున్నాడు.

"సెలవు మంజూరు కాని కారణం మీకు తెలుసనుకుంటాను" కేశవరావు అడి గాడు.

"తెలుసు సార్"

"మరియింత వరకూ పెండింగు పని ఎందుకు చేయలేదు"

"ఫైళ్ళు దొరకటంలేదు."

"అంటే ఫైళ్ళు పోయాయా.. ఎలా పోయాయి."

గోవిందరావు జవాబు చెప్పలేదు.

"మొదట్నుంచీ మీరు ఏవో కథలు చెప్తున్నారు. మూడు రోజుల్లో మీ సీటులో పని పూర్తి చేయకపోతే క్రమశిక్షణ చర్య తీసుకోవలసి వస్తుంది. మీ సెలవు అప్పుడే శాంక్షను చేస్తాను. బైదిబై, ఈ కేసు నాలుగ్గంటలకల్లా చేసి రిజల్టు

# పైరవీ

చెప్పాలి" అంటూ కాగితం అందించాడు కేశవరావు.

కాగితం చూసి ఆశ్చర్యపోయాడు. అది రామనాథం పైరవీ... అతని దస్తూరీ. అంటే తను యిక్కడ కొచ్చి రిపోర్టు చేసేడన్నమాట- ఇప్పుడేంచేయాలి.... నాగభూషణం తనని ఆదుకోలేకపోతాడా... ప్రశ్నలు వేధిస్తున్నాయతన్ని.

"నాలుగ్గంటలకు యీ పని పూర్తి చేసి, ఆ విషయం రామనాథంకు చెప్పిరండి బైదిబై, మీ ఆఫీసరు నాగభూషణంగారి పైరవీ రెండు రోజుల క్రితమే అయిందన్న విషయం ఆయనకు చెప్పండి. మీరిక వెళ్ళచ్చు" అంటూ లేచాడు కేశవరావు.

గోవిందరావు వెళ్ళిపోయాడు.

నాలుగున్నర గంటలకు, రామనాథం ఎదురుగా గోవిందరావు నిలబడ్డాడు "ఇదిగో. మీ పైరవీ కేసుకు సంబంధించిన కాగితం" అంటూ.

రామనాథం ఓసారి తలెత్తిచూసాడు. "నాకెందుకు చెప్పడం... చేసారుకాబట్టి పోస్టు చేసేయండి" అన్నాడు.

"కేశవరావుగారు మీకు చెప్పమన్నారు."

"లేకపోతే చేయరన్నమాట... చూడు గోవిందరావు... మనం ఎదుటివారి కోసం పని చేయటం లేదు. నాగభూషణం, కేశవరావు మరో ఎల్లయ్యగాని మనల్ని వేలెత్తి చూపించకూడదు పని విషయంలో. మన పని సక్రమంగా చేస్తే పైరవీల బెడద వుండదు. జీవితంలో పైరవీ ఓ భాగం కాకూడదు. సిఫార్సులు, ఒత్తిడులు, మొహమాటాలు పక్కనపెట్టి బాధ్యతగా పని చేయాలి."

"సార్... మీరు నాకు పని సాయం చేయాలి..." అర్థించాడు గోవిందరావు.

"తప్పకుండా"

గోవిందరావు ఏదో చెప్పబోయాడు.

రామనాథంకు అది తెలుసు. అందుకే అన్నాడు. "నీ భయం నాకు తెలుసు. కేశవరావుతో చెప్పి నీ సెలవు మంజూరు చేయించి, సెలవు జీతం యిప్పిస్తాను రేపే... సరేనా" అని.

గోవిందరావు రామనాథం పైపే చూస్తున్నాడు- ఏ మూలో ఎక్కడో సన్నగా గిల్టీ... తను కావాలని అతని పైరవీ విషయంలో ఆలస్యం చేసినా, అది మరిచిపోయి- తనకు సాయంచేసే బుద్ధి యింకా రామనాథంలో వుంది. ఆ వ్యక్తికి ఏవిధంగా క్షమాపణలు చెప్పకున్నా అది తక్కువే కావచ్చునేమో... అని. ●

## టి. వి. లో 'బైబిల్'

టి. వి. లో యిప్పుడు ప్రసారం అవుతున్న రెండు భారీ సీరియల్స్ పూర్తికాగానే 'బైబిల్' సీరియల్ ప్రసారమవుతుందట.

4 కోట్ల రూపాయల వ్యయంతో కేరళకు చెందిన నవోదయ నిర్మాతలు ఈ సీరియల్ నిర్మిస్తున్నారు. ఒక్కొక్క భాగం 45 నిముషాలసేపు ప్రసారం అవుతుందట.

ఈ సీరియల్‌లోని కొన్ని భాగాలను జెరూసలెంలోను, ఈజిప్టులోను చిత్రీకరిస్తున్నారు.

# వారఫలం

## 22-9-1989 శుక్రవారం మొదలు
## 28-9-1989 గురువారం వరకు

**మేషం :** శుభదాయకవారం. గ్రామాన, నివాసాన ప్రసిద్ధియున్నది. రాజకీయ మిత్రుల పరిచయంవలన ముందుకు సాగుటకు ఆస్కారం. అతిథి అభ్యాగతుల ఆదరించవలసిన సమయం. ఇరుగుపొరుగు తగాదాలు రావచ్చు జాగ్రత్త. స్త్రీలకు: కళారంగా భివృద్ధి.

**వృషభం:** ధనలోపం లేదు. వ్యాపారలోపం అంతకన్నలేదు. ఆప్తుల సహకారమున్నది. రాజకీయరంగాన ప్రసిద్ధియున్నది. అపూర్వవస్తు సేకరణకు అనుకూలం. 'కోర్టు' వ్యవహారాలు అనుకూలం. బంధుమిత్ర సహాయమున్నది. స్థితియందు పెంపు, ఆరోగ్యవృద్ధి. స్త్రీలకు: రాజకీయంగా అనుకూలం, వస్తుసేకరణకు ఆస్కారం.

**మిధునం:** చాల దూరప్రాంతాలకు వెళ్లనున్నారు కొందరు. ఈ రాశివారు కొందరు విదేశాలకు వెళ్లనున్నారు. కొందరు వృత్తియందు పెంపు తెచ్చికొన ఉవ్విళ్లూరుతారు. రాజకీయ మిత్రులను కలసికొని భవిష్యత్తున బాగుపడాలని, పేరు పెంపొందించుకోవాలని కొందరు యత్నిస్తారు. స్త్రీలకు: సాహితీపరంగా మేలున్నది. ఆదాయమున్నది. కార్యాచరణం లాభదాయకం.

**కర్కాటకం:** చూచి చూచి, ఒకానొక వ్యవహారమందు ముందుకు సాగిపోతారు. పదిమందిలో పేరు ప్రతిష్ఠలు తెచ్చుకొంటారు. వృత్తియందు వికాసజనితమైన వారం. ధర్మకార్యాసక్తి, రాజకీయరంగాన ముందుకు సాగటం విశేషం. స్త్రీలకు: శుభకార్యాలోచనలు, ఆదాయం వృద్ధి.

**సింహం:** అనేకరంగాలందు మేలు చేకూరనున్నది. యత్నకార్యాలు సఫలం కావటం విశేషం. నూతన వ్యాపారం సాగించాలనే కాంక్ష కొందరకు పొడసూపుతుంది. రాజకీయంగా ఏమాత్రం కలసిరాని వారం. స్త్రీలకు: ఉత్తముల స్నేహం, ధనవసతి, ఆరోగ్యమందు పెంపు.

**కన్య:** బంధువులుగాని మిత్రులుగాని యింటికి రానున్నారు. శుభసంబంధమైన ప్రస్తావనలుంటాయి. భూసంబంధంగా ఉన్న వ్యవహారాలు సానుకూలమవుతాయి. ఆరోగ్యంలో లోపంమాత్రం యింతా కొంత కాలం తప్పదు. అనుకూలమైన వ్యాపారాలోచనలుంటాయి. స్త్రీలకు: నూతనోద్యోగ ప్రాప్తి కొందరకు, ప్రమోషన్‌లు కొందరకు.

**తుల:** సభారంగాన మర్యాద చేకూరుతుంది. 'శని' అనుకూలుడు అగుటవలన వ్యాపార వ్యవహారాలందు ఎలాంటి లోటురాదని గ్రహించాలి. కళారంగాన మీకు గల శక్తియుక్తులు రాణింపనున్నవి. ఆదాయమున్నది. స్త్రీలకు: వారమంతా మేలే.

**వృశ్చికం:** రావలసిన డబ్బు సమయానికి అందటం వార విశేషం. వృత్తియందు పెంపుగల సమయం. ఎంతో కాలంగా ఆశించిన చిత్రరంగానుకూలత ఈ వారాంతంలో చేకూరనున్నది. స్త్రీలకు: వ్యాపారమా? లాభదాయకమే. నూతన వ్యక్తులతో పరిచయం, చెప్పదగిన ముఖ్యాంశం. ప్రయాణాలు ప్రస్తుతం ఆపివేయుట మేలు.

**ధనుస్సు:** చాలకాలంగా మిత్రులుగా ఉన్నవారు, మీకు సహాయం చేయనున్నవారు, అనుకొన్నవారు, విద్యారంగాన ప్రసిద్ధినందినవారు, మీకు సహాయపడనున్నవారు దూరమవుతారు. అంతా 'రాశి' విశేషమే. సభారంగాన ప్రసిద్ధియున్నది. వ్యాపారం లాభదాయకమవుతుంది. స్త్రీలకు : రచయితలా? మేలే. ధనలోపం రాదు.

**మకరం:** దూరప్రాంతాలనుండి బంధుమిత్రులు రానున్నారు. విద్యావేత్తల సహాయమున్నది. కొందరికి విదేశ పర్యటనకు అవకాశం. వ్యాపారం చేస్తారా? మేలైన వారమే. ఉత్తరాలమూలంగా పలు విషయాలు గ్రహిస్తారు. స్త్రీలకు : సుఖదాయకం. ధనవసతి గల వారం.

**కుంభం:** దూరబంధుత్వం నిశ్చయం కానున్నది. అందుమూలాన ఏదో మేలు జరుగనున్నది. ఇరువైపులవారికి ఉత్సాహజనకం కానున్నది. ప్రజారంగాన ప్రసిద్ధియున్నది. వ్యాపార నిమిత్తం నూతన వస్తుసేకరణకు ఆస్కారమున్నది. రాజకీయరంగాన మిత్ర సహాయం, ఆదాయమందు పెంపు. స్త్రీలకు : ఉద్యోగరీత్యా అనుకూలం.

**మీనం:** శుభసమయం. అనేక రీతుల 'గురుడు' సహాయం పడనున్నాడు. సుఖశాంతులున్నాయి. ఆనందదాయకమైన సమయం. బహు విలువగల వస్తువులను సేకరించుకోగలరు. మాట నలుగురులో ప్రసిద్ధినందుట, ధన విషయంగా లోపం లేకపోవుట వార విశేషంగా గమనించాలి. స్త్రీలకు : నాట్య నాటక కోవిదులకు లాభదాయకం. శుభసమయం, నూతస మిత్ర సహాయమున్నది. గ్రహించాలి.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

# సీరియల్

# శత్రుసంహారం

## లల్లాదేవి

**ఇంత వరకూ సాగిన కథ – 14 :** వైమానిక దళంలో పైలట్‌గా చేరిన రాహుల్ తల్లి భార్య కారు ప్రమాదంలో మరణిస్తారు. కుమార్తె సుషుమ్న దగ్గరవున్న ఎలక్ట్రానిక్ ఇండికేటర్ వంటి పరికరం వల్లనే సంపత్ మాస్టారి కుటుంబం విచ్ఛిన్నమైందని తెలుసుకున్న రాహుల్ తన కుటుంబ సభ్యుల మరణానికి సంబంధించిన వివరాలను సేకరిస్తుంటాడు. ఈ లోగా కారవెల్లీ విమాన ప్రమాదానికి సంబంధించిన క్రూ బాక్స్‌లోని ఇండికేటర్‌ను దొంగిలించిన దుండగుల కోసం దర్యాప్తు జరుపుతున్న ఎ. ఎస్ పి. కారంత్ హత్యకు గురవుతాడు. సుషుమ్నను కిడ్నాప్ చేసిన దుండగులు ఇండికేటర్ గురించి ఆరా తీస్తారు కాని ఫలితం దక్కదు దుండగుల కోసం రాహుల్ అన్వేషిస్తుంటాడు.

(గతసంచిక తరువాయి)

ఆలయానికి వెనుక అదో చిన్నసందు. సన్నని లేన్! నూరు అడుగుల పొడవు షుమారుగా నేరుగా వెళ్ళి అవతల వీధిలోని ఓ హోటల్ వెనుక గేటు దగ్గర అంతమయింది. కుడిచేతి వైపు వేరే యిల్లు తాటాకు ప్రహరీగోడలు న్నాయి. ఆ యిళ్ళ వెనుక భాగం అది.

ఇటు పోతే అక్కడ ఎడమచేతి వైపున ఉన్నవి అయిదుయిళ్ళు. అదే లేన్! అదంతా యిబ్రహీం సామ్రాజ్యం.

అయిదు యిళ్ళలో రెండు యిళ్ళ వాళ్ళు నివాసాలు కూడా వొదులుకుని వలసపోయారు. మిగిలి ఉన్నవి మూడు కొంపలు!

వాటిలో ఒకటి ప్రభుత్వ సారాయిదుకాణం. యిబ్రహీం మనుషులు నడుపుతున్నారు రెండవది బ్రోతల్ కంపెనీ! అది కూడా యిబ్రహీం దగ్గర బంధువు ఒకామె నడుపుతోంది.

ఆ రెండు యిళ్ళకీ మధ్యలో ఉన్న డాబా యిల్లు యిబ్రహీం నివాసగృహం. ఆ లేన్ అతని సామ్రాజ్యం! రిక్షా వాళ్ళకి, ఆటో వాళ్ళకి అడ్రస్ చెప్పాలంటే 'యిబ్రహీం సందు' అని మాత్రమే చెప్పాలి. అంత పాపులర్!! ఆ వీధి చివర అంటే నవనాగరికమయిన స్టార్ హోటల్ వెనుక గేటు దగ్గర బురద గుంటలో పందులు పొర్లాడుతున్నాయి. మధ్య మధ్య ముట్టెలతో కోరాడుతూ బురద గుంటలోంచి దుర్గంధాన్ని లేపుతున్నాయి.

యిబ్రహీం సందులో కాలు పెట్టాలంటే రెండు అవసరాలు లేదా ఒక కారణం ఉండాలి. సారా ప్యాకెట్స్ కావాలన్నా, బ్రోతల్ కంపెనీలో దూరాలన్నా యిబ్రహీం సందులోకి వెళ్ళొచ్చు. అవి రెండూ ఆ రకం మనుషుల అవసరాలు. కారణం ఒకటుంది.

అదేమంటే యిబ్రహీంతో దాదాగిరీ తాటాకు వ్యాపారం. కాళ్ళు, కళ్ళు, చేతులు తీసేయించటం, తలలు తీసేయటం. అడ్రస్‌లు గల్లంతు చెయ్యటం. అలాంటి కారణాలు కలవాళ్ళు రావాలి.

వీటికి సంబంధం లేకుండానే ఆ లేన్‌లో అడుగు పెట్టాడు రాహుల్!

ప్రతి రోజూ యిబ్రహీం ఆ రాజ్యంలోకి ఒక్కసారే వస్తాడు కలెక్షన్ కోసం! వచ్చినప్పుడు కొన్ని గంటలు మాత్రం ఉంటాడు. ఆ కొద్ది గంటల కాలాన్ని తినేందుకూ, త్రాగేందుకూ, మరోకందుకూ ఉపయోగిస్తాడు.

లేదంటే నిశ్చింతగా నిద్రపోయేందుకు ఏ తెల్లవారు ఝామునో వచ్చి మెళుకువ రాగానే వెళ్ళిపోతాడు.

అతనికి ఒకప్పుడు నలుగురు అర్ధాంగులు. ఒకామెను కర్ఫ్యూ విధించిన కాళరాత్రి హాయిగా చంపేసి తెరిపిన పడ్డాడు. ఓ వారం రోజుల క్రితం మరో భార్య సారా కొట్టులో చీకులు అందించే కుర్రాడితో లేచిపోయింది. మిగిలిన యిద్దరు భార్యలున్నారు.

వారు నడపీనుగుల్లా ఉన్నారు. నడిచే బొమ్మలు. మాటాడేశవాలు. అయితే ఖురాన్ చదువుకుంటూ నమాజు చేసుకుంటూ పవిత్ర జీవితం గడుపుతున్నారు అదీ యిబ్రహీం యింటిలో లేనప్పుడే సాధ్యం.

అతను యింటిలో ఉన్నప్పుడయితే మరో విధంగా ఉంటాయి వారి కార్యకలాపాలు! అతను అలసిపోయాకే యింటికి వస్తాడు.

ఒకరు అతనికి శారీరకమయిన సేవలు అందించాలి. మరొకరు వంటలు వగైరాలు అందిస్తూ ఉండాలి

సారా కొట్టు కుర్రాళ్ళు ప్యాకెట్‌లు తెచ్చియిస్తూ ఉంటారు.

రొటీన్‌గా జరిగే ఈ కార్యక్రమం అప్పుడప్పుడు అతనికి విసుగుగా అనిపిస్తుంది. వెంటనే విజయదుర్గని పిలిచి రమ్మని భార్యని పంపుతాడు. ఆమె వెళ్ళి విజయదుర్గని పిలిచిరావాలి.

విజయదుర్గ అతను నడిపే "పెంట్ హౌస్"లో గొప్ప ఆకర్షణ! చిలిపి కళ్ళు లజ్జ మాలిన తనం. పదిహేను సంవత్సరాల పచ్చిప్రాయం. బూతుమాటలు! ఎర్రని పళ్ళు! కారా కిళ్ళీ! మత్తు కళ్ళు!

ఓ లూటీ సందర్భంగా పదమూడు సంవత్సరాల విజయదుర్గని రేప్ చేశాడు యిబ్రహీం! కొంత కాలం జాలిగా చూచారు.

ఆ తరువాత ఆమె యిళ్ళ ప్రక్కవాళ్ళు, యింట్లో తలిదండ్రులు కూడ అదోలా చూడటం ప్రారంభించారు. ఆమె అపవిత్రురాలు అనే విషయాన్ని ప్రతిక్షణం జ్ఞాపకం చేస్తూ వచ్చారు.

విసిగి పోయిన విజయదుర్గ ఆ యిల్లు

వదలి యిబ్రహీంని వెతుక్కుంటూ వచ్చింది. అతను బ్రోతల్ హౌస్‌లో పనిచేయమంటే 'సరే' అంది!

విజయదుర్గ తన చేత్తో అందిస్తే అది సారా అయినా ఫారిన్ విస్కీలా చాల సాఫిస్టికేటెడ్‌గా అనిపిస్తుంది ఇబ్రహీంకి. భార్యని పంపి విజయదుర్గని పిలిపించుకుంటాడు. ఆమె అతనికి శరీరపరమయిన సేవలు అందిస్తుంది. అప్పుడు మిగిలిఉన్న పవిత్ర భార్యలు యిద్దరూ అతని ఉపచారాలు మాని ఆమెకు సహకరించాలి.

సేవా సామాగ్రిని ఆమెకు అందించటం. ఆమెకు కావలసిన కారాకిల్లీలు వగైరాలు చుట్టించుకు వచ్చి యివ్వటం. ఆమెను దుప్పట్లోకి లాగేసినప్పుడు ఎవరూ లోనికి రాకుండా కాపలా ఉండటం యివీ భార్యలపనులు. అయినా ఎన్నడూ వారు బాధపడలేదు.

ఎందుకంటే ఎప్పుడూ వారు అతనిమీద ఆశలు పెంచుకోలేదు. అతన్ని ఎదిరించే తాహతు తమకు కాని పుట్టింటి వారికి కాని లేవు. ఎదిరిస్తే చిన్న భార్యలాగే కుటుంబ నాశనం అవుతారు.

తాము సర్దుకుపోతే పుట్టింటివారయినా వారిదారిన వారు సుఖంగా బ్రతుకుతారు. ఇదీ అతని భార్యల నిర్ణయం. అతనేం చేసినా వారికి విపరీతంగా విడ్డూరంగా అనిపించదు. ఏమీ చేయకపోతేనే అతి విడ్డూరంగా ఉంటుంది. నిద్రపోతే ఆశ్చర్యం అనిపిస్తుంది.

ఒక్క రోజు అయినా సేవలు అందించటంలో ఆలస్యం జరిగిందని ఒళ్ళు చీరేయకుండా ఉంటే అతను ధర్మరాజు అంత మంచివాడనిపిస్తుంది. అలాంటి భార్యలు యిద్దరూ వాకిలి దగ్గర నిలబడి ఉన్నారు.

అంటే దుర్గని అతను దుప్పట్లోకి లాగేశాడనే అర్థం! అలాంటి సమయంలో అతని రాజ్యంలో కాలు పెట్టాడు రాహుల్!

లవణాసురుడు రాజ్యంలోకి అభిషిక్తవ.



## అనిల్ నిరుత్సాహం

అనిల్ కపూర్ నటించిన 'అభిమన్యు' అంతగా విజయవంతం కాక పోవటంతో నిరుత్సాహపడుతున్నాడట. కనీసం పాటలైనా హిట్ అవుతాయనుకుంటే ఆ ఆశకూడా కరువైంది. దానితో అనిల్ కపూర్ కృంగిపోతున్నాడట.

ఈ చిత్రంలో హీరోయిన్ కిమి కట్కార్‌కు ప్రేక్షకులు ఆశించినంతగా డ్రస్సులు వేశారట కాని మరి చిత్రం మాత్రం అనుకున్నంత విజయాన్ని చవిచూడలేదట. దేశం ముమ్మందుకు పోతున్న ఈ తరుణంలో 19వ శతాబ్దాన్ని దృష్టిలోపెట్టుకొని చిత్రం తీస్తే ఏ విధంగా విజయవంతం అవుతుంది అని పరిశ్రమలోని వాళ్లు అంటూవుంటే ఓల్డ్ ఈజ్ గోల్డ్ అని అంటున్నాడట నిర్మాత ప్రేమ్‌చోప్రా. ఏమైతేనేం పాపం అనిల్ మాత్రం చిత్రం విజయవంతం కాలేదని వాపోతున్నాడు.



స్త్రకుడయిన శత్రుఘ్నుడిలా !! రాహుల్ వెంట వచ్చిన సైన్యం అతని ఆత్మవిశ్వాసం ఒక్కటే!

ఆ వీధిలోకి క్రొత్తవారు రావటం అరుదేమీ కాదు. కాని వచ్చిన వారు అటు ప్ర.సా.దు. కీ, ఇటు పెంట్ హౌస్‌కీ కాకుండా యిబ్రహీం యింటి ముందుకి వెళ్ళి తచ్చాడటం మాత్రం చాల అరుదు. మిగిలిన రెండు యిళ్ళనించి మనుషులు బయటకు వచ్చి రాహుల్‌ని గమనిస్తున్నారు.

నేరుగా వెళ్ళి యిబ్రహీం యింటిముందు నిలబడ్డాడు పొతిన మేకులా! తెరచాటు నుంచి నడిచే శవాలు తొంగి చూచాయి.

"యిబ్రహీం యింటిలో ఉన్నాడా?" చాలా సాదా సీదాగా ప్రశ్నించాడు రాహుల్.

అతని భార్యామణు లయిన భామలు తెరచాటున త్రుళ్ళిపడ్డారు.

"కిస్సేలియేభాయిజాన్"నమ్మలేక మళ్ళీ అడిగిందొకావిడ.

"యిబ్రహీం కోసం వచ్చాను బెహన్‌జీ! అతనితో మాట్లాడాలి" తలఒత్తిగించి ఒకామె అతని ముఖం వంక చాల ఆశ్చర్యంతో చూచింది. ఎవరో గొప్పింటి మనిషిలా కన్పించాడు. యిబ్రహీం కోసం వచ్చాడంటే-??

"వారిని షివాల్యం (శివాలయం) దగ్గర కలుసుకోవాలి భాయిజాన్"

"యింటి దగ్గరే కలుసుకుందామని వచ్చాను బెహన్‌జీ! పిలవండి ప్లీజ్" అతని మొండితనానికి వారు లొంగిపోయినారు. కాని భర్త పిలవకుండా లోనికి వెళ్ళే సాహసం లేదు.

బొమ్మల్లా నిలిచిపోయినారు భయంగా ముఖాలు చూచుకుంటూ! నగరంలో అరిష్టాలు జరుగుతున్నాయి. అవసరమయితే పారిపోయేందుకు వాకిలివైపు ఒక కన్ను, ఒక చెవి పెట్టి ఉంచాడు యిబ్రహీం!

అర్థం కాలేదు కాని ఒక మగ కంఠం అతనికి విన్పించింది. చివాలున లేచి కూర్చుంటూ విజయదుర్గని క్రిందికి తోశాడు.

"ఏం జరిగింది రా సైతాన్ బేటా?" అని అడిగింది విజయదుర్గ. అలాంటి సమయంలో ఆమె ఏ మాట అయినా అనగలదు. అతని మీద ఆమెకు సర్వాధికారాలు ఉన్నాయి. వద్దంటే యిచ్చాడు యిబ్రహీం!

"నీ యిష్టం వచ్చినట్టు తిట్టు. కాని నన్ను సంతోషపెట్టు. గదిలో మనిద్దరం ఉన్నప్పుడు వినయం, సిగ్గు, విధేయతలాంటి అవలక్షణాలు చూపావంటే నాకు ఒళ్ళు మండిపోతుంది.

నాకు పూర్తి ఆనందం దక్కాలంటే నువ్వు నన్ను చిత్రహింస పెట్టాలి. నోరు పట్టని మాటలు అంటూ ఉండాలి. అదే నాకు ఆనందం. తృప్తి" అని బ్రతిమాలి ఆమె చేత చిత్రహింసలు పెట్టించుకోవటం, బూతులు తిట్టించుకోవటం లాంటివి చేస్తూ ఉంటాడు.

"నా కోసం ఎవడో వచ్చాడు. వెళ్ళి చూస్తాను" అన్నాడు మంచం మీంచి క్రిందికి దిగుతూ! విజయదుర్గ అతనికి అడ్డుపడింది.

"అంత పని నువ్వు చెయ్యొద్దులే! పడుకో! నేను వెళ్ళి చూసొస్తాను"

"పోలీసులు అయితే సిగ్నల్ అందిస్తే. పారిపోతాను"

"గాదె క్రింది పందికొక్కులా తింటావు. పోలీసులంటే అంత భయమా?"

"నాకేం భయం. ఓ గొప్ప కోటీశ్వరుడి బ్యాక్ గ్రౌండ్ నాది. కాని ప్రస్తుతం చాల పనులున్నాయి. పోలీసులతో టైం ఖరాబు చేసుకోవటం కుదరదు. నేను వెళ్ళి చువ్వల వెనక కూర్చున్నాను అనుకో!

దండుకొచ్చిన సొమ్ములో వాటా అడుగుతారు. అదీ నా బాధ!" అంటూ మనసులోని మాట బయటపెట్టాడు.

విజయదుర్గ కుచ్చిళ్ళు సవరించుకుంది. హుక్స్ పెట్టుకుంది. చెదిరిపోయిన తలని గోళ్ళతో సవరించుకుంది.

వీధి వాకిలివైపుగా సాగి వచ్చింది.

ఆమె రావటంతో ఏదో ఘోరం జరిగిపోతుందని అనుమానించిన యిబ్రహీం భార్యలిద్దరూ భయంతో చెరో గోడకి అతుక్కుపోయారు!

చాల నిర్భయంగా నేరుగా వచ్చి కర్టెన్ తొలగించింది విజయదుర్గ. అతని రూపం చూచి పోలీసు కాదని గుర్తించింది.

విస్మయ విస్ఫారితమయిన కళ్ళతో చూస్తున్నాడు రాహుల్! యింటిలో అలజడిని గమనించి యిబ్రహీం వస్తున్నాడనుకున్నాడు. చెమటతో తడిసిన మరో స్త్రీ ముఖం కన్పించటంతో తబ్బిబ్బు అయాడు.

వాస్తవానికి ఆమె స్త్రీ కాదు. ఇంకా బాలికలాగే ఉంది.

"చూడు బాబూ! నువ్వు వచ్చింది సారా కోసమయితే ఇవతలవాకిలి. ఆడదాయిల కోసమయితే అవతలవాకిలి. ఇక్కడ నీకేం పని?" అంది.

"నేను యిబ్రహీం కోసమే వచ్చాను" అన్నాడు రాహుల్!

"అతనితో నీకేం పని?" గొంతు పెంచి అడిగింది విజయదుర్గ.

"చాలా పనులున్నాయి. స్వయంగా మాట్లాడాలి"

"అవేమిటో నాతో చెప్పు. అవుసరమయితే పిలుస్తాను"

"అతనిమీద అంత అధికారముందా నీకు? నువ్వేం అతని భార్యవా? సెక్రటరీవా?"

"అంతకన్నా ఎక్కువయిందాన్నే! పాపం

పిల్లాడు నా మాట జవదాటడు"

"పిల్లాడా? ఈ నగరాన్ని గడగడలాడించగల పిశాచం నీకు పిల్లాడులా కన్పిస్తున్నాడా? హత్యలు మానభంగాలు లూటీలు అవలీలగా చేయగలవాడు నీకు బాలుడా? పిచ్చి పట్టిందా?" అన్నాడు.

"చూడు బ్రదర్ నాకేమీ పిచ్చి పట్టలేదు. నువ్వే ఏదో ఒళ్ళు తెలియని ఆవేశంలో వచ్చినట్టున్నావు. యిబ్రహీం నాకు పిల్లాడే! పాలు కావాలంటాడు. పండు కావాలంటాడు. ప్రక్క ఒద్దు నీ ఒడిలో పడుకుంటానంటాడు. నన్ను బ్రతిమాలి నాచేత తిట్టించుకోని రోజంటూ ఉండదు.

అందుచేత వాడు నాకు పిల్లాడే!" అంది విజయదుర్గ గలగలా!

"సైతాన్! శాడిష్ట్ కూడా అన్నమాట" పైకే అనేశాడు.

"అయితే కావచ్చు. కాని అతన్ని తిట్టి యిబ్రహీం సందు దాటిపోలేరు ఎవరూ?"

"మంచిమాట చెప్పావు. వెంటనే వెళ్ళి నేను తిట్టానని చెప్పు"

"పెద్ద యింటి బిడ్డలా ఉన్నావు. దయచేసి వెళ్ళిపో?" గొంతు తగ్గించి అతని మీద జాలిపడుతున్న విధంగా చెప్పింది విజయదుర్గ.

"ఎందుకంత భయం? నీలాంటి అడపిల్లలకి లేని భయం నాకెందుకు ఉండాలి. పిలువు యిబ్రహీంని" అన్నాడు రాహుల్ తొణక్కుండా.

"మా లాంటి వాళ్ళకి భయం ఉండదు బ్రదర్, అతని దగ్గర చాల ఆయుధాలుంటాయి. ఆయుధాలకి అతను భయపడడు.

కాని నా ఆయుధం వేరు. దానికి అతను తలవొంచాడు. నేను నీ మంచి కోసమే చెప్తున్నాను. దయచేసి అర్థం చేసుకో. వెళ్ళిపో!"

అకారణంగా ఆమె తన మీద జాలి చూపటం భరించలేకపోయాడు.

"అతను వచ్చి మాట్లాడిందాకా యిక్కడే ఉంటాను"

"నీ దగ్గర ఏదయినా దొంగిలించి తెచ్చారా?" అతని మొండితనం అర్థం కాక అడిగింది విజయదుర్గ. తానులోనికి వెళ్ళిపోతే యిబ్రహీం బయటకురావటం ఆ తరువాత జరిగే దారుణం ఆమెకు తెలుసు.

ఇలాగే ఎన్నో సార్లు చూచిన అనుభవాలున్నాయి. అందుకే వెళ్ళలేదు.

"నా పంచప్రాణాలు దొంగిలించి తెచ్చాడు" అన్నాడు రాహుల్. ఆమె తలమరో వైపుకు మరల్చుకుని రెండు క్షణాలు ఆలోచించింది.

"అంటే ఎవరయినా మనిషిని తీసుకు వచ్చారా?"అని అడిగింది. రాహుల్ తనని తాను కంట్రోల్ చేసుకోలేకపోయాడు.

"వెంటనే నా పావను నాకు అప్పగించాలి. లేకపోతే అతన్ని ప్రాణాలతో బ్రతకనివ్వను" అన్నాడు ఆవేశంగా.

"ఓ! అదా సంగతి! అయితే కాస్సేపాగు" అంటూ లోనికి వెళ్ళింది దుర్గ.

"ఇంతసేపు ఆలస్యం చేశావేం ? ఎవడువాడు ?" అసహ్యంగా అడిగాడు యిబ్రహీం ! ఆమె వచ్చేలోగా టెన్షన్ తట్టుకోలేక రెండు ప్యాకెట్లు ఖాళీచేశాడు. మాట ముద్దగా వస్తోంది.

అతని పరిస్థితి గుర్తించింది విజయదుర్గ.

"ఎవడో మెంటల్. ఇంద తీసుకో !" అంటూ మరో ప్యాకెట్ విప్పి ఎంగిలిచేసి అతనికి యిచ్చింది. అమృతంలా అతను దాన్ని లాగించేశాడు. అలా ఆమె పెదవికి తాకించి అందించిన మరో రెండు ప్యాకెట్స్‌ని కూడ వెనుక ముందు చూడకుండా లాగించేశాడు.

కళ్ళు తేలిపోతున్నాయి. ఎక్కిళ్ళొ వస్తున్నాయి. ఎటువుంచిన చేయి అటువైపే వాలిపోయింది. తల ఒరిగిపోతోంది. దిండు మీద తలను సర్ది, పక్క సవరించి కాళ్ళు

చేతులూ ఒకచోట కూర్చి, అతని శరీరంమీద ఓ దుప్పటి కప్పి వెలుపలకు వచ్చింది విజయదుర్గ.

గోడలకు అంటుకుపోయి నిలబడి ఉన్న అతని ఇద్దరు భార్యలు జాలిజాలిగా చూస్తున్నారు ఆమె అందించే ఆదేశాలకోసం.

"ఇక సాయంత్రం వరకూ లేవడు. మీరు లేపకండి" అని వారితో చెప్పి వీధిలోకి వచ్చిందామె. రాహుల్ ఎదురుచూస్తున్నాడు.

"ఇక్కడేమీ మాటాడను. నాతోరా !" అందామె. అతను అనుసరించాడు. వారిద్దరూ కలిసి "పెంట్ హౌస్"లోకి పోవటం ఎవరికీ ఆశ్చర్యం కలిగించలేదు. అది ఆ వీధిలో అసాధారణంకాదు. అది సాధారణం !! ముందు గదిలో గాంధీమహాత్ముడు, లక్ష్మీదేవి ఫోటోలు తగిలించి ఉన్నాయి. మరొక వంక ఉర్దు అక్షరాలతో మరో ఫోటో వ్రేలాడుతోంది. ఫోటోలన్నింటికి దండలు తగిలించారు. గోడవారగా కుర్చీలో కూర్చుని గుర్రుమని చూస్తోంది నసీమా! ఆ మనిషికైవారం ఓ చాంతాడు తిప్పకు రావచ్చు.

గది మధ్యలోంచి మేడమీదికి కొయ్యమెట్లున్నాయి. బరువు పడినప్పుడల్లా అవి కిర్రుమంటున్నాయి. ఏ క్షణంలో అయినా విరిగిపోవచ్చు.

మేడమీదికి పోయాక ప్లైవుడ్ స్క్రీన్‌లతో గదులుగా మార్చిన ఓ హాలు ఉంది. గదుల తలుపులు కొంచెంగా తీసి తలలు బయటకుపెట్టి చూస్తున్నారు ఫతిమా! సావిత్రి ! దమయంతి ! మేరీ... ఇలాంటివాళ్ళు.

రాహుల్ వెంటరాగా ఓ గదిలోకి తీసుకుపోయింది విజయదుర్గ. ఆ గది చాల చిన్నది ఇద్దరు ఉండేందుకు సరిగా వసతి చాలనిది.

"కూర్చో" అందామె. చుట్టూ ఉన్న స్క్రీన్‌ల వెనుక చెవులు దోరగించి ఉంటాయని తనకి తెలుసు ! గొంతు తగ్గించి మాటాడుతోంది.

"నీకు ప్రాణాలమీద ఆశ లేదనుకుంటాను. అతనెలాంటివాడనుకున్నావు. నిన్ను చంపేందుకు ఒక్క నిముషం ఆలోచించడు. ఎందుకలా తెగించివచ్చావు ?"

"కర్బ్యూ రాత్రి అతను చేసిన పనులు నేను చూచాను."

"మరింక ఏ ధైర్యం పెట్టుకునివచ్చావు ?"

"ధైర్యంకాదు. తెగింపు. మా పాపను వీళ్ళే తీసుకొచ్చారు."

"అలాంటి పని ఊరికే చేయడు."

"క్రూబాక్స్‌లో యిండికేటర్ కావాలంటాడు."

"అది వాళ్ళకి యిచ్చి వేయటం చాలా మంచిది."

"ఇవ్వాలనే ఉంది. కాని అది మా దగ్గిర లేదు."

"ఎవరికయినా యిచ్చేశావా? బాగా గుర్తుతెచ్చుకో. కంఠంమీదికి తెచ్చుకోకు."

"పాప దాన్ని ఎక్కడో జారవిడిచింది. ఎవరికీ కన్పించలేదు."

"పోనీ దాన్ని కొని వాళ్ల ముఖాన పారెయ్యి."

"అది కొని యిచ్చే వస్తువుకాదు దానిలో రికార్డయిన విషయం ప్రధానం."

"అయితే చాల చిక్కులోపడ్డావు." అంటూ నిట్టూర్చింది విజయదుర్గ.

"కాని పాపను రక్షించుకోవాలి" అన్నాడ రాహుల్.

"అసలా ఇండికేటర్ పాపదగ్గరకు ఎలా వచ్చింది ?" అడిగిందామె. తనకి తెలిసినంతవరకూ వివరించాడు. ఆ కథ విని జాలిపడింది దుర్గ! అతనికన్నా తన కష్టాలు చిన్నవిలా అనిపించాయి.

కొద్దిక్షణాల అనంతరం తలుపులమీద చప్పుడు అయింది. ఎవరో చాల అసభ్యంగా బాదుతున్నారు. రైడింగ్ జరగటానికి అలాంటి చోటన చాల అవకాశముంది. పోలీసులేమో అనుకున్నాడు.

విజయదుర్గ అంత శబ్దం అయేలా బాదుతున్నా కంగారుపడలేదు.

"మీదగ్గర డబ్బులు ఉన్నాయా?" అని అడిగింది. మారుమాటాడకుండా అయిదునూరు రూపాయల కాగితాలుతీసి ఆమెకు అందించాడు.

రెండు కాగితాలు దిండుకింద దాచింది. మిగిలిన డబ్బు తీసుకుని వాకిలి వైపు నడిచింది. తలుపులు తీయగానే నసీమా దొర్లుకుంటూ లోపలికి వచ్చింది. భయంకరమయిన కంఠస్వరంతో అడిగింది.

"డబ్బు యివ్వకుండా తలుపులు బిడాయించుకున్నా రేం?"

"ఇదిగో డబ్బు" అందించింది విజయదుర్గ! రాహుల్ మౌనంగా ఉన్నాడు.

డబ్బు లెక్కించుకుని నసీమా వెళ్ళిపోయింది. తలుపులు బిగించి తిరిగివచ్చింది దుర్గ ! దూరంగా మోల్డామీద కూర్చుంది.

"నిన్ను చూస్తే చాల మంచివాడులా కన్పించావు. వీళ్ళు ఎంత దుర్మార్గులో నీకు అర్థం కాలేదనిపించింది. అందుకోసం అయిదు వందలు ఖర్చుపెట్టావు. పోనీ నా రెండు వందలు యిచ్చేస్తా ! తీసుకో !"

"నేను యిచ్చిన డబ్బు తిరిగి ఎలా తీసుకుంటాను."

"అందుకే నువ్వు మంచివాడివి అన్నాను. ఈ నసీమా పిగ్గూ శరం లేకుండా ఇలాగే గదుల్లో జొరబడి డబ్బు కోసం జులుం చేస్తుంది. ఇవ్వలేదనుకో! ఇహ నోరు తెరిచిందంటే ముల్లోకాలు కన్పిస్తాయి."

ఆమె నవ్వింది. రాహుల్ కూడ స్పష్టంగా నవ్వాడు.

"పాప గురించి నువ్వేమయినా చెప్పగలవా?" అని అడిగాడు.

"వాస్తవాని కెవరినుంచీ ఏదీ దాచడు యిబ్రహీం! ఆ రాత్రి దొంగిలించి దోపిడీలు చేసి తెచ్చిన సొమ్ము అంతా ఓ చోటులో దాచాడు. ఆ విషయం నాకు తెలుసు ! శివాలయం నించి తెచ్చిన నగలు కూడ గోరీల

## క్రీడారంగం క్విజ్ జవాబులు!

(1) స్టెఫీగ్రాఫ్, "హనామాండ్లికోవా," ట్రేసీ ఆస్టిన్.

(2) ఇంగ్లాండ్‌కు చెందిన "విలియం గన్", 1886–87 ఆస్ట్రేలియా సిరీస్‌లో జరిగిన టెస్ట్‌లో కొద్దిసేపు అంపైర్ స్విఫ్ట్‌కు బదులు కొద్దిసేపు అంపైరింగ్ చేశాడు.

(3) కామన్వెల్తు క్రీడలు.

(4) కెన్ బ్యారింగ్టన్.

(5) ఎంపైర్ స్టేట్ బిల్డింగ్ మొదటి అంతస్తు నుండి 86వ అంతస్తు వరకు ఎక్కే పోటీయే "వర్టికల్ మరథాన్"–

(6) వర్సెస్టర్‌షైర్ తరఫున ఆడే జింబాబ్వేకి చెందిన బ్యాట్స్‌మన్ గ్రీమ్ యాష్లేహిక్.

(7) తన మొట్ట మొదటి మూడు టెస్టులలోను మూడు సెంచరీలు సాధించటం (ఇంగ్లాండుపై) (2) అత్యంత వేగవంతమైన సెంచరీ (న్యూజిలాండ్‌పై).

(8) ఫిర్కెర్ ముగ్గురూ మూడు గ్రాండ్ స్లామ్ టైటిల్స్ గెలవ గలిగారు గానీ నాలుగవ గ్రాండ్ స్లామ్ టైటిల్‌ని ఇప్పటిదాకా గెలువలేకపోతున్నారు. బోర్గ్ యు. ఎస్. ఓపెన్, లెండల్, విలాండర్‌లు వింబుల్డన్ గెలుచుకో లేకపోయారు.

(9) చెకొస్లొవేకియాకు చెందిన 'జానా నవోత్న' "హెలెనాసుకోవా"తో స్త్రీల డబుల్స్, జిమ్ ప్యూతో మిక్స్‌డ్ డబుల్స్.

(10) క్రిస్ ఎవర్ట్ (96 మ్యాచ్‌లు)

'డ్డిలోనే దాచాడు. ఈ విషయం నాకు 'గా తెలుసు!

కాని పాప సంగతి నాతో అనలేదు"

"మరి నన్నెందుకు పిలిచావు?"

"నీ ప్రాణాలు కాపాడేందుకే!"

"ఒకవేళ పాపకేదయినా జరిగితే ఉన్న ఈ ప్రాణాలకు విలువలేదు."

"అవును కదూ ! పాపం ! భార్య చనిపోయింది. తల్లి చనిపోయింది. మిగిలింది పాప ఒక్కతే కదా ! కావాలంటే నీకొక సాయం చేయగలను. ఇతను నగలు దాచే గోరీలదొడ్డి తారనాకలో ఉంది. శ్రీ మహా దేవి సెల్ఫ్ అలయన్స్ సంస్థ యజమాని వీళ్లకి గురువు !"

"పీయూష అనే అమ్మాయి ఎక్కడుందో తెలుసా నీకు."

"తెలియదు. కాని ఆ అమ్మాయి తెలుసు ! ఆమెకూడ అలయన్స్ సంస్థ దగ్గరే నీకు కన్పించవచ్చు. ప్రయత్నించు."

"థాంక్స్" అంటూ లేచాడు రాహుల్.

"అగు మరో విషయం చెప్తున్నాను. జూబిలీ హిల్స్‌లో వీరంతా కలిసి ఓ క్రొత్త యిల్లు నిర్మించారు. అదికూడ తెలుసుకో!"

"అలాగే థాంక్స్" అన్నాడు రాహుల్. విజయదుర్గ తలుపులు తెరిచింది.

యిబ్రహీం సందునించి బయటపడ్డాడు రాహుల్ ! ముందు ఏ చోటుకి పోవాలన్నది మనసులో ప్రశ్నార్థకంగానే ఉంది. శ్రీ మహా దేవి అలయన్స్ సంస్థ భవనాలు అక్కడికి దాపులోనే వున్నాయి. వాటివైపుగా నడకసాగించాడు.

మెయిన్‌గేటు మూసి ఉంది. కాని, భవనం లోపల తిరుగుతున్న పంకాలు అద్దాలలోంచి కన్పిస్తున్నాయి. దూరంగా ఉండి కాసేపు పరిశీలించాడు. మెయినుగేటు ప్రక్కనే ఉన్న దారిలోంచి ఒకరిద్దరు పోతూనే ఉన్నారు. ఒక్కొక్కరు వెలుపలకు వస్తున్నారు. కాని వారు ఉద్యోగులు అనిపించలేదు. ఒక వ్యక్తి లోనికిపోయాక తను బయల్దేరాడు.

చిన్నగేటు ప్రక్కనే నిలబడి ఉన్న ఘూర్కా పలకరించాడు.

"ఎవరు కావాలి సాబ్ ! యివాళ కంపెనీకి శలవు ప్రకటించారు."

"అందుకోసం రాలేదు" తడుముకోకుండా చెప్పాడు.

"మీరెందుకోసం వచ్చారు. మీరు కొత్తవారు కదా !?"

"అవును క్రొత్తగా చేరాను."



## కిమీ మీద మినీచూపు

'టార్జాన్' చిత్రంలో నటించిన సెక్సీతార కిమీకట్కార్‌ను చిన్నచూపు చూస్తున్నాడట సుభాష్. ఇప్పుడు ఆయన దృష్టి అంతా అమీర్‌ఖాన్, జూహీచావ్లాల చుట్టే తిరుగుతోందట. సినిమాల్లో సెక్సుపాళ్లు విపరీతంగా చోటుచేసుకుంటున్న ఈ రోజుల్లో కిమీ పట్ల మరి ఆ చిన్న చూపెందుకో ఎవ్వరికీ అంతుబట్టటంలేదట... ఆఖరికి ఆ సెక్సీతార కూడా.

డబ్బున్న క్లాస్ నటులయితే మంచి దనుకున్నాడు కాబోలు.....వాళ్లతోనే పని చేస్తున్నాడట. మరి కిమీ కిమ్మనకుండా వుండాల్సిందేనా? ప్చ్....!

"ఆ విషయం మాకింకా ఎవరూ చెప్పలేదు."

"పీయూష అనే అమ్మాయి నీకు తెలుసా ? ఆమెకోసం వచ్చాను."

"ఓ అదా సంగతి? ఎవరు పంపించారు" వెకిలిగా నవ్వాడు.

"యిబ్రహీం పంపించాడు" ఆ పేరు వింటూనే ఘూర్కా సలాం కొట్టి అతన్ని వొదిలేశాడు. రాహుల్ భవనంముందున్న పూలమొక్కల మధ్యనించి నెమ్మదిగా నడుచుకుంటూ లోనికి వెళ్ళాడు.

కాని ఏం చెయ్యాలో తోచలేదు. మనసు ఆవేదనతో నిండి ఉంది. ఏమీ చేయలేకపోతే బ్రతుకు శూన్యం. తెగించి ఏదో చెయ్యాలి !

వరండాలో ఎదురు అయినవాళ్లు ఈ క్రొత్త వ్యక్తి ఎవరా ? అని ఎగాదిగా చూడటం ప్రారంభించారు అప్పటికే ! ఇంకాస్సేపాగితే గుట్టుకాస్తా బయటపడిపోయే అవకాశాలున్నాయి. తలదించుకుని క్షణాలు లెక్కిస్తున్నాడు.

కర్ఫ్యూ రాత్రి కన్పించిన డ్రయివర్ మక్కన్‌గాడు మళ్లీ కన్పించాడు.

"మక్కన్ యిలా రా !" అని పేరు పెట్టి పిలిచాడు.

"నాకు తెలియదు కదా ! ఎవరు మీరు?"

"నేను నీకు తెలియకపోయినా నువ్వు నాకు తెలుసు."

"అదే ఎలా తెలుసు అని అడుగుతున్నాను."

"ఆ రాత్రి పీయూష నువ్వు కలిసి యిబ్రహీం దగ్గరకు వచ్చారుకదా! అప్పుడు నేనూ అక్కడే ఉన్నాను" అన్నాడు రాహుల్.

అక్కడే ఉన్నాను అంటే లూటీ జరిపిన గ్యాంగులో ఉన్నాను అనే అర్థంలో తీసుకున్నాడు మక్కన్‌గాడు. వెకిలిగా నవ్వాడు.

"మరి ఆ డబ్బు యింకా పంచలేదెందుకని -?" అన్నాడు.

"అదంతా తారనాక గోరీలదొడ్డిలోనే దాచి ఉంచాం. నీకెవరు చెప్పలేదా ? ఈ అల్లరి అంతా సద్దుమణిగాక పంచుకుందాం" అన్నాడు రాహుల్.

ఇన్ని విషయాలు ఆలోచింకుండా చెప్పేయటంతో ఆ మనిషి తన మనిషే అనే నమ్మకం బాగా కుదిరింది మక్కన్‌గాడికి.

"అలా చేయుటమే మంచిదిలే! ఇప్పుడెందుకొచ్చావు?"

"పీయూషతో మాటాడాలి."

"అదిప్పుడు కుదరని పని అనుకుంటాను. ఆమె యిప్పుడే దేవిప్రసాద్‌గారి దగ్గరకు పాపను తీసుకుపోయింది" అన్నాడు మక్కన్ !

బేబీకూడ అక్కడే ఉందని తెలియటంతో రాహుల్‌కి ప్రాణాలు లేచివచ్చాయి. పాప ఇంకా బ్రతికి ఉంది కదా అనుకున్నప్పుడు గుండెలు కుదుటపడ్డాయి. ఒకసారి దీర్ఘంగా నిట్టూర్చాడు.

"కాని నేనామెను వెంటనే చూడాలి" అన్నాడు ఆదుర్దాగా !

"సరే ! నేను లోపలకు పోతున్నాను చెప్తాలే!" అంటూ దులబరించుకుని వెళ్ళిపోయాడు మక్కన్‌గాడు.

(ఇంకా ఉంది)

## కథలు

28-7-89వ సంచికలో "వాళ్ళూ- మనం' కథ చాలా బాగుంది

సీరియల్స్ విషయములో ప్రత్యేకముగా చెప్ప వలసిన పనిలేదు ఒకటికి మించి ఒకటి థ్రిల్ అండ్ సస్పెన్స్‌తో సూపర్ స్పీడులో సాగుచున్నవి రచయిత(త్రు)లకు అభినందనలు

మన్నెం శారదగారి "సూపర్ హీరో" ఎప్పుడు ప్రారంభమవుతుందా యని ఎదురు చూస్తూ యున్నాము — యం శ్రీనివాసరావు (ఖర్గపూర్)

## 'తండ్రులకో కథ'

మైందాకు పొ డి కానుకతో వెల్వడిన ఆంధ్రపత్రికలో ఎనమిదో పేజీలో "కందుకూరి వేంకట మహాలక్ష్మి" "తండ్రులకో కథ" చదివి - సోనియా గోరింటాకు నా అరచేతిపై ఎర్రగా పండగా ఎంతగా సంబర పడిపోయానో.... అంతగా చలించిపోయాను!!

-విరజశ్రీ, అయిజ

## టిట్ ఫర్ టాట్

సచిత్ర వారపత్రికలో పోటీలకు, "ఫోటో వ్యాఖ్య "టిట్ ఫర్ టాట్' గడువు పెంచమని ప్రార్థన ఎందుకంటే మా ఊరికి పత్రిక పోష్టులో వస్తుంది ఆ 'వీక్లీ'లు మాకు మంగళవారం, బుధవారం అందుతుంది ఆ "వీక్లీ" చదువుకొని అదే రోజు పోటీకి కార్డులు పోష్టు చేసినా సకాలంలో మీకు అందవు! కావున మాలాంటి దూరతీరాల పాఠకుల కోసమైనా మీరు పోటీ గడువు పెంచమని కోరుతున్నాను! నేను పత్రిక ఏజంటు దగ్గర ప్రతీవారం కొని చదువు తున్నాను 18-8-89 పత్రిక నిన్ననే వచ్చింది

— ఎం శంకరరెడ్డి, బెల్లంపల్లి

— గడువు తేదీ పెంచాము— ఎడిటర్

> **ఈవారం సలహా**
>
> మనం సూపర్‌ఫాస్ట్ రైలు బండ్లలో దూర ప్రయాణాలు చేస్తున్నప్పుడు మీ పాదరక్షలు గుడ్డ సంచీలో పెట్టి వాటిని తలక్రింద కాని ప్రక్కలోగాని పెట్టుకొని పడుకోడం అలవాటు చేసుకోండి.

# వీక్లీ పోస్ట్

(4 వ పేజీ తరువాయి)

## క్విజ్

వారపత్రికలలో మేటి మా (మీ) ఆంధ్రసచిత్ర వారపత్రిక అనుటలో అతిశయోక్తి లేదను కుంటాను కారణం, 82 సం లుగా నిరంతర యాత్రను కొనసాగిస్తూ, పాఠకుల అభిమతానికి అనుగుణంగా మార్పు చెందుతూ, మా హృదయాలలో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నది నేను చిన్నప్పటి నుండి పత్రిక చదువు చున్నాను పత్రిక పేరు (ఆంధ్ర 'సచిత్ర' వారపత్రిక)లో వున్నట్టుగా చిత్ర, విచిత్రమైన మార్పులు చెందుచూ ఈనాడు ఒక విశిష్టతను సంతరించు కున్నది పూర్వానికి, యిప్పటికి ఎంతో తేడా! ఎన్నో మార్పులు సరిక్రొత్త గెటప్‌తో యితర పత్రికల కన్నా, ఎవరూ ఊహించని రీతిలో ఎంతో అభివృద్ధి చెంది విమర్శకుల నోళ్ళు మూయించింది ప్రతి వారం పత్రిక ఎప్పుడు వస్తుందా అనిఎదురు చూస్తుంటాను పత్రికలోని సీరియల్స్, యువతా కవితా! శీర్షికలు ఎంతో బాగుంటాయి టిట్ ఫర్ టాట్, గళ్ళ నుడికట్టు ఎంతో ఆలోచింప జేసేవిగా ఉంటాయి సరిక్రొత్త శీర్షికలతో దిన దినాభివృద్ధి గాంచుచున్న మా (మీ) పత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు నిరుద్యోగులకు ఉపయోగపడే విధంగా క్విజ్, విజ్ఞాన విషయాల గురించి పత్రికలో పొందుపరిస్తే ఎంతో బాగుంటుంది త్వరలో ఈ లోటును భర్తీ చేయగలదని ఆశిస్తున్నాను

- జి వి యస్ సత్యనారాయణరావు, నాగార్జున సాగరు

("క్విజ్"లు వేస్తున్నాము. —ఎడిటర్)

## తూర్పు-పడమర

18 8-89 తేదీ ఆంధ్రపత్రికలో శ్రీ చంద్రశేఖర అజాద్ గారి కథ "తూర్పు- పడమర ప్రత్యేక ఆకర్షణ అని చెప్పవచ్చును నా మనసును తీవ్రంగా కలచివేసిన ఈ మంచికథలో ని-కొన్ని వాక్యాలు మళ్ళీ వ్రాయాలని పిస్తోంది

"పూర్ణా మనకున్నది హృదయమేగా దాంతో నే ఆడుకోనీ ఈ గుండె అంత బలహీనం కాదు వీళ్ళ కోసం చాలా కాలం కొట్టుకుంటూనే వుంటుంది

"అమ్మ పోయిందా! ఓ అయాం వెరీ సారీ పాపం అమ్మ మాత్రం ఏం చేస్తుంది పూర్ మదర్ ఎనీ వౌ షీ ఈజ్ ఎ గుడ్ మదర్

"అన్నపూర్ణా నువ్వు పూర్ ఉదరేవట మన పిల్లలు నువ్వు చచ్చిపోయావని బాధ పడ్డారు నీకు తెలియదు కాని నీ మీద జాలిపడ్డారు

పై వాక్యాలు చదువుతుంటే హృదయం వున్నవాళ్ళు, తమ హృదయాలలో చెలరేగిన ఆవేదనా తరంగాలలో కొట్టుకు పోవాల్సిందే

— కె బి కృష్ణ, పలాసా

## ద్రౌపది


ఈవారం కథలలో "సుందర మరణం" కథ మమ్మల్ని ఆకట్టుకుంది, కానీ సుందరం చనిపోవటం రచయిత అసమర్థతను చాటి చెప్పింది. సుందరంకు దొరికిన డబ్బుతో ఏదైనా చిన్న వ్యాపారం చేసుకుని అభివృద్ధిలో నికి రావచ్చునుకదా అనిపించక మానదు చదివిన వాళ్ళకు. "ద్రౌపది" సీరియల్ సూపర్బ్, "వజ్ర సంకల్పం", "భలే పెళ్ళి" సీరియల్స్ పత్రికకే హైలెట్

- అనపర్తి రాంబాబు, తుని.

## సుందరం

సచిత్ర వార పత్రిక 'చిరు-శ్రీదేవి'ల ముఖ చిత్రంతో సర్వాంగ సుందరంగాఉంది. పద్మినీ ప్రసాద్‌గారి 'భలే పెళ్ళి' కడుపుబ్బ నవ్విస్తోంది. వీరాజీగారి 'తాజాకాలమ్' 'హ్యాపీ బర్త్‌డే టు రాజీవ్‌జీ' చాలా బాగుంది కాని ఇందులో రాజీవ్ 46వ జన్మ దినోత్సవం-సందర్భంగా శుభాకాంక్షలన్నారు. కాని వాస్తవానికి రాజీవ్ జరుపుకున్నది 45వ జన్మదినోత్సవమే కదా!

- డి. జ్వాలా నరసింహారావు, మాజీపీడు.



# పుస్తకాల పేజీ

## క్రొత్త విలువల బ్రతుకు

కథల సంపుటి. రచయిత : పోతు
ౕచి సాంబశివరావు, పుటలు : 110,
ౕ : ఆరు రూపాయలు, ప్రతులకు
పోతుకూచి ఏజన్సీస్ అండ్ పబ్లిసిటీస్,
)8, బోయిగూడ, సికింద్రాబాద్.

## హనుమల్లీలా తరంగిణి

హనుమత్ షోడశోపచార పూజా విధా
ము. ప్రకాశకుడు : శిరిపురపు పరదేశి,
ౕటలు : 200, ప్రతులకు : శిరిపురపు
పరదేశి, టింబర్ యార్డ్, కోటిలింగాలు,
ౕజమండ్రి-4. వివిధ గ్రామాలలో నిర్మింప
డిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాల
గార్చి ఈ పుస్తకంలో సచిత్రంగా తెలియ
ౕయబడింది. శ్రీ హనుమద్భక్తి ప్రచారం
్ౕవారా లోక కళ్యాణాన్ని సాధించే మహా
ౕంకల్పంతో ఈ ప్రచురణ జరిగింది.

## ఆహారపు అలవాట్లు ఆరోగ్య సమస్యలు

రచయిత : డాక్టర్ ఎ. శ్రీనివా
రెడ్డి, పుటలు : 72, వెల : ఐదు
రూపాయలు, ప్రతులకు : ఎ. శ్రీనివా
రెడ్డి, స్టేట్ బ్యాంక్ క్రాస్‌లైన్, టి.
ౕడ్, కొత్తపేట, తెనాలి. వివిధ
ౕక పదార్థాల విలువలు, వాటి లోపాల
వల్ల వచ్చే లక్షణాలు, వాటి నివారణ
గురించి రచయిత చాలా చక్కగా వివరిం
చారు. సరైన ఆహారపు అలవాట్లు ఎలా
ఉండాలో ఈ పుస్తకంలో సూచించటం
ౕరిగింది.

## శ్రీ మృత్యుంజయ శతకము

రచయిత : పరిటి సూర్యసుబ్ర
హ్మణ్యం, పుటలు : 26, వెల : ఆరు
రూపాయలు, ప్రతులకు : కర్రా ఈశ్వ
రరావు, 2-14-130/2, రెండవ లైన్,
శ్యామలానగర్, గుంటూరు-6.

## పాలెగాడు

రచయిత : ఎస్. డి. వి. అజీజ్,
పుటలు : 219, వెల : ఇరువది అయిదు
రూపాయలు, ప్రతులకు : శ్రీ విజయ పబ్లి
కేషన్స్, బళ్లారి రోడ్, కర్నూలు-1 లేదా
ప్రజాశక్తి బుక్‌హౌస్, కారల్ మార్క్స్
రోడ్, విజయవాడ-2. బ్రిటిష్ ప్రభుత్వంపై
తిరుగుబాటు బావుటా ఎగురవేసిన విప్లవ
మూర్తులలో ఒకరైన ఉయ్యాలవాడ నర
సింహారెడ్డి పోరాట చరిత్రకు రూపకల్పనే
ఈ నవల.

## * మాయలాడి

రచయిత : విశ్వప్రసాద్, పుటలు
: 428:, వెల : ముప్పది అయిదు
రూపాయలు, ప్రతులకు : భగవాన్
గ్రాఫిక్స్ (భగవాన్ భవనం), 14, సెకండ్
క్రాస్ స్ట్రీట్, ఈస్ట్ సి.ఐ.టి. నగర్,
మద్రాస్-600035. తెలుగులో 500 పుస్త
కాలకు పైగా రచించిన ప్రఖ్యాత రచయిత
శ్రీ విశ్వప్రసాద్ కలంనుంచి వెలువడిన
ఈ నవల 33 సంవత్సరాల క్రితమే 10
సీరియల్ పుస్తకాలుగా తొలిసారిగా వెలుగు
చూసింది. సెంటిమెంట్స్, సస్పెన్స్,
థ్రిల్, లవ్ మిస్టరీలతో కూడిన ఈ నవ
లను తిరిగి ఈ తరం వారికి అందిస్తున్నారు
విశ్వప్రసాద్.

## శ్రీ మదాంధ్ర మహాభారతం విరాటపర్వం: జనహిత వ్యాఖ్య

తిక్కనగారి విరాటపర్వానికి తేటతెనుగు వచ
నంలో టీక తాత్పర్యాలను యివ్వటానడంఒక
బృహత్ కార్యక్రమం! జనహిత వ్యాఖ్య పేరిట
యీ పనిని ఐదుగురు పండితులు చేశారు.
ఈ వ్యాఖ్యాతల పేర్లు: డా. తిప్పాభట్ల
రామకృష్ణ మూర్తి, డా. సూరం శ్రీనివా
సులు, మేడూరి లక్ష్మీనారాయణమూర్తి, డా.
శ్రీపాద సత్యనారాయణ మూర్తి, జన్నాభట్ల
వీరేశ్వర శాస్త్రి. వీరు తాము యీ విరాట
పర్వానికి ఏవిధంగా వచన వ్యాఖ్య వ్రాశారో
చక్కగా వివరిస్తూ 13పుటల పీఠిక వ్రాశారు.
వీరు చిత్త శుద్ధి, శ్రద్ధాసక్తులు యీ ముందు
మాటలలోనే ప్రస్తుటమైనాయి. - పద్యా
లకు భావార్థాలు యిస్తూ అవసరమైనచోట
తిక్కనగారి పదప్రయోగ సొగసులను కూడా
చర్చించారు- అన్నింటికన్నా గొప్ప విషయం
చివర యీ గ్రంథంలో అకారాది పద్య గద్య
సూచిక ఒకటి చేర్చారు.

పుటలు: 1218.

వెల: రు. 150లు.

అయితే అక్టోబర్ 10లోగా తెప్పించు
కుంటే రు.90లకు మాత్రమే గ్రంథాన్ని పంపి
స్తామని- ప్రకటించారు. ప్రతులకు: టి.వి.
ఎస్.జి. కుమార్, ఎ.22, విజయపురి సౌత్,
పిన్: 522439 కి వ్రాయాలి.

## * మా తెలంగాణ

తెలంగాణా ప్రజలు పడిన ఆరాటాలు,
పోరాటాలు, చేసిన త్యాగాలు వంటి అనేక
రకాల స్పందనలకు రూపకల్పనే ఈ 'తెలం
గాణా' పత్రిక ఆశయం. తెలంగాణా మనుగ
డకుసంబంధించినఅన్నిరకాలఅభిప్రాయా
లకువేదికగాఉండేఈ పత్రిక వివరాలు కావ
లసిన వారు తెలంగాణా ఇన్‌ఫర్‌మేషన్
ట్రస్టు, 6-3-634, ఖైరతాబాద్, హైద
రాబాద్-500004 ను సంప్రదించాలి.

## * పెనుగాలి

రచయిత : గోపరాజు లక్ష్మీ ఆంజనే
యులు, పుటలు : 78, వెల : ఎనిమిది
రూపాయలు, ప్రతులకు : గోపరాజు రవీం
ద్రనాథ్, 11-13-51/1, రామిరెడ్డిపేట,
నరసరావుపేట-522601 ఈ సమాజ
పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కోట్లాది
గుండెల ఆవేదనలకు అక్షర రూపమే
ఈ కావ్యం.

Editorial Adviser S RADHAKRISHNA, Editor VEERAJI,
Printed and Published by S NAGESWARARAO for Nageswara Rao Estates Ltd,
at the Andhra Patrika Press Gandhi Nagar, Vijayawada 520003
Phones Editorial 75667 Business 61247, 61248



# సాహితీ పజిల్

గెల్చుకోండి రు.200/-

## గళ్ళ నుడి కట్టు - 19

ఆధారాలు

**నిలువు**

2 కాశ్మీరు పీటికి ప్రసిద్ధి
3 స్త్రీలకు ప్రాణము కన్న ఇదే ఎక్కువ
4 ధరను కొంచెం మార్చినా భూమే
5 గడ మీదయితే ఎంతో రుచి
7 ధనాన్ని ఇలాకూడ అంటారు
9 ఈ రాక్షసుడి శత్రువు ఇంద్రుడూ
10 ఒక వాక్యం అయినాసరే ఇది వుంటే కావ్యం
13 పూతనను సవరిస్తే ఇది వున్న గ్రంథకర్త
14 ఇది ఉంటేగాని దీపారాధన కుదరదు
16 మూడు కండ్ల దేవుడు
17 మృదుని భార్య
18 చంద్రుని ప్రేయసి


**అడ్డం**

1 రతికి కాంతి చేర్చండి సరస్వతి
3 మగధకు సంబంధించిన ప్రాకృతభాష
6 ధ్వజాన్ని తెలుగులో ఇలా అంటారు
8 మూడు చేతులు కలిది
10 తగాదాకాదు ఒక రకమయిన పద్యం
11 భరింప బడేది
12 అతిపొగురు ఉంటే చిన్నప్పుడు ఇది ఎక్కువపోసినట్లు
13 పోరాడే వీరుడు
15 ఎటుచూచినా అదే స్వాతికార్తెలో తయారవుతుంది
17 కృత్తిక లాంటి పుట్టి
19 భూ భర్తను ఇలా అంటారు
20 — తనంత తావలచి వచ్చిన చుల్కనగా… వ్

ఆదారాలున్నాయి నుడికట్టు గళ్ళు నింపండి! ఈ కూపన్ కత్తిరించి పి చిరునామా రాసి పంపండి! ఆల్ కరెక్ట్ సొల్యూషన్ పంపినవారికి రు 200/- బహుమతి లభిస్తుంది - ఒకరికన్నా ఎక్కువమంది కరెక్టు ఆన్సర్‌లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది తుది నిర్ణయం సంపాదకునిదే!

- ఎడిటర్

### ముగింపు తేది 16-10-1989




కూర్పు : పంగలి వి. కృష్ణారావు

ఆంధ్రసచిత్రవారపత్రిక

పంపినవారి పేరు ........................................

పూర్తి చిరునామా ........................................

........................................ పిన్‌కోడ్ ..........



పందలాది మంది పాఠకులు అత్యంత ఉత్సాహంతో పందల సంఖ్యలో ఈ పోటీలో పాల్గొన్నారు వారందరికీ మా అభినందనలు సరైన సమాదానం 43 మంది పంపించారు ఎప్పటిలాగే లాటరీ తీయగా ఈ క్రింది పది పేర్లు వచ్చాయి! బహుమతి మొత్తం రు 200/- లను వారు ఒక్కొక్కరు రు 20/-ల చొప్పున గెల్చుకున్నారు త్వరలో ఈ బహుమతులు నగదు రూపంలో వారికి పంపే ఏర్పాట్లు జరుగుతున్నాయి మీ జవాబు మా వద్దగల సీల్డు జవాబుకి సరిపోవాలి ఒకరు ఎన్ని కూపన్‌లైనా పంపవచ్చును కాని తెల్లకాగితం మీద వ్రాసిన కూపన్‌లు చెల్లవు పత్రికలో కూపన్‌నే నింపి పంపాలి ఒక పజిల్‌లో ఒకరికి ఒక బహుమతికంటే ఎక్కువరాదు! —ఎడిటర్

### బహుమతి పొందిన వారి పేర్లు

కె లక్ష్మీనారాయణ (భీమవరం), బి సుదాకరరెడ్డి (అనంతపురం) పి ఎస్ ఎస్ శాస్త్రి (భుజబలపట్నం), బి పద్మామోహన్ (గుత్తి), బి రామిరెడ్డి (కూడేరు), కొత్తపల్లి కృష్ణారావు (ఖమ్మం), ఎర్రాప్రగడ నాగశ్రీ (పినపాక), ఎం వి రమణ (బెంగుళూరు), రమణి పద్మనాభన్ (నెల్లూరు), ఎస్ పద్మలత (ఆదోని)

### సరైన సమాధానాలు వ్రాసిన మిగతా వారి పేర్లు

ఎల్ హేమమాలిని (మచుమర) ఎస్ విశాలక్షి (హైదరాబాద్) చిలుకూరి విశాలక్ష్మి (నాగాయలంక) డా జి బసయ్యపోలో (అనంతపురం) కె ఎం నాగవేణి (కర్నూలు) బి సంగిరెడ్డి (కడప) ఎల్ పాండురంగయ్య (హైదరాబాద్) ఎ ఎస్ రత్నమ్మ (కడప) కొత్తపల్లి సత్యవతి (ఖమ్మం) కె ఎస్ మాచన్న (తాళ్ళపూడి) జ్యోతి డానియల్ (బ్రహ్మదేవం) జి సత్యనారాయణ (రేపల్లె) కూచి ప్రభావత (న్యూఢిల్లీ) ఎన్ మోహన్‌లక్ష్మి (ఎర్రుపాలెం) శింగంశెట్టి శివపార్వతి (నడుపూరు) యావని అన్నపూర్ణ (గుంటూరు) మునగంటి వేంకటరామాచార్య (విజయవాడ) ఎ హెచ్ ఎస్ వి గుప్త (పల్లంకుర్రు) జి సంజీవరెడ్డి (నూతనపల్లె) వి రత్న ప్రసాద్ (విశాఖపట్నం) పి కేశవయ్య (అనంతపురం) టి సునీత (కాజీపేట) కొత్త నరసింహులు (బ్రహ్మంగారి మఠం) కె మీనాదేవి (యలమంచిలి) పేరూరి వెంకటేశ్వరరావు (కొమరిపాలెం) బి సాయిబాబా (ఒంగోలు) పి ఆదిలక్ష్మి (నెల్లూరు), ఎల్. నళినిశ్రీ (విజయవాడ), సి. వి. జీవన్‌రాజు (పెద్దపల్లి), ద్వాదశి శశికాంత్ (అమలాపురం), జి. నాగమణి (ముంగండ), వి. ఆర్. కృష్ణ (నంద్యాల), ఎం. హెచ్. బాబూరావు (విశాఖపట్నం).